



visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

గురువారం | 1 ఆగస్టు 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 243

| పేజీలు 10+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi



విద్యార్థులకు దిశా నిర్దేశం..నిరుద్యోగులకు మార్గనిర్దేశకం...



- APPSC,TSPSC పోటీపరీక్షల గైడెన్స్
- నిపుణులైన అధ్యాపకులతో నాణ్యమైన మెటీరియల్
- కరెంట్ అఫైర్స్
- నమూనా ప్రశ్నాపత్రాలు
- విద్యా ఉద్యోగ సమాచారం


'సూర్య' ఆన్‌లైన్‌ఎడిషన్ www.suryaepaper.com చూడండి.


అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, జ్యేష్ఠ మాసం బ. ద్వాదశి సా.4.16, మృగశిర మ.12.13, వర్జ్యం రా.8.38 నుంచి 10.14 వరకు రాహుకాలం మ. 1.30 నుంచి 3.00
దుర్ముహూర్తం ఉ.9.58 నుంచి 10.45 వరకు తిరిగి 3.02 నుంచి 3.52 వరకు

### 5 నూతన పాలసీలు

# రూపకల్పన



2లో

- 4 ప్రాంతాల్లో కొత్త ఇండస్ట్రియల్ క్లస్టర్లు
- పారిశ్రామిక ప్రోత్సాహకాలపై సానుకూల నిర్ణయం
- గతంలో ఒప్పందం చేసుకుని వైసీపీ హయాంలో వెనక్కి వెళ్లిన పారిశ్రామికవేత్తలతో సంప్రదింపులు
- మల్లవల్లి పారిశ్రామికవాడలో భూముల ధరల తగ్గింపుపై సమీక్ష
- పరిశ్రమల శాఖ అధికారులతో సిఎం చంద్రబాబు నాయుడు సమీక్ష

రాష్ట్రంలో పరిశ్రమల ఏర్పాటు, తీసుకురావాల్సిన కొత్త పాలసీలపై ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులతో సమీక్షించారు. గత పదేళ్ల కాలంలో పెట్టుబడుల కోసం వివిధ సందర్భాల్లో చేసుకున్న ఒప్పందాలు, వాటి ప్రస్తుత పరిస్థితిపై అధికారులతో సీఎం చర్చించారు. తెలుగుదేశం ప్రభుత్వం గతంలో అధికారంలో ఉన్న సమ యంలో రూ.16 లక్షల కోట్ల పెట్టుబడులపై ఒప్పందాలు చేసుకోగా...తరువాత వచ్చిన ప్రభుత్వం అనుసరించిన విధానాల కారణంగా పారిశ్రామిక వేత్తలు వెనక్కి వెళ్లిపోయారని సీఎం చంద్రబాబు అన్నారు.

### తెలంగాణ సభలో

# డిష్యుం డిష్యుం



6లో

- పేలిన మాటల తూటాలు
- నువ్వా నేనా అనుకున్న రేవంత్ కేటీఆర్‌లు
- రాజీనామలకు సై అంటే సై
- ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి అంటూ బీఆర్ఎస్‌కు సూచన
- మాజీ మంత్రి కేటీఆర్‌పై సెటైర్లు విసిరిన సీఎం రేవంత్

తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరుగుతోంది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్‌పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జెట్ అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలెపోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్‌కు ఆర్టిఫీషియల్ ఇంటలిజన్స్‌లకు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు.

## ఆద్యంతం లాభాల్లో సూచీలు



5లో

- రికార్డు గరిష్ఠాల వద్ద ముగింపు
- సెన్సెక్స్ 285, నిఫ్టీ 93 పాయింట్లు చొప్పున లాభం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్టెల్ వంటి షేర్ల అండతో సరికొత్త గరిష్ఠాల వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలూ కలిసొచ్చాయి.

## తెలంగాణలో రైతు రుణమాఫీ



6లో

తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసా గుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు.

### కోచింగ్ సెంటర్ల నియంత్రణకు

## కొత్త చట్టాలు

- కమిటీని ఏర్పాటు చేస్తామన్న ఢిల్లీ మంత్రి అతిశి
- కమిటీలో అధికారులతోపాటు విద్యార్థులకు భాగస్వామ్యం
- బేస్మెంట్లలో కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు



6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## గవర్నర్‌గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం



6లో

- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు
- త్రిపుర రాజకుటుంబం నుంచి వచ్చిన జిష్ణుదేవ్ వర్మ
- 2018 నుంచి 2023 వరకు త్రిపుర మాజీ సీఎంగా ఉన్నవర్మ
- 1990లో బీజేపీలో చేరి తనదైన ముద్ర వేసిన జిష్ణుదేవ్

హైదరాబాద్: తెలంగాణ నూతన గవర్నర్గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్భవన్లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంతడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు.

### ప్రకృతి ప్రకోపానికి

# వయనాడ్ విలవిల

- 180 దాటిన మృతుల సంఖ్య
- ఆచూకీ లేని మరో 190మంది
- గత ఏడేళ్లలో మట్టిచరియలు విరిగిపడిన ఘటనలు: 2,239
- వయనాడ్‌కు రెడ్ అలర్ట్ ప్రకటించలేదు : కేరళ సీఎం

వయనాడ్: కేరళ లోని వయనాడ్ ప్రకృాఎతి ప్రకోపానికి అల్లాడుతోంది. కొండచరియలు విరిగిపడడంతో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. చాలామంది ఆచూకీ కూడా దొరకడంలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 144 మృాఎతదేహాలను వెలికితీయగా.. 191 మంది ఆచూకీ గుర్తించలేదు. 5,500 మందిని రక్షించినట్లు సీఎం పినరయి విజయన్ వెల్లడించారు. 8 వేల మందికి పైగా బాధితులను 82 శిబిరాలకు తరలించినట్లు తెలిపారు. ఈ విపత్తు గురించి కొన్ని రోజుల ముందే హెచ్చరించామని కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. తమకు ఎలాంటి అలర్ట్లు జారీ చేయలేదంటూ షా వ్యాఖ్యలను ఖండించారు.



6లో

## అంతా ఇంతే!




ఎన్నికల తర్వాత శత్రువులుగా మారినట్టున్నారేమో

## సింగరేణిని ప్రైవేటీకరించం

- పార్లమెంటు వేదికగా క్లారిటీ ఇచ్చిన కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి
- గనుల వేలం వేయడం నిరంతర ప్రక్రియ
- గనుల కేటాయింపులో పారదర్శకత కోసమే వేలం
- ప్రభుత్వాలతో పాటుగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటాయి



6లో



3లో

### ఏపీలో నూతన

## మద్యం విధానం అమలు

**మద్యం కుంభకోణం జరిగినట్లు గుర్తించిన కూటమి ప్రభుత్వం**

ఏపీలో మద్యం కొత్త విధానంపై ముఖ్యమంత్రి చంద్రబాబు సర్కార్ దృష్టి పెట్టింది. వైసీపీ ప్రభుత్వంలో మద్యం కుంభ కోణం జరిగినట్లు గుర్తించిన కూటమి ప్రభుత్వం నూతన మద్యం విధానం అమలు చేయాలని నిర్ణయించింది.



3లో

### నేటి నుంచి జనసేన కార్యాలయంలో

# అర్జీల స్వీకరణ

- జనసేన ఎమ్మెల్యేలు, ఎంపీలకు డిప్యూటీ సీఎం పవన్ ఆదేశాలు

జనసేన పార్టీ కేంద్ర కార్యాలయంలో నేటి నుంచి అర్జీలు స్వీకరణ కార్యక్రమం దృష్ట్యా ఆ పార్టీ చీఫ్ పవన్ కల్యాణ్ ముఖ్యమైన ఆదేశాలు జారీ చేశారు. జనసేన పార్టీ ఎంపీలు, ఎమ్మె ల్యేలు ఆగస్టు 1 నుంచి మంగళగిరిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో అందుబాటులో ఉండా లని తెలియజేశారు. ప్రజల నుంచి అర్జీలు, పార్టీ శ్రేణుల నుంచి అభ్యర్థనలు, సూచనలు స్వీక రించాలని ఆదేశాలిచ్చారు. పార్టీ ఎంపీలు, ఎమ్మెల్యేలు ప్రతి నెలా కనీసం రెండు రోజులపాటు పార్టీ కేంద్ర కార్యాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండేలా ప్రణాళిక చేసుకోవాలని సూచించారు.

ప్రపంచం కుగ్రామం అయ్యింది. అర చేతిలో వైకుంఠం వెలిసింది. దూరాలు సమసిపోయాయి. సరిహద్దులు రేఖలుగా మారి పోయాయి. ప్రపంచం అంతర్జాల వలయంలో ఊగి తూగుతోంది. ఇంటర్నెట్ సంటోడి వరకు చేరింది. ఇంటర్నెట్ వాడకుండా క్షణం గడవడం లేదు. క్షణాల్లో మనం పంపించిన సమాచారం మిలియన్ల ప్రజలకు చేరుతున్నది. మహా సముద్రమంత సమాచారం బుల్లి స్మార్ట్‌ఫోన్ చిప్లో నిక్షిప్తం అయ్యింది. ప్రపంచంలో ఏ మూలకు వెళ్లాలన్నా గూగులమ్మ దారి చూపుతోంది. ప్రపంచ ప్రజలను వీడియో, ఆడియో కాల్స్ క్షణాల్లో కలుపుతోంది. మనం ఎక్కడ దాక్కున్నా దొరికి పోతున్నాం. సమాచార వితరణ సరళమై పోయింది. వరల్డ్ వైడ్ వెబ్, డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు ఉయల్లో డిజిటల్ యుగ నరుడు పరవసిస్తూ ప్రయాణం చేస్తున్నాడు. ఆర్థిక

## మానవ జీవితాలతో 'వరల్డ్ వైడ్ వెబ్'

లావాదేవీలకు స్మార్ట్‌ఫోన్ వేదికయ్యింది. సమాచార వితరణ వాయు వేగాన్ని అధిగమిస్తున్నది. అంతర్జాల వలలో తనకు తెలియకుండానే మనిషి చిక్కుకుపోతున్నాడు. నెట్టు వదిలి మనిషి బ్రతకలేని విచిత్ర (దు)స్థితి వచ్చి పడింది. టచ్ స్క్రీన్ తాకితే మాయా ప్రపంచ పొరలు, విశ్వ విద్యురాలు, అంతర్జాల రహస్యాలు కళ్ల ముందు కదలాడుతున్నాయి. ప్రపంచ మార్కెటింగ్ అంతా కొన వేళ్లతో క్షణాల్లో నెట్టింట్లోనే పూర్తి అవుతున్నది. డిజిటల్ కరెన్సీ రాజ్యమేలుతున్నది. అన్నీ అనుభవిస్తున్న అంతర్జాల వినియోగదారులు ప్రతి ఏట 01 ఆగష్టున " వరల్డ్ వైడ్ వెబ్ దినోత్సవాన్ని" ఘనంగా నిర్వహించుకుంటూ ఆవిష్కర్తల కృషికి జేజేలు పలుకుతున్నారు.

మానవ చరిత్రలో అత్యంత ప్రయోజనకర ఆవిష్కరణల్లో వరల్డ్ వైడ్ వెబ్(డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ) అతి ప్రధానమైనదిగా గుర్తించబడింది. 1989లో "టిమ్ బర్నర్-లీ" వరల్డ్ వైడ్ వెబ్ ప్రక్రియను కనుగొని 1991లో పరిశోధన ఫలితాలను ప్రచురించారు. కంప్యూటర్ సైంటిస్ట్ అయిన టిమ్ బర్నర్-లీ తొలి సారి 1992లో వరల్డ్ వైడ్ వెబ్, డబ్ల్యు డబ్ల్యు డబ్ల్యు మాధ్యమంగా ఒక ఫోటోను దిగ్విజయంగా అప్లోడ్ చేయడం జరిగింది. టిమ్ బర్నర్-లీ, రాబర్ట్ కైలియన్స్ కలిసి "హైపర్ టెక్స్ట్ ట్రాన్స్ఫర్ ప్రోటోకాల్ (హెచ్టిటిపి)"ని అభివృద్ధి చేసి 1992లో విడుదల చేశారు. 1995లో "ఇంటర్నెట్ ఎక్స్ప్లోరర్" దూసుకొచ్చింది. 2004లో "ఫేస్బుక్" ప్రారంభమైంది. తొలి దశలో అత్యంత ఖరీదైన అంతర్జాల సౌకర్యం అనతి కాలంలోనే కోట్ల సామాన్య మానవాళికి చవకైన నిత్యవసరం అయ్యింది. నేడు స్మార్ట్ఫోన్లతో పాటు ఐప్యాడ్స్, ల్యాబ్టాప్స్, స్మార్ట్ వాచెస్, గేమింగ్ ఎలక్ట్రానిక్ ఉపకరణాలు మార్కెట్లు ముంచెత్తడం వింతగా చూస్తున్నాం. అంతర్జాల కనీస అక్షరాస్యత లేని పౌరుడు కనిపించడంలేదు. వస్తు, సేవా రంగాల్లో విప్లవాత్మక మార్పులు వస్తున్నాయి. నేటి ఆవిష్కరణ రేపటికి పాతబడిపోతున్నది. వరల్డ్ వైడ్ వెబ్, డబ్ల్యూడబ్ల్యూడబ్ల్యూ ఆవిష్కరణతో మానవాళి జీవనశైలిలో వచ్చిన మార్పులు ఊహకు అందడం లేదు.

1992లో 'జీన్ ఆర్మర్ పాల్' చొరవతో 'సర్ఫింగ్ ది ఇంటర్నెట్' అనే పదం ఉద్భవించింది. 1993లో "మోసాయిక్ వెబ్ బ్రౌజర్" కనుగొనబడింది. 1994లో వాణిజ్యపరంగా "వెబ్సైట్స్" ప్రారంభించారు. 1996లో "విండోస్ కంప్యూటర్ సిస్టమ్స్" వచ్చాయి. 1998లో "గూగుల్" ప్రవేశం, 2004లో "ఈ-మొబైల్స్" అందుబాటులోకి వచ్చాయి. 2020 తర్వాత "ఏఐ యుగం" వేగం పుంజుకొంది. 1994-99 మధ్య "వెబ్" వాణిజ్యపరంగా మారడం, 2000-04 మధ్య "డాట్-కామ్" రాకతో వెబ్ విప్లవం కొత్త పుంతలు తొక్కింది. 2004-10 మధ్య "సామాజిక మాధ్యమ విప్లవం" పెల్లుబికింది. 2010-15 మధ్య "మొబైల్ వెబ్", "యాప్ విప్లవం" వచ్చింది. 2015-21 మధ్య "క్లౌడ్ కంప్యూటింగ్" బయట పడింది. 2022 తర్వాత "వెబ్ 3.0 దశ" ప్రారంభమై నేడు "ఏఐ, చాట్జిపిటి, బర్డ్" లాంటి ఏఐ యుగం నడుస్తోంది.

నేటి వరల్డ్ వైడ్ వెబ్ మాధ్యమంగా వాణిజ్యం, విద్య, ఆర్థిక లావాదేవీలు, సమాచారం, వినోదం, రిమోట్ వర్క్ లాంటివి మానవాళి జీవనశైలిని పూర్తిగా మార్చి వేశాయి. నేడు గూగుల్, యూట్యూబ్, ఫేస్బుక్, బైడు, వికిపీడియా అనబడే ఐదు బహుళ ప్రచారం పొందిన వెబ్సైట్స్ మన జేబులో దూరాయి. గూగుల్ పేజ్లో ఒక నిమిషానికి కనీసం 40,000 శోధనలు మించి జరుగుతున్నాయి. వరల్డ్ వైడ్ వెబ్ రాక తర్వాత గత మూడు దశాబ్దాల్లో ఆధునిక మానవుడు ఊహకందని ప్రగతిని సాధించాడు. "ప్రపంచ వరల్డ్ వైడ్ వెబ్ దినం-2024" వేదికగా కొత్త యాప్లు/వెబ్సైట్లు ప్రయత్నించడం, బ్లాగ్లను ఏర్పాటు చేయడం, కోడింగ్ పరిజ్ఞానం పొందడం, వెబ్ డెవలప్పర్స్ సంఘాలు ఏర్పాటు చేయడం, ఇతరులకు మన వెబ్సైట్లను పరిచయం చేయడం లాంటి నవ్య కార్యక్రమాలు నిర్వహించ వచ్చని నిపుణులు సూచిస్తున్నారు.

01 ఆగష్టు 2024న 35వ వరల్డ్ వైడ్ వెబ్ ఆవిష్కరణ దినం పాటిస్తూ, అంతర్జాలాన్ని మానవ ప్రయోజనాలకు మాత్రమే వినియోగిద్దాం, ప్రపంచాభివృద్ధిలో భాగం అవుదాం. అంతర్జాలంతో అద్భుతాలు ఆవిష్కరిద్దాం.

**పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :**
**suryaeditpage@gmail.com**

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# వెనుకబడిన వారు ముందుకెళ్లగలారా..?

- బీసీ గణనపై తెగని పంచాయతీ
- అన్ని పార్టీలు మాట్లాడేది బీసీ గణన గురించి
- ఎన్నికల ముందు బీసీ గణన అంశం ప్రధానం
- అధికారం రాగానే తాత్సారం ఎందుకు
- గణన ప్రారంభించని అధికార పార్టీ
- అత్యధిక జనాభా ఉన్న బీసీలు అభాసు పాలు కావాల్సిందేనా
- రాజకీయ పార్టీలు ద్వంద ప్రమాణాలతో ఉంటే మరో ఉద్యమం తప్పదా?

అస్కాని మారుతీ సాగర్
9010756666

మొన్నీమధ్య పాట్నా హైకోర్టు ఓ సంచలన తీర్పునిచ్చింది. దానిపై దేశ వ్యాప్తంగా చర్చ జరిగింది. జరుగుతూ ఉన్నది. ఎవరెంతో వారికంత అనే సహజ న్యాయం రాజకీయంగా లభించడం లేదు. కనీసం విద్యా, ఉద్యోగాల్లో అయినా కాస్తంత ఊరట దొరుకుతుందని భావించిన బడుగు జీవులకు (బీసీ, ఎస్సీ, ఎస్టీలు) తీవ్ర నిరాశ మిగిలించిందా తీర్పు. అదే బిహార్ రాష్ట్రంలోని రిజర్వేషన్ల పెంపుదలకు సంబంధించింది. మన ఘణ తంత్రానికి 75 ఏళ్లు నిండాయి. ఇప్పటికీ సమాన హక్కుల గురించి మాట్లాడుకుంటున్నాం. చట్టసభల్లోకి ఒక్క సారి అడుగు పెట్టలేని బీసీ కులాలు వందల్లో ఉన్నాయి. ఓట్లు అడిగితే వేస్తున్నాం. మీరిచ్చినన్ని సీట్లు తీసుకుంటున్నాం. కాస్తంత ఉపశమనం కలిగించే వెసులు బాటును కూడా పెద్దలు ఎందుకు అర్థం చేసుకోవడం లేదనేదే ఇక్కడి బీసీ, ఎస్సీ, ఎస్టీల బాధ. 1990ల్లో వచ్చిన మండల కమిషన్ వాద వివాదాల గురించిన చర్చ ఇప్పుడు సరి కొత్తగా చేయాల్సిన పని లేదు. మోదీ ప్రధాన మంత్రి అయిన తర్వాత ఆర్థికంగా వెనుకబడిన వారికి 10 శాతం రిజర్వేషన్లు ఇచ్చారు కాబట్టి ఎవ్వరూ ప్రతిభ గురించి గాని, రిజర్వేషన్ల వల్ల కలిగే నష్టాల గురించి ఉద్యమించే వారు ఇప్పుడు కనిపిస్తలేరు. పై తరగతుల వారికి రిజర్వేషన్లు పెరిగినప్పుడు పడని కేసులు బడుగు జీవులకు పెరుగుతున్నాయని తెలిసి తెలియగానే కోర్టుల్లో ఎందుకు పిటిషన్లు పడుతున్నాయి. సాంకేతిక కారణాలతో అమలుకు ఎందుకు దూరం అవుతున్నాయి. ఇదీ ఇప్పుడు ఇండియాలో కన్పిస్తున్న స్థితి. గతంలో తమిళనాడు, ఇప్పుడు బీహార్ లో ఈ విషయంలో చుక్కెదురైంది. హైకోర్టు తీర్పుపై తాజా గా బీహార్ ప్రభుత్వం సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. ఇది వెనుకబడిన వర్గాల్లో కొంత ఊరట కలిగించే అంశమైనప్పటికీ కోర్టుల ద్వారా కాకుండా ప్రభుత్వ పెద్దలే దీనికి సంబంధించిన శాశ్వత పరిష్కారాన్ని చూపాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని అభిప్రాయపడుతున్నారు. బీహార్ లో అక్కడి ప్రభుత్వం గతంలో కుల గణన చేపట్టింది. జెడియూ బీజెపితో జతకట్టకముందు ఈ కార్యక్రమానికి పూనుకున్నది. బీజెపితో దోస్తానా చేసిన తర్వాత హై కోర్టు వాటిని తిరస్కరించింది. ఇక్కడో విషయం గమనించాలి. రాష్ట్రవ్యాప్తంగా ఏ సామాజిక వర్గానికి చెందిన వారు ఎంత మంది ఉన్నారో శాస్త్రీయంగా తెలుసుకుని వారి బాగుకోసం పథక రచన చేయాలని ఆ రాష్ట్ర సిఎం నితీష్ కుమార్ చెప్పారు. చెప్పినట్లుగానే చేశారు. బీసీ, ఎస్సీ, ఎస్టీలే రాష్ట్రంలో అత్యధిక జనభా అని తేలింది. అందులో బీసీల్లో ఉన్న వెనుకబాటు తనం కూడా చాలా స్పష్టంగా దేశం ముందుకు వచ్చింది. దీనిపై అసెంబ్లీలో చర్చించి రిజర్వేషన్లు పెంచుతూ అసెంబ్లీలో సవరణ బిల్లు తెచ్చారు. సభ ఆమోదం పొందారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం గెజిట్ నోటిఫికేషన్ కూడా విడుదల చేసింది. దీంతో ఎస్సీ, ఎస్టీ, ఓబీసీల రిజర్వేషన్లు 50 శాతం నుండి 65 శాతానికి పెరిగాయి. ఆర్థికంగా వెనుకబడిన వారి రిజర్వేషన్లు కలుపుకుంటే మొత్తం 75 శాతానికి చేరాయి. ఇందులో ఎస్సీలకు ఇంతకు మునుపున్న 16 శాతం నుండి 20 శాతం వరకు పెరిగాయి. ఎస్టీలకు ఒకటి నుండి రెండు శాతం పెరిగాయి. ఓబీసీ, ఈబీసీలకు 30 శాతం ఉన్న రిజర్వేషన్ 43 శాతానికి పెరిగింది. ఇంత పెద్ద మొత్తంలో రిజర్వేషన్లు పెంచడం సరి కాదని కొందరు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. హై కోర్టు ఈ రిజర్వేషన్లను రద్దు చేసింది. దేశంలోనే అత్యంత వెనుకబడిన రాష్ట్రం బీహార్. అక్కడ జీవిస్తున్న బడుగులకు అవకశాలు ఈ ఒక్క తీర్పుతో చే జారిపోయాయి. మన దేశంలో 1955లో కాక కాలేల్కర్ కమిషన్ చేసిన సూచనల గురించిన పట్టింపు మన పార్టీలకు పెద్దగా లేదని గడిచిన కొన్ని దశాబ్దాల అనుభవాలు రుజువు చేస్తున్నాయి. 1961 నాటికే కులాల వారిగా జనాభా లెక్కలు తీయాలని ఈ కమిషన్ చెప్పింది. విద్యా, ఉద్యోగ రంగాల్లో బీసీల జీవితాల్లో మార్పునకు తీసుకోవాల్సిన విషయాలు కూడా చర్చనీయాంశాలుగా ఉన్నాయి. కాలేల్కర్ వైఖరిపై భిన్నాభిప్రాయాలున్నప్పటికీ ఓ సమస్యను నాటి ప్రభుత్వం గుర్తించింది. రిజర్వేషన్ల విషయాన్ని పక్కన పెట్టేసింది. పైగా నాటి ప్రధాని నెహ్రూ కూడా రిజర్వేషన్ల విషయంలో సానుకూలంగా లేక పోవడం కూడా ఓ ప్రభావితాంశం అయి ఉండొచ్చు. ఆ తర్వాత వచ్చిన ప్రధాన మంత్రులు కూడా ఓబీసీ, ఈబీసీల విషయంలో సమగ్రదృష్టితో వాస్తవ జీవిత స్థితిగతులను పట్టించుకోలేదు. ఇందిరిగాంధీ ప్రధాన మంత్రి అయిన తర్వాత పాపులర్ స్కీంలు అమలు అయ్యాయి. కానీ పేదల నిజ జీవిత పరిస్థితుల్లో పెద్దగా మార్పు రాలేదు. అంబేద్కర్ చాలా స్పష్టంగా మన రాజ్యాంగంలోనే రాశారు. వెనుకబడి తరగుతల స్థితి గతుల మార్పుకు ప్రభుత్వాలు ఏ చర్యలు తీసుకోవాలనే అంశం గురించి. ఈ అంశం ఆధారంగానే మండల కమిషన్ ఏర్పాటు అయింది. దాని సిఫార్సుల అమలు కోసం దశాబ్దాల పాటు వేచి చూడాల్సి వచ్చింది. అవి కొంత మేరకు సాధించుకున్నదీ బడుగు జనసమూహం. బీహార్ లో నితీష్ కుమార్ జనగణనకు పూనుకున్న తర్వాత దేశంలోని బీసీలు, ఎస్సీ, ఎస్టీలు హర్షించారు. కానీ కోర్టు ద్వారా వారి ఆశలకు బ్రేక్ పడింది. బీసీల జీవితాల్లో ఏకాస్త మార్పుకు దోహదం చేసే అంశాలు ముందుకొచ్చినా వాటికి ఏదోలా బ్రేక్ లు పడుతూనే ఉన్నాయి. ఇక వీరి జీవితాల్లో మార్పులు వచ్చేదెలా.? వారు ప్రధాన స్రవంతితో పాటు ఎదిగేది ఎట్లా.? కొన్ని బీసీ కులాల పేర్లు కూడా తెలియదు. కొన్ని కులాల వృత్తులు అంతరిచిపోయాయి. వారు ఎక్కడున్నారో, మరో వృత్తిలోకి వెళ్లి ఎట్లా జీవిస్తున్నారో కూడా తెలియదు. చాలా కులాల చేతుల్లో భూములు లేవు. అధికారం అంతకన్నా లేదు. ఇక వారు కేవలం ఓట్లు వేయడానికి మాత్రమే పరిమితం. వారి జీవితాల్లో మార్పులు తెచ్చేందుకు రాజకీయ పార్టీలు ద్వంద్వ ప్రమాణాలు పాటిస్తూ ఉంటే



చూస్తూ ఊరుకోవాలా.? ఎవరెంతో వారికంత అనే సూత్రాన్ని ఎందుకు అర్థం చేసుకోవడం లేదు.? ఈ ప్రశ్నలు ఇప్పుడు బీసీ, ఎస్సీ, ఎస్టీలు అడుగుతున్నారు. కోటాను కోట్ల రూపాయలు ఖర్చు పెట్టి ఎన్నికల్లో గెలిచే పరిస్థితి ఈ సమాజిక వర్గాలకు లేదు. 18వ లోక సభ ఎన్నికల ఖర్చు లక్ష కోట్ల రూపాయలు దాటిందని ఓ అంచనా. కొన్ని నియోజకవర్గాల్లో వందల కోట్లు ఖర్చు పెట్టారని ఏడీఆర్ వంటి సంస్థలు చెప్తున్నాయి. ఇలాంటి సందర్భంలో రాజ్యాంగ బద్ధంగా దొరికే చిన్న పాటి మినహాయింపులు కూడా వీరికి అందకుండా పోయాయి. విచిత్రం ఏమిటంటే మొన్నటి లోక్ సభ ఎన్నికల సందర్భంగా కులగణన, రిజర్వేషన్లు, రాజ్యాంగం వంటివి ప్రధాన చర్చనీయాంశాలు. ఎన్నికలు ముగిసి ఫలితాలు వెలువడిన పక్షం రోజులు తర్వాత జరిగిన పరిణామం ఇది. దీనిపై కేంద్ర పెద్దల నుంచి ఎలాంటి ప్రకటన లేదు. ఇక్కడ గమనించాల్సిన మరో విషయం ఏమిటంటే కాంగ్రెస్ పార్టీ, దాని మిత్ర పక్షాలు దేశ వ్యాప్తంగా కులగణన చేయాలని అంటున్నాయి. కొన్ని రాష్ట్రాలు చేస్తామని చెప్తున్నాయి. చేస్తాయో లేదో తెలియదు. ఒక వేళ చేస్తే ఎవరెంత జనాభా ఉన్నారో వారికన్ని రాజకీయంగా సీట్లు, విద్యా, ఉద్యోగ, ఉపాధి రంగాల్లో రిజర్వేషన్లు కల్పించాలి. మరీ పని చేయలరా ఆ నాయకులు. తెలంగాణ రాష్ట్రంలో కూడా కులగనణ చేస్తామని ఇక్కడి ప్రభుత్వం చెప్పింది. దానికి సంబంధించిన కార్యాచరణ ఎప్పుడు తీసుకుంటుంది. తదనంతరం ఇక్కడ ఎలాంటి పరిణామాలు ఉంటాయి. ఇలాంటి అనేక ప్రశ్నలు ప్రశ్నలుగానే మిగిలిపోతున్నాయి. ఒకవేళ ముందుకువెళితే గత సాధారణ ఎన్నికల తుది ఫలితాలు వెలువడిన తర్వాత బీహార్ అనుభవమే పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాల్సిన అనివార్యత ఇక్కడి ప్రభుత్వం పై ఉన్నది. ఇండియా కూటమిలోని అన్ని పార్టీలు ఈ విషయాన్ని గమనంలో ఉంచుకోవాలి. ఫలనా పార్టీ అని ఒకర్ని పాయింట్ అవుట్ చేయడం ఈ వ్యాస ఉద్దేశ్యం కాదు. కానీ ఏళ్ల తరబడి అన్ని రంగాల్లో వెనుకబడి పోతున్న వారికి చేయూత నివ్వాల్సిన భాధ్యత, ఎవరెంతో వారి కంత అనే సూత్రాన్ని మనసా వాచా ప్రభుత్వాలు అమలు చేయాలి. ఇదో చారిత్రక అనివార్యత అని దీనిని గుర్తిస్తే మరీ మంచిది. వెనుకబడిన తరగతులనీ వాటిని ఇప్పటికీ విస్మరిస్తే ఆయా పార్టీలు ఎన్నికల ఫలితాల్లో మరింత వెనకపడాల్సి వస్తుందనేది గుర్తెరగాలి.

# ప్రమాద అంచున సింగరేణి-పోరాటమే శరణ్యం

- సింగరేణికి నష్టం తెచ్చే చర్యలు
- బీజేపీ నాయకుల నయవంచక హామీలు
- సింగరేణిపై బీజేపీ ,కాంగ్రేస్ వైఖరేమిటి?
- పార్టీల వేరు కానీ వారి లక్ష్యం, కార్యాచరణ ఒక్కటే
- గుర్తులు మాత్రం వేరు అనుసరించే ఆర్థికవిధానం ఒక్కటే

డాక్టర్. కోలాహలం రామ్ కిశోర్
9849328496

ఇప్పుడు కేంద్రంలో బీజేపీ,తెలంగాణ రాష్ట్రంలో మొన్నటిదాక బీఆర్ఎస్,నేడు కాంగ్రేస్... పార్టీల పేరు మాత్రమే వేరు. కానీ వారి లక్ష్యం,కార్యాచరణ మాత్రం ఒకటే.ఇక్కడ అన్నిపార్టీల లక్ష్యం ప్రభుత్వ రంగసంస్థలను తెగనమ్మడం,కార్పోరేట్ సెక్టారుకు ఊడిగం చేసి వారికి లాభాలు సమకూర్చి తరించటం.

గతంలో కార్మికుల సంక్షేమం వారి భద్రత కోసం,పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా ప్రభుత్వ రంగ సంస్థలకు కొన్ని ఉత్పత్తులను రిజర్వు చేయడం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక ఉపయోగ కరమైన చట్టాలు చేసింది.కానీ1990 తర్వాత ప్రభుత్వ విధానాల్లో మౌలికంగా మార్పు వచ్చింది.సరళీకరణ,ప్రయివేటీకరణ, ప్రపంచీకరణ,ఆర్థిక విధానాలతో, మార్కెట్ల అన్వేషణతో మొదలైంది .గాట్ ఒప్పంద నియమాలు,వరల్డ్ బ్యాంక్ ఆర్థిక నియమాల నియంత్రణ, ఇంటర్ నేషనల్ మానటరీ ఫండ్ రుణాలు,వాటి అనువర్తిత నియమాలు, పీవీ నరసింహారావు,మన్మోహన్ సింగ్ అమలు చేసిన ఆర్థిక నియమ, నిబంధనలే ఆతరువాత బీజేపీ ప్రభుత్వం కూడా అనుసరిస్తూ వస్తుంది. పార్టీలు,సిద్ధాంతాలు,పార్టీ గుర్తులు మాత్రం వేరు. అనుసరించే ఆర్థికవిధానం ఒక్కటే.చంద్రబాబు ఈ ఆర్థిక విధానాలను ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో అత్యంత వేగంగా అమలు చేశాడు. వరల్డ్ బ్యాంక్,ఐఎంఎఫ్ స్థలకు దేశంలో బ్రాండ్ ఎంబాసిడర్ గా సీఈఓ గా పేరు పొందాడు.వీరి జెండాలు కేంద్రంలో గానీ రాష్ట్రాలలో గానీ వేరు,వేరు. కనీ ఎజెండా మాత్రం ఒక్కటే.

ఆ నేపథ్యం లోనే సింగరేణి ప్రయివేటీకరణ సమస్యను చూడాలి.మొదట కాప్టివ్ మైనింగ్ పేరుతో కోల్ ఇండియా,సింగరేణి నుంచి కోల్ కొనకుండా తానే ఉత్పత్తి చేసుకొనేందుకు అవకాశం కల్పించింది. ఆ తర్వాత నెమ్మదిగా సాధారణ బొగ్గు తవ్వకాల్లో కూడా ప్రయివేట్ సంస్థలకు చొరబాటుకు దారి చూపి ఆపై వెసులుబాటు కల్పించింది. లీజ్ ఒప్పంద విధానాల్లో సులభతరంగా మార్పులు చేసింది. కేంద్రంలో మోదీ ప్రభుత్వం గత పదేళ్ళుగా దూకుడుగా ప్రయివేటీకరణ విధానాలను అమలు చేస్తుంది. అందులో భాగంగా సింగరేణిలో 2021లో మరో దుర్మార్గ చట్టాన్ని తీసుకొచ్చింది. బొగ్గు వేలం పాటలో నెగ్గిన వారికి ఎలాంటి కండిషన్లు లేకుండా ఆ చట్టం పూర్తి స్వేచ్ఛను ఇచ్చింది. కార్మికుల భద్రత, సంక్షేమం, పర్యావరణ సంరక్షణ మొదలైన సమస్యను ఏమైనప్పటికీ ..ఇవేవీ వారికి ముఖ్యం కాదు.వారికి కేవలం లాభాలు దండు కోటమే లక్ష్యం.కార్పోరేట్ సెక్టారుకు ముఖ్యంగా మోదీ ప్రియ మిత్రునికి వ్యాపార సామ్రాజ్య విస్తరణలో ఇతోదికంగా సహకరించటం.

రాష్ట్రంలో సింగరేణి ప్రధానమైన ప్రభుత్వ రంగ సంస్థ.ఇదిలక్షాలాది కార్మికులతో లాభాలు ఆర్జిస్తూ ముందుకు నడుస్తుంది. ఈ సింగరేణి సమస్య కేవలం ఆ ప్రాంత ప్రజల అభివృద్ధితో మాత్రమే ముడిపడి లేదు.దానితో పాటు, కొనుగోలు శక్తి పెంచేందుకు ఇది ఉపయోగకరంగా ఉంది.విద్య, ఉపాది,సాంస్కృతి పరంగా పెనవేసుకొని అభివృద్ధికి దోహదపడే సంస్థ.ఇంత ప్రాముఖ్యత కలిగిన సింగరేణి సంస్థను వేలంపాటలను నిర్వహించటం ద్వారా ప్రయివేటీకరించడం ఎంత మాత్రం తగదు. ప్రయివేటీకరణ వల్ల ఆసంస్థతో పాటు లక్షలాది కార్మిక కుటుంబాల మనుగడే ప్రశ్నార్ధకంగా మారుతుంది. వాస్తవంగా ప్రభుత్వమే పూనుకొని సింగరేణి ద్వారా బొగ్గు తవ్వకాలు జరిపితే ఉత్పత్తి కారు చౌకగా లభిస్తుంది. విద్యుత్ ఉత్పత్తి కూడా ధారాళంగా,చౌవకగా లభిస్తుంది. దానితో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలకు అదనపు ఆదాయం మెండుగా సమకూరుతుంది. కార్మికుల, ప్రజల ప్రాధాన్యతలను పక్కనపెట్టి బొగ్గుబ్లాకును వేలం వేయటం దుర్మార్గం,శోచనీయం. ఈ అమానుష త్వానికి కారణం కార్పొరేట్లతో (ముఖ్యంగా అదానితో)మోదీ ప్రభుత్వానికున్న విడదీయరాని అను బంధమే అందుకు కారణమని తెలుస్తుంది.ఒక్కడి వ్యాపార ప్రయోజనాల కోసం ,ఈ బడా కార్పొరేట్ల లాభాల కోసం సక్షలాది కార్మికుల,వారిపై ఆధారపడ్డ ఇతర ప్రజల పొట్టలు కొట్టడమే మోదీ ప్రభుత్వ అంతిమ లక్ష్యం. ఈ దురాగతాన్ని వామ పక్షలాతో పాటు ఇతర విపక్షాలు ఉమ్మడిగా అడ్డుకోవాలి. సిపిఐఎం తలపెట్టిన ఈ చైతన్య యాత్రకు ప్రజలంతా స్వాగతం పలకాలి. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరించే ఈవిధానాలనుసామాన్య ప్రజలవద్దకు చేర్చాలి.

పాలకుల విధానాల వల్ల కోల్ ఇండియా, సింగరేణికి ఎలాంటి హక్కులు లేకుండా మిగతా వాటి లాగానే వేలం పాటలో పాల్గొనాలి.యూపీఏ ప్రభుత్వ కాలంలో కోల్ ఇండియా లో10 శాతం వాటాలు అమ్మితే, మోదీ ప్రభుత్వం మరో 29 శాతం వాటాలను అమ్మింది . క్రమంగా వాటికున్న హక్కులను నిర్వీర్యం చేయటం, తెలంగాణ వరప్రదాయని సింగరేణిని కార్పొరేట్ల చేతుల్లో పెట్టడం దాని లక్ష్యంగా ఉంది. ఆ విధానాలకు వ్యతిరేకంగా 2003లో సింగరేణి 15 రోజులు పాటు సమ్మె చేసింది. ఆ తర్వాత అనేక పోరాటం జరిగాయి. అయినా పాలకులు పెడచెవిన పెడుతున్నారు. మోదీ ప్రభుత్వం నగదీకరణ పేరుతో ,ప్రయివేటు వాళ్లకు విపరీత రాయితీలు ఇచ్చింది. బుగ్గ దిగుమతుల మీద సుంకం రద్దు చేసింది. వీటితో పాటు దేశంలో బొగ్గు వినియోగించే సంస్థలన్నీ 10 శాతం దిగుమతి చేసుకోవాలని కేంద్ర ప్రభుత్వం నిబంధనలు కూడా విధించింది. ఆ విధంగా అదాని దెగ్గర దిగుమతుల రూపంలో బొగ్గు కొనేందుకు అవకాశం కల్పించింది. దీంతో టన్ను బొగ్గు రూ.3,500, రూ.4000 కి ఇచ్చే సింగరేణి బొగ్గును కాదని అనివార్యంగా ఏపీ ప్రభుత్వం గతంలో టన్ను రూ.18 వేల రూపాయలు చొప్పున 7 లక్షల టన్నుల బొగ్గు దిగుమతి ఒప్పందం చేసుకుంది. అట్లాగే సింగరేణికి రాష్ట్ర ప్రభుత్వం జెన్ కో, ఎన్ టీ పీసీ, రూ.30 వేల కోట్లు బకాయిపడ్డాయి.అయినా సింగరేణి లాభం ల్లోనే ఉన్నదన్న విషయాన్ని మర్చిపోవద్దు. విద్యుత్ ఉత్పత్తిలోనూ ప్రయివేట్ శక్తుల ప్రయోజనాలనే ప్రభుత్వం చూస్తుంది. తద్వారా చార్జీలు పెరుగుతాయి. ఈ విధానాల వల్ల ప్రజల మీద, సమాజం మీద తీవ్ర దుష్ప్రభావం



పడుతుంది. ప్రభుత్వ ఖజానా మీద కూడా ప్రభావం ఉంటుంది. గోదావరి నది పరివాహ ప్రాంతంలో సింగరేణి సంస్థ సొంత ఖర్చులతో అనేక ప్రాంతాల్లో సర్వే చేసి బొగ్గు బ్లాక్ లను గుర్తించింది.ఆపై బొగ్గు ఉత్పత్తిని కూడా చేపట్టింది.' శ్రావణ ఫల్లి' లో కూడా ఆ రకంగానే బొగ్గు తవ్వకాలు చేపట్టాలి. కానీ వేలం పాటలు ద్వారా దక్కించుకోవాలని బిజెపి ప్రభుత్వం నిర్ధేశిస్తుంది. గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వం కూడా ఇదే బాటలో నడిచి వేలం పాట ద్వారానే ప్రయివేటు వారికి ఇచ్చివేశారు.దీనివల్ల సింగరేణికి పని లేకుండా పోతుంది.క్రమంగా సింగరేణి నష్టాల లోకి జారుకుంటుంది. బీజేపీ పాలకులకు అదే కావాలి. అందుకే వేలాన్ని రద్దు చేయాలని కార్మికులు,వారి కుటుంబాలు ఆశేష ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.తెలంగాణలో బొగ్గు బ్లాకులన్నీ సింగరేణి హక్కుగా పరిగణించి తీరాలి.నేరుగా సింగరేణికే బొగ్గు బ్లాకులు ఇచ్చితీరాలి. సింగరేణిని ఎట్టి పరిస్థితుల్లో ప్రయివేటీకరించబోమని ఒకవైపు కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి చెపుతూనే, మరో ప్రక్క వేలం పాటలు పెట్టడం ఎందుకోసం? ఈ హామి పచ్చి భూటకం అని తేలటం లేదా? ఇది ప్రజలను,కార్మికులను పక్కదారి పట్టించి మోసగించడం కాదా! మొన్న జరిగిన వేలం పాట ప్రారంభం సందర్భంగా కిషన్ రెడ్డితో పాటు రాష్ట్ర ఉపముఖ్యమంత్రి బట్టి బట్టి విక్రమార్క రాష్ట్ర ప్రభుత్వం తరపున పాల్గొనటం ఎంత మాత్రం సరికాదు.అసలు సింగరేణి సమస్యలపై కేంద్రంలో రాహుల్ గాంధీ,రాష్ట్రంలో ముఖ్యమంత్రి కాంగ్రేస్ వైకరేమిటో కార్మికులకు,ప్రజలకు స్పష్టం చేయాలి. మనుసుగులో గుద్దులాట వద్దు.

రాష్ట్ర ప్రభుత్వం కూడా సింగరేణి పరిరక్షణ కోసం కేంద్ర ప్రభుత్వంపై తీవ్రంగా ఒత్తిడి తేవాలి. ప్రస్తుత రాష్ట్ర శాసనసభ సమావేశాల్లోనే ఏకగ్రీవ తీర్మానం చేయాలి. వెనువెంటనే ముఖ్యమంత్రి నేతృత్వంలో అఖిలపక్షాన్ని కేంద్ర ప్రభుత్వం వద్దకు తీసుకుపోయి ఒతితిడి పెంచాలి.

దొడ్డిదారిని సింగరేణిని వేలం ద్వారా ప్రయివేటీకరించేందుకు జరిగే కుట్రను కార్మిక వర్గం,ప్రజలు,అన్ని పార్టీల ప్రజాప్రతినిధులు ఐక్యంగా అడ్డుకోవాలి. వేలం పాటలను ప్రభుత్వ రద్దు చేసేదాక పట్టు విడవక పోరాడాలి.

# ఎస్కోబార్‌కు ప్రతిరూపం జగన్ రెడ్డి!

- తిరుగులేని మాఫియా డాన్ గా ఎదిగిన ఎస్కోబార్
- రోజుల్లోనే కొన్ని లక్షల కోట్లు సంపాందించిన మహానుభావుడు
- ఎస్కోబార్ తరహాలో పోలీసు అధికారులను గుప్పిట్లో పెట్టుకున్న జగన్ రెడ్డి
- 2019-24 మధ్య డబ్బు సంపాదనపైనే జగన్ రెడ్డి ప్రధానంగా దృష్టి
- న్యాయవ్యవస్థను పరోక్షంగా ప్రభావితం చేసిన నేతలు

మన్నవ సుబ్బారావు
9949777727

ఎస్కోబార్ కు, జగన్ కు చాలా దగ్గరి పోలికలు ఉన్నాయి. సౌత్ అమెరికాలో కొలంబియా దేశం డ్రగ్స్ కు చాలా ప్రసిద్ధి. ఇక్కడి నుంచి మాదకద్రవ్యాలు అమెరికాకు సరఫరా అవుతుంటాయి. అక్కడ పేద కుటుంబంలో జన్మించిన ఎస్కోబార్ తిరుగులేని మాఫియా డాన్ గా ఎదిగారు. ఆ దేశంలో సమాంతర ప్రభుత్వాన్ని నడిపిస్తూ నేరసామ్రాజ్యానికి చక్రవర్తిగా నిలిచారు. మాదకద్రవ్యాల ముఠాకు నాయకత్వం వహించాడు.

ఆ రోజుల్లోనే కొన్ని లక్షల కోట్లు సంపాందించాడు. ఈ క్రమంలో ఎవరైనా ఎదురు తిరిగితే చంపేసేవాడు. పోలీసు అధికారులను తన చెప్పుచేతల్లో పెట్టుకుని, మాటవినని వారిని భయభ్రాంతులకు గురిచేసేవాడు. కొలంబియాలో ఉన్న అన్ని వ్యవస్థలపై అతడు పెత్తనం చేశాడు. ఎస్కోబార్ లో ఉన్న అన్ని లక్షణాలను జగన్ రెడ్డి పుణికి పుచ్చుకున్నారు. శాంతిభద్రతలపై శ్వేతపత్రం విడుదల సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జగన్ రెడ్డిని ఫ్యాబ్లో ఎస్కోబార్ తో పోల్చడం సమంజసంగా ఉంది. ఏపీలో కూడా జగన్ రెడ్డి ఎస్కోబార్ తరహాలో పోలీసు అధికారులను తన గుప్పిట్లో పెట్టుకున్నారు.

ప్రతిరోజు ఎస్కో బార్ కు కోటానుకోట్లు డబ్బు వచ్చిపడేది. వాటిని లెక్కించేందుకు పెద్దపెద్ద మెషిన్లు తెచ్చేవారు. డజన్ల కొద్దీ మనుషులను పెట్టేవాడు. వారికి జీతభత్యాలు కొన్ని లక్షలు చెల్లించేవాడు. 1970 నుంచి 1993 వరకు సుమారు రెండు దశాబ్దాలకు పైగా అతడి హవా కొనసాగింది. డబ్బుల కట్టలకు రబ్బరు బ్యాండ్లు కట్టేందుకు ప్రతి రోజూ రబ్బర్ బ్యాండ్ల ఖర్చు మన కరెన్సీలో రూ.12 లక్షలు ఉండేది. అప్పట్లో ఎస్కోబార్ 35 బిలియన్ డాలర్ల డబ్బు సంపాదించాడని ఒక అంచనా. ఈ విషయంలో కూడా జగన్ రెడ్డికి పోలిక ఉంది. అధికారాన్ని అడ్డుపెట్టుకుని దాదాపు 4 లక్షల కోట్లు అక్రమంగా సంపాదించారు. విపరీతంగా డబ్బు సంపాదించాలనే దురాశ జగన్ రెడ్డిలో ఉంది. ఎస్కోబార్ తనవద్ద ఎంత డబ్బుందో అతడికే తెలియదు.

జగన్ రెడ్డి కి కూడా ఎంత డబ్బుందో తెలియదు. ఎస్కో బార్ కు చిన్నతనంలో పేదరికం కారణంగా డబ్బుపై విపరీతమైన ఆశ పెరిగింది. 2004కు ముందు వైఎస్ కుటుంబం కూడా ఆర్థిక ఇబ్బందుల్లో ఉండి హైదరాబాద్ లో ఇల్లు అమ్మకానికి పెట్టారు. ఆనాడు ఇంటిని క్రమబద్ధీకరించింది చంద్రబాబునాయుడు. వైఎస్ కుటుంబం పేదరికంలో లేకపోయినా రాజకీయాల్లోకి వచ్చిన తర్వాత డబ్బు అవసరమైంది. అది చూసిన జగన్ రెడ్డి.. బాగా డబ్బు సంపాదించాలనే ఆశ కలిగింది. దీనికితోడు తాత రాజారెడ్డి, తండ్రి రాజశేఖర్ రెడ్డి నేరసామ్రాజ్యాన్ని స్థాపించారు. దానిని జగన్ రెడ్డి పదింతలు విస్తరించారు. 2004లో అధికారంలోకి వచ్చిన తర్వాత రెండు చేతులతో ఎడాపెడా సంపాదించేశారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా, ఏ రాజకీయ పార్టీ, ఏ నాయకుడూ చేయని విధంగా అవినీతి కుంభకోణాలకు పాల్పడ్డారు.


అధికారం చేపట్టిన 2019-24 మధ్య కూడా డబ్బు సంపాదనపైనే జగన్ రెడ్డి ప్రధానంగా దృష్టిపెట్టారు. ఇసుక, మద్యం ద్వారా వేలకోట్లు సంపాదించారు. బెంగుళూరు, తాడేపల్లి ప్యాలెస్ లో డబ్బులు లెక్కించేందుకు మిషన్లు ఏర్పాటు చేశారు. ఇందుకోసం ప్రత్యేక సిబ్బందిని కూడా పెట్టుకున్నారు. అక్రమ వ్యాపారం ఒక స్థాయికి వచ్చిన తర్వాత ఎస్కోబార్ ను కట్టడి చేయాలని అక్కడి ప్రభుత్వం విశ్వప్రయత్నాలు చేసింది. తన నేరస్వభావంతో వాటిని ఎదుర్కొన్నాడు. తనను ఎవరు టార్గెట్ చేశారో వారిని వేధించేవాడు. దేశ అధ్యక్ష స్థానానికి పోటీపడే అభ్యర్థులను సైతం హత్య చేయించాడు. అదేవిధంగా న్యాయవ్యవస్థ విషయంలో కూడా ఎస్కోబార్ పేరు ప్రముఖంగా వినిపిస్తుంది. న్యాయవ్యవస్థను పూర్తిగా తన నియంత్రణలోకి తెచ్చుకున్నాడు. తనకు వ్యతిరేకంగా తీర్పులు వస్తే జడ్జీలను, ప్రాసిక్యూటర్లను బెదిరించేవాడు.

ఆ దేశ సుప్రీంకోర్టును ధ్వంసం చేయడానికి పథక రచన చేశాడు. అందుకోసం తీవ్రవాదులకు డబ్బులు, ఆయుధాలు, హెలికాప్టర్లు ఇచ్చి మరీ కాల్పులు జరిపించాడు. ఈ ఘటనలో వంద మందికి పైగా లాయర్లు, 15 మందికి పైగా కోర్టు సిబ్బంది, 26 మంది న్యాయమూర్తులు ఉంటే అందులో సగం మంది చనిపోయారు. ఆ స్థాయిలో నరమేధం సృష్టించాడు. ఎస్కోబార్, జగన్ రెడ్డి పైకి నవ్వుతూ కనిపిస్తారు. కానీ చేసే హత్యలు, అరాచకాలు మాత్రం అంతులేనివి.

న్యాయవ్యవస్థను పరోక్షంగా ప్రభావితం చేయడానికి, భయపెట్టడానికి జగన్ రెడ్డి కూడా కుట్ర పన్నారు. సోషల్ మీడియాలో న్యాయమూర్తులపై ఇష్టానుసారంగా పోస్టులు పెట్టారు. మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, శాసనసభ్యులను హైకోర్టు న్యాయమూర్తులపై ఉసిగొల్పారు. న్యాయమూర్తుల వ్యక్తిగత ప్రతిష్టలను హననం చేశారు. చివరకు సీబీఐ అధికారులను కూడా వదిలిపెట్టలేదు. వివేకానందరెడ్డి హత్య కేసు విచారిస్తున్న రామ్ సింగ్ పై సైతం కేసు పెట్టారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శిగా ఉన్న ఎల్వీ సుబ్రహ్మణ్యంను సైతం మానసిక క్షోభకు గురిచేసి బయటకు పంపారు. ఎస్కోబార్ స్థాయిలో నేరాలకు పాల్పడకపోయినా అతడితో జగన్ రెడ్డి దగ్గరి పోలికలు ఉన్నాయి. అమెరికా ఒత్తిడితో ఎస్కోబార్ పై మిలటరీ ఆపరేషన్ చేశారు. అరెస్ట్ చేసిన తర్వాత కూడా ప్రత్యేక జైలు నిర్మించుకుంటానని చెప్పడంతో కొలంబియా ప్రభుత్వం సైతం ఒప్పుకుంది. సొంత జైలులో సకల సౌకర్యాలు ఏర్పాటుచేసుకున్నాడు. అక్కడి నుంచి కూడా తప్పించుకున్నాడు. దీంతో కొలంబియా పోలీసులు పట్టుకుని 1993లో కాల్చి చంపేశారు. అక్రమాస్తుల వ్యవహారంలో జగన్ రెడ్డిపై 11 సీబీఐ కేసులు, 6 ఈడీ కేసులు ఉన్నాయి. ఆయా కేసుల్లో ఏ-1 గా ఉండి, 16 నెలలు జైలు జీవితం గడిపారు. జైలులో కూడా సర్వభోగాలు అనుభవిస్తూ తన ఆర్థిక, నేర సామ్రాజ్యాన్ని విస్తరింపజేశారు.

ఐదేళ్ల వైసీపీ పాలనలో శాంతి భద్రతలు అదుపుతప్పాయి. హత్యలు, అత్యాచారాలు, బెదిరింపులు, గంజాయి, డ్రగ్స్ సరఫరా నిత్యకృత్యమయ్యాయి. ప్రతిపక్షాలను అణగదొక్కారు. అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత ముఖ్యమంత్రిపై 17 అక్రమ కేసులు నమోదు చేశారు. చివరకు జైలుకు కూడా పంపి పైశాచికానందం పొందారు. జగన్ పాలనలో 300 మంది బీసీలను హత్య చేశారు. ఎస్సీలపై 10,377 నేరాలు, మహిళలపై 89,875 నేరాలు జరిగాయి. 700 మంది టీడీపీ కార్యకర్తలను హత్య చేశారు. పోలీసులను చెప్పుచేతల్లో పెట్టుకుని వేలాది తప్పుడు కేసులు పెట్టారు. ప్రజాప్రతినిధులు, ప్రతిపక్ష నేతలు, న్యాయమూర్తులు, మీడియా ప్రతినిధులు, ప్రభుత్వ ఉద్యోగులు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరినీ వేధించారు. సొంత పార్టీ ఎంపీ రఘురామకృష్ణంరాజుపై పోలీస్ స్టేషన్ లోనే చావబాదారు. మాస్క్ అడిగిన పాపానికి డాక్టర్ సుధాకర్ ను వేధించి చనిపోయేలా చేశారు. సొంత బాబాయి వివేకానందరెడ్డి హత్య కుట్రకు పథకరచన చేశారు.

అన్ని వ్యవస్థలను బెదిరించడం, భయపెట్టడం ద్వారా నియంత్రణలోకి తెచ్చుకోవడంలో పోలికలు ఉన్నాయి. ధనవంతుల వద్ద డబ్బు కొట్టేసి పేదవారికి పంచే రాబిన్ హుడ్ ఇమేజ్ ఎస్కోబార్ కు ఉండేది. పేదల కోసం ఎస్కోబార్ డబ్బులు విచ్చలవిడిగా పంచేవాడు. జగన్ రెడ్డి కూడా పేదల కోసం ఉచితాలు అని కొన్ని పథకాలు ప్రవేశపెట్టారు.ప్రజల డబ్బును ఆయాచితంగా దోచిపెట్టారు. అభివృద్ధిని గాలికి వదిలేశారు. ఇసుక, మద్యం, వివిధ కాంట్రాక్ట్ లు అన్ని, తాను తన చుట్టూ ఉన్న వారు మాత్రమే చేసుకుంటూ రెండు చేతులా యథేచ్ఛగా దోపిడీ చేశారు. ఎస్కోబార్ కూడా అంతే. పార్లమెంట్ సభ్యుడిగా పనిచేస్తున్నప్పుడు ఎస్కోబార్ చేస్తున్నటువంటి దాష్టీకాలు చూసి ఆ దేశ పార్లమెంట్ అతడిని అనర్హుడిగా ప్రకటించింది. జగన్ రెడ్డి అంతేకంటే ఎక్కువ నేరాలు-ఘోరాలు చేశారు. కానీ అతడిపై ఎలాంటి చర్యలు తీసుకోలేదు. పైగా ముఖ్యమంత్రిగా ప్రమోషన్ దక్కింది. ఎస్కోబార్ కు వ్యతిరేకంగా ఆ దేశ ప్రజలు పెద్దపోరాటమే చేశారు. జగన్ రెడ్డిపై కూడా ప్రజలు తిరుగుబాటు చేసి ఇటీవల జరిగిన ఎన్నికల్లో తిరస్కరించారు. ఎస్కోబార్ కు జగన్ రెడ్డికి పోలికలు ఉన్నాయని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు.



# ఆద్యంతం లాభాల్లో సూచీలు..

● రికార్డు గరిష్ఠాల వద్ద ముగింపు ● సెన్సెక్స్ 285, నిఫ్టీ 93 పాయింట్లు చొప్పున లాభం

ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు లాభాల్లో ముగిశాయి. మారుతీ సుజుకీ, భారతీ ఎయిర్టెల్ వంటి షేర్ల అండతో సరికొత్త గరిష్ఠాల వద్ద స్థిరపడ్డాయి. అంతర్జాతీయ మార్కెట్ల సానుకూల సంకేతాలూ కలిసొచ్చాయి. బ్యాంక్ ఆఫ్ జపాన్ వడ్డీ రేట్లను పెంచగా.. అమెరికా ఫెడ్ నిర్ణయాలు ఈ రాత్రి వెలువడనున్నాయి.

సెన్సెక్స్ ఉదయం 81,655.90 పాయింట్ల వద్ద లాభాల్లో (క్రితం ముగింపు 81,455.40) ప్రారంభమై రోజంతా లాభాల్లోనే కొనసాగింది. ఇంట్రాడేలో 81,828.04 పాయింట్ల వద్ద గరిష్ఠాన్ని తాకిన సూచీ.. చివరికి 285.94 పాయింట్ల లాభంతో 81,741.34 వద్ద ముగిసింది. నిఫ్టీ 93.85 పాయింట్ల లాభంతో 24,951.15 వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.76గా ఉంది.సెన్సెక్స్ 30 సూచీలో జేఎస్డబ్ల్యూ స్టీల్, ఏషియన్ పెయింట్స్, మారుతీ సుజుకీ, ఎన్టీపీసీ, భారతీ ఎయిర్టెల్ షేర్లు ప్రధానంగా లాభపడ్డాయి. రిలయన్స్, టాటా మోటార్స్, ఇన్ఫోసిస్, మహీంద్రా అండ్ మహీంద్రా, బజాజ్ ఫైనాన్స్ షేర్లు నష్టపోయాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 80.43 డాలర్ల వద్ద ట్రేడవుతోంది. బంగారం ధర మళ్లీ పుంజుకుని ఔన్సు 2466 డాలర్ల స్థాయికి చేరింది.

## రియల్ మీ నుంచి రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి




న్యూ డిల్లీ : భారత యువత కు రియల్ మీ అనేది అత్యంత పేరుగాంచిన స్మార్ట్ఫోన్ బ్రాండ్. అది ఈరోజు దాని స్మార్ట్ఫోన్ మరియు ఏ ఐ ఓ టి పోర్ట్ఫోలియో లో అత్యంత మెరుగైన ఉత్పత్తులను ప్రకటించింది అత్యంత మెరుగైన రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి, రియా, మీ స్వచ్ఛ ఎస్ 2 మరియు రియల్ మీ బడ్స్ టి 310 అనేవి ప్రవేశ పెట్టబడినవి. రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి రెండు మోడల్స్ లో రియల్ మీ 13 ప్రో + 5 జి మరియు రియల్ మీ 13 ప్రో 5 జి లో అందుబాటులో ఉంటుంది.దానిలో అల్ట్రా క్లియర్ కెమెరా తో పాటు ఏ ఐ ఉంటుంది. అది ఎక్కడా చూడని కెమెరా టెక్నాలజీ తో పాటు ఆకర్షణీయమైన డిజైన్స్ ని అందిస్తుంది. అది అత్యుత్తమమైన క్లౌడ్ మొనెట్ టెక్నాలజీ తో అందిస్తోంది.

రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి, రియల్ మీ బడ్స్ టి 310 మరియు రియల్ మీ వాచ్ ఎస్ 2 ని ఈరోజు ప్రవేశపెట్టడానికి మేము చాలా ఆతృతతో ఉన్నాము.యువ వినియోగదారుల అవసరాలను అర్థం చేసుకుంటూ జూన్ లో మేము నెక్స్ట ఏ ఐ+ యు ఐ పావులరైజర్ ప్లాన్ ని ప్రకటించాము. అది రాబోయే మూడు సంవత్సరాలలో సుమారు 100 మిలియన్ల వినియోగదారులకు తరవాత తరం ఏ ఐ అనుభవాలను అందించడానికి సహాయపడుతుంది. రియల్ మీ 13 ప్రో సిరీస్ 5 జి యొక్క లాంచ్ తో ఈ కళ ని నిజం చేసుకోవడానికి వడో ముందు అడుగు వేస్తోంది.దీని అల్ట్రా క్లియర్ కెమెరా పవర్ తో రియల్ మీ ఆధునిక ఏ ఐ సమర్ధ్యాలను అందిస్తుంది. దీని ద్వారా వినియోగదారులు మెరుగైన ఫోటోగ్రఫీ అనుభవాన్ని పొందవచ్చు. రియల్ మీ బడ్స్ టి 310 మరియు రియల్ మీ వాచ్ ఎస్ 2 మీ నిబద్ధత ని మరింత మెరుగుపరుస్తాయి మరియు అవి అత్యధిక నాణ్యత ని మరియు టెక్నాలజీ ని అందిస్తాయి. ఈ కొత్త జోడనలు మీ ఏ ఐ ఓ టి పోర్ట్ఫోలియో ని మెరుగుపరుస్తాయి. మేము ఏ ఐ ఓ టి విభాగం యొక్క పరుదులను వర్ధించడం కొనసాగిస్తాము. ఆధునిక మరియు ఎక్కువ నాణ్యతని అందించే ఉత్పత్తులను తయారు చెయ్యడం కొనసాగించాలి అనుకుంటు న్నాము తద్వారా మా వినియోగదారులకు అత్యధిక నాణ్యత కలిగిన ఉత్పత్తులను అంది స్తాము అల టెక్నాలజీ తో సాధ్యమయ్యే వాటిని సాదించాలి అని అనుకుంటు న్నాము.అని రియల్ మీ యొక్క వ్యాఖ్యాత లాంచ్ గురించి మాట్లాడుతూ అన్నారు.

## సాహిత్యోత్సవ్ జష్న్-ఏ-ఆదాబ్ సాంస్కృతిక కార్వాన్ విరాసత్



హైదరాబాద్ : హిందుస్తానీ కళ, సంస్కృతి మరియు సాహిత్యాన్ని వేడుక చేసే అతిపెద్ద సాంస్కృతిక కార్యక్రమాలలో ఒకటైన సాహిత్యోత్సవ్ జష్న్-ఎ-అదాబ్ కల్చరల్ కార్వాన్ విరాసత్ మొదటిసారిగా హైదరాబాద్లో జరగనుంది. ఈ కార్యక్రమం 2024 ఆగస్టు 3వ మరియు 4వ తేదీలలో (శనివారం మరియు ఆదివారం) మధ్యాహ్నం 2 గంటల నుండి ఎంఎఎన్యుయు లోని డిడిఈ ఆడిటోరియంలో జరగనుంది. సాంస్కృతిక శాఖ మరియు పర్యాటక మంత్రిత్వ శాఖ సహకారంతో ఈ సాంస్కృతిక మహోత్సవం నిర్వహించబడుతోంది.

మౌలానా ఆజాద్ నేషనల్ ఉర్దూ యూనివర్సిటీ సహకారంతో హైదరాబాద్లో ఈ సాంస్కృతిక కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ ప్రతిష్ఠాత్మక సాంస్కృతిక కార్యక్రమంలో దేశంలోని వివిధ ప్రాంతాల నుండి గౌరవనీయులైన హిందుస్థానీ కళాకారులు ప్రదర్శనలు ఇవ్వనున్నారు.

## మిలుజ్ లారాను ప్రారంభించిన ష్నైడర్ ఎలక్ట్రిక్




ఎనర్జీ మేనేజ్మెంట్ మరియు ఆటోమేషన్ డిజిటల్ ట్రాన్స్ఫర్మేషన్లో అగ్రగామిగా ఉన్న ష్నైడర్ ఎలక్ట్రిక్, భారతదేశంలోని ఆధునిక గృహాలు మరియు భవనాల కోసం సరికొత్త స్మార్ట్ ఎంపిక అయిన మిలుజ్ లారా శ్రేణి స్విచ్లు మరియు సాకెట్లను ప్రారంభించింది, ఇది మివాన్తో వినూత్నంగా రూపొందించబడింది. నియంత్రణలు, కంఫర్ట్ కంట్రోల్లు, సాకెట్ అవుట్లెట్లు, కమ్యూనికేషన్ అవుట్లెట్లు మరియు కవర్ ఫ్రేమ్ల శ్రేణి సొగసైన డిజైన్ మరియు పనితీరును ద్యూ-డ్రాప్ ప్రేరేపిత డిజైన్తో మిళితం చేసి, హోమ్బిల్డర్లకు ప్రీమియం ముగింపును అందిస్తాయి. ఈ సందర్భంగా గ్రేటర్ ఇండియా రిటైల్, ష్నైడర్ ఎలక్ట్రిక్ వైస్ ప్రెసిడెంట్ శ్రీమతి సుమతి సహగల్, మాట్లాడుతూ, నేడు, గృహనిర్మాణదారులు వినూత్నమైన డిజైన్, అనుకూలత మరియు అనుకూలమైన ఖర్చులతో మార్కెట్కు సమయాన్ని మెరుగుపరచడంలో సహాయపడే ఉత్పత్తులను కోరుకుంటారు. భారతీయ కస్టమర్ల అభివృద్ధి చెందుతున్న అవసరాలకు అనుగుణంగా మరియు భారతీయ హోమ్ మార్కెట్లో పెరుగుతున్న ట్రెండ్లకు అనుగుణంగా, ష్నైడర్ ఎలక్ట్రిక్ కొత్త మిలుజ్ లారా స్విచ్లు మరియు సాకెట్ల శ్రేణిని పరిచయం చేసింది, ఇది వినూత్నమైన మరియు అధునాతన లక్షణాలను అందిస్తోంది. ఈ శ్రేణి తుది వినియోగదారుల కోసం డిజైన్ మరియు కార్యాచరణకు ప్రాధాన్యతనివ్వడమే కాకుండా గృహనిర్మాణదారుల అవసరాలను కూడా పరిగణనలోకి తీసుకుంటుంది. ఈ శ్రేణి మా ఇంటి ఆటోమేషన్ సొల్యూషన్ సజావుగా అనుసంధానించబడి, గృహనిర్మాణదారులు తమ ప్రాజెక్టను అప్గ్రేడ్ చేసుకోవడానికి అనుమతిస్తుంది అనిఅన్నారు.

## ఎంఎస్ఎంఇలకి సాధికారతకు యుగ్రో కాపిటల్, సిడ్బి

ముంబై, బ్యూరో ప్రతినిధి: డాటాటెక్ ఎన్బిఎఫ్సి, ఎంఎస్ఎంఇ రంగంలో భారతదేశపు అతిపెద్ద సహ రుణదాత అయిన యుగ్రో కాపిటల్, స్మాల్ ఇండస్ట్రియల్ డెవలప్మెంట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఎస్ఐడిబిఐ)తో వ్యూహాత్మక సహ రుణకల్పన భాగస్వామ్యం కుదుర్చుకున్నట్టు ఈరోజు ప్రకటించింది. ఇది, రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (ఆర్బిఐ) కో-లెండింగ్ చట్రం పరిధిలో, ఆయా నిబంధనల ఆధారంగా, ప్రాధాన్యతా రంగ రుణాలని పెంచడానికి బ్యాంకులు, ఎన్బిఎఫ్సిల శక్తిని పెంచడానికి రూపొందించింది.విస్తృస్థాయిలో వాస్తవిక ఉనికి కలిగిన యుగ్రో కాపిటల్ వారి సృజనాత్మక డాటా అండ్ టెక్నాలజీ, సిడ్బి వారి ఆర్థిక వనరులు, వ్యూహాత్మక దృక్పథాలతో కలిసి, ఈ సహరుణకల్పన ఒప్పందం ఎంఎస్ఎంఇలకు మరింత వేగంగా, మరింత భరణీయమైన రుణాన్ని కల్పించడానికి ఉద్దేశించింది. అభివృద్ధిచెందడానికి కావాల్సిన రుణ లభ్యత ఎంఎస్ఎంఇలకు కల్పించడం ద్వారా దేశవ్యాప్తంగా సమగ్ర ప్రగతి, సామాజిక ఆర్థిక అభివృద్ధిలని ఈ సహకారం అందిస్తుంది. ప్రకాష్ కుమార్, డిఎండి, సిడ్బి, ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ భారతదేశపు ఆర్థిక రంగానికి వెన్నెముక అయిన ఎంఎస్ఎంఇ రంగంలో ప్రగతిని పెంపొందించడానికి సిడ్బి కట్టుబడివుంది. ఆర్థిక సమగ్రతని ప్రోత్సహించేందుకు, దేశవ్యాప్తంగా ఎంఎస్ఎంఇల ప్రగతికి దన్నుగా నిలబడాలన్న మా కట్టుబాటుకు ఈ భాగస్వామ్యం నిదర్శనంగా నిలుస్తుంది అన్నారు. యుగ్రో కాపిటల్ వారి ప్రత్యేకమైన డాటా చోదక సహ రుణ కల్పన వైఖరి, భారత దేశంలో ఇప్పటికే 78,000 లకుపైగా ఎంఎస్ఎంఇ లకు ఆర్థిక పరిష్కారాలని అందించింది. ఈ భాగస్వామ్యంతో, యుగ్రో కాపిటల్, తన వ్యాపార జాడల్ని మెరుగుపర్చుకోవడం ద్వారా తన ప్రభావాన్ని మరింత విస్తరించుకుని, సిడ్బి తో భాగస్వామ్య కృషి ద్వారా తన ఆదాయాన్ని పెంచుకుంటుంది. ప్రాధాన్యతారంగ రుణజారీ బాధ్యతల్ని నిర్వర్తించడానికి, ఎంఎస్ఎంఇ రంగ ప్రగతికి మద్దతు నిలవడానికి ఈ రెండు సంస్థల కట్టుబాటుని ఈ భాగస్వామ్యం ఎత్తిచూపుతుంది.

## ఆగస్టు 5 నుంచి జీ తెలుగులో కలవారి
# కోడలు కనకమహాలక్ష్మి ధారావాహిక!




హైదరాబాద్ : ఆసక్తికరమైన మలుపులు, అదిరిపోయే ట్విస్టతో సాగే సీరియల్స్ను అందిస్తున్న జీ తెలుగు మరో ఆసక్తికరమైన అంశంతో సాగే సీరియల్ను అందించేందుకు సిద్ధమైంది. నిండు నూరేళ్ళ సావాసం, జగద్ధాత్రి, మా అన్నయ్య, మేఘసందేశం వంటి సీరియల్స్ ఆరంభం నుంచే అశేష ప్రేక్షకాదరణ పొందుతున్న తరుణంలో మరో ఆసక్తికరమైన కథ, కథనం ప్రేక్షకులను అలరించేందుకు జీ తెలుగు అందిస్తున్న సరికొత్త సీరియల్ కలవారి కోడలు కనకమహాలక్ష్మి. నమ్మకద్రోహానికి బలైన ఇద్దరు వ్యక్తుల జీవితమే ఇతివృత్తంగా తెరకెక్కుతున్న ఈ సీరియల్ ఆకట్టుకునే కుటుంబ కథగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. తండ్రీకూతుళ్ల బంధం, భార్యాభర్తల అనుబంధం మధ్య ఉద్వేగభరితంగా సాగే సరికొత్త సీరియల్ కలవారి కోడలు కనకమహాలక్ష్మి ఆగస్టు 5న ప్రారంభం, సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3 గంటలకు, మీ జీ తెలుగులో మాత్రమే!

ప్రతిభావంతులైన నటీనటులు, ఆకట్టుకునే కథతో తెరకెక్కుతున్న కలవారి కోడలు కనకమహాలక్ష్మి తెలుగు ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమైంది. పాపులర్ నటి ప్రియ ఈ సీరియల్లో ఓ ముఖ్యపాత్ర పోషిస్తోంది. విష్ణు విహారి పాత్రలో నటిస్తున్న జై ధనుష్ తన నటనతో తప్పకుండా అందరినీ ఆకట్టుకుంటాడు. వైదేహి పరిణయం సీరియల్లో వైదేహిగా తెలుగు ప్రేక్షకులను అలరించిన యుక్తా మల్నాడ్ ఈ సీరియల్లో కనకం పాత్రతో మరోసారి ప్రేక్షకుల ముందుకు వచ్చేస్తోంది. కనకమహాలక్ష్మి తండ్రిగా విశ్వమోహన్ నటిస్తున్నారు. మీరూ ఈ తండ్రీకూతుళ్ల అనుబంధాన్ని ప్రతిరోజూ మిస్కాకుండా చూసేయండి!

కలవారి కోడలు కనకమహాలక్ష్మి సీరియల్ ప్రారంభంతో సూర్యకాంతం సీరియల్ సోమవారం నుంచి శనివారం వరకు ప్రతిరోజు మధ్యాహ్నం 3:30 గంటలకు ప్రసారమవుతుంది. ప్రేక్షకులు మార్పును గమనించగలరు.

# 15 బిలియన్ గంటల సేవను కోల్పోతున్న కస్టమర్లు




హైదరాబాద్ వ్యాపార పరివర్తన కోసం ఏఐ ప్లాట్ఫారమ్ సర్వీస్ నౌ నుండి వచ్చిన కస్టమర్ సేవ కోసం హోల్డ్లో 15 బిలియన్ గంటల కంటే ఎక్కువ సమయం గడిపారు. 'కస్టమర్ ఎక్స్పీరియన్స్ ఇంటెలిజెన్స్ రిపోర్ట్ 2024' ప్రకారం, సగటు వ్యక్తి ప్రతి సంవత్సరం ఒక సమస్యను లేదా ఫిర్యాదును (30.7 గంటలు) పరిష్కరించడానికి హోల్డ్లో ఒకటి కంటే ఎక్కువ రోజులు గడిపాడు, ఇది సంవత్సరానికి 55 బిలియన్ ఆర్థిక నష్టానికి సమానం.

4500+ భారతీయులు, 18 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు గలవారు, గత సంవత్సరంలో కస్టమర్ సేవ యొక్క స్థితిని అర్థం చేసుకోవడానికి లోనర్గాన్ రీసెర్చ్ సహకారంతో నిర్వహించిన అధ్యయనంలో పాల్గొన్నారు. 50 శాతం కంటే ఎక్కువ మంది సర్వే ప్రతివాదులు తమ నిరీక్షణ గత సంవత్సరం కంటే ఎక్కువైందని అభిప్రాయపడ్డారు. స్లో సర్వీస్ సొల్యూషన్స్ అంటే సగటు ఉద్యోగి ప్రతి కస్టమర్ సమస్యను పరిష్కరించడానికి 3.9 రోజులు వెచ్చిస్తున్నారని మరియు 66 శాతం మంది ప్రతివాదులు తమ సమస్యను మూడు పని దినాలలో పరిష్కరించకపోతే మరొక కంపెనీకి మారడాన్ని పరిశీలిస్తామని చెప్పారు.

సర్వీస్నౌ ఇండియా టెక్నాలజీ బిజినెస్ సెంటర్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ మేనేజింగ్ డైరెక్టర్ సుమీత్ మాథుర్ మాట్లాడుతూ, నెమ్మదైన సర్వీస్ సొల్యూషన్ల కారణంగా 2024లో భారతీయ వ్యాపారాలు తమ కస్టమర్ బేస్లో మూడింట రెండు వంతుల మందిని కోల్పోయే ప్రమాదం ఉంది. వినియోగదారులు - మూడు రోజులు వారు తమ వ్యాపారాన్ని వేరే చోటికి తీసుకెళ్లే ముందు పరిష్కారం కోసం వేచి ఉంటారు. ఆ ప్రమాణాన్ని అందుకోలేని వ్యాపారాలు తప్పనిసరిగా పని చేయాలి, ఏఐ పవర్డ్ సెల్ఫ్ సర్వీస్ ఆప్షన్లను వినియోగదారుల చేతివేళ్ల వద్ద ఇన్స్టాల్ చేయాలి.

# క్యాన్సర్ కేసులలో నిమోటుజుమాబ్తో జీవించే అవకాశాలు



ముంబై : ముంబైలోని టాటా మెమోరియల్ హాస్పిటల్ నిర్వహించిన ఒక అధ్యయనం ప్రకారం, నిమోటుజుమాబ్ను ప్రామాణిక చికిత్స నియమావళికి జోడించడం వల్ల తల మరియు మెడ వద్ద స్థానికంగా అభివృద్ధి చెందిన పొలుసుల కణ క్యాన్సర్ ఉన్న రోగులలో గణనీయంగా 10 సంవత్సరాల జీవితకాలం మెరుగుపడుతుంది. 536 మంది రోగులపై జరిపిన ఫేజ్ 3 అధ్యయనం యొక్క ఫలితాలు నిమోటుజుమాబ్ పురోగతి-రహిత మనుగడను మెరుగుపరచడమే కాకుండా దీర్ఘకాలం పాటు వ్యాధితో పోరాడుతున్న వారిలో సైతం మంచి జీవన నాణ్యతను నిర్వహిస్తుందని ధృవీకరించింది, ఇది భారతదేశంలో ఈ వ్యాధికి సంభావ్య చికిత్సా ఎంపికగా మార్చింది.

తల మరియు మెడ క్యాన్సర్తో బాధపడుతున్న రోగులు నిమోటుజుమాబ్ ను ఒకే సమయంలో రేడియోథెరపీ మరియు సిస్ప్లాటిన్లతో కలిపి తీసుకుంటే మొత్తంమీద 10 సంవత్సరాల జీవిత కాలం పెరగటం 33.5% మంది లో చూసారు, అదే రేడియోథెరపీ మరియు సిస్ప్లాటిన్ మాత్రమే పొందిన వారిలో ఇది 22.5% గా ఉంది. సగటున మొత్తం జీవితకాలం చూసుకుంటే, ప్రామాణిక చికిత్స విభాగంలో 2.78 సంవత్సరాల నుండి నిమోటుజుమాబ్ వాడితే అది 3.69 సంవత్సరాలకు మెరుగుపడింది. అంతేకాకుండా, నిమోటుజుమాబ్ యొక్క భద్రత ను వెల్లడిస్తూ , తరువాత కాలం లో ప్రతికూల సంఘటనల పరంగా గణనీయమైన పెరుగుదల లేదని అధ్యయనం కనుగొంది.

ముంబైలోని టాటా మెమోరియల్ హాస్పిటల్లోని మెడికల్ ఆంకాలజీ విభాగం, ప్రొఫెసర్ మరియు హెడ్ డాక్టర్ కుమార్ ప్రభాష్ మాట్లాడుతూ, ఈ అధ్యయనం యొక్క ఫలితాలు తల మరియు మెడ క్యాన్సర్ ఉన్న రోగులకు ఆశాజనకంగా ఉన్నాయి. ఇప్పటికే ఉన్న థెరపీ నియమావళికి నిమోటుజుమాబ్ని జోడించడం ద్వారా, రోగి జీవితకాలంలో గణనీయమైన పెరుగుదలను మేము గమనించాము... అని అన్నారు.

# నా కూతురికి ప్రాణ బిక్ష పెట్టరూ?

**- దాతల సహాయార్ధం ఓ తల్లి వేడుకోలు**

హైదరాబాద్ : అది పెద్ద కష్టం, కాదు కాదు అతిపెద్ద కష్టం, ఆ తల్లిదండ్రులను ఊపిరి తీసుకోనివ్వనంత కష్టం. ఎందుకంటే, అంతా సవ్యంగా ఉంటేనే జీవితం, ఏదైనా తేడా వస్తే అది ఇంక మాటల్లో వర్ణించలేం. ఆ జీవితం నరకప్రాయమే. ఈ తల్లిదండ్రులకు పదేళ్ల పాప ఉంది. ఆ పాప పేరు హితైషి. ఈమెకు వెన్నెముక కండరాల క్షీణత టైప్ 1 అనే పిల్లలను ప్రభావితం చేసే తీవ్రమైన జన్యుపరమైన పరిస్థితి ఉంది. జన్యువులోని సమస్య వల్ల ఈ పరిస్థితి ఏర్పడుతుంది. ఈ జన్యువు కండరాలను నియంత్రించే నరాల కణాలైన మోటారు న్యూరాన్ల మనుగడకు అవసరమైన ప్రోటీన్ను తయారు చేయడంలో సహాయపడుతుంది. ఈ ప్రోటీన్ తగినంత లేకుండా, మోటారు న్యూరాన్లు చనిపోతాయి. దీంతో కండరాలు బలహీనమవుతాయి. వృథా అవుతాయి.

ఈ పరిస్థితికి జోల్జెన్స్మాతో చికిత్స చేయవచ్చు. దీనికి రూ. 17.5 కోట్లు ఖర్చవుతుంది. ఇంత డబ్బును సమకూర్చడం ఆ కుటుంబానికి తలకు మించిన భారంగా మారింది. వీళ్లది మధ్యతరగతి కుటుంబం. తమ దగ్గర ఉన్న డబ్బులను ఇప్పటి వరకు ఆసుపత్రులకు తిప్పడానికి, మందులకు ఖర్చు చేసేశారు. ఇప్పుడు చేతిలో చిల్లి గవ్వ కూడా లేదు. ఆర్థికంగా ఇబ్బందులున్నా కూతురిని కాపాడేందుకు అన్ని విధాలా ప్రయత్నాలు చేస్తున్నారు. ఈ క్రమంలో ఆ కుటుంబం ఆమె ప్రాణాలను రక్షించే నిమిత్తం ఇంపాక్ట్ గురు ద్వారా సహాయం కోరుతుంది.

'హితైషి పుట్టినప్పుడు చాలా సంతోషించాను. నర్సు బిడ్డను నాకు అప్పగించినప్పుడు నా ఆనందానికి అవధులు లేవు. నా బిడ్డే నా ప్రపంచం అనిపించింది. అయితే, ఆ ఆనందం స్వల్పకాలికమేనని తర్వాత తెలిసింది. నా కూతురు వెన్నెముక కండరాల క్షీణత టైప్-1తో బాధపడుతుందని తెలిసిన రోజు నా గుండె పగిలిపోయింది. ఆమె కాళ్ళు కదపడానికి పడుతున్న కష్టాన్ని చూస్తే బాధేస్తుంది' అని తల్లి గాయత్రి కన్నీటిపర్యంతమైంది. దాతలు ముందుకు వచ్చి నా కూతురుకు ప్రాణ బిక్ష పెట్టాలని వేడుకుంటుంది.



బ్యాంక్ పేరు: ఆర్ఎల్బి బ్యాంక్
- ఖాతా సంఖ్య : 2223330038835175
- ఖాతా పేరు: హితైషి
- ఐఎఫ్సి కోడ్: RATN0VAAPIS

## 2న డిస్నీ+ హాట్స్టార్లో కింగ్డమ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్




వెస్ బాల్ ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్ గ్లోబల్ ఎపిక్ ఫ్రాంచైజీకి కింగ్డమ్ ఆఫ్ ది ప్లానెట్ ఆఫ్ ది ఏప్స్తో కొత్త జీవితాన్ని అందించాడు. ఇది సీజర్ పాలన అనంతరం అనేక తరాల తర్వాత జరిగిన కథ. ఈ యుగంలో, కోతులు సామరస్యపూర్వకంగా జీవిస్తున్న ఆధిపత్య జాతులు. అయితే మానవులు నీడలో నివసించే స్థితికి చేరుకుంటారు. ఒక కొత్త నిరంకుశ కోతి నాయకుడు తన సామ్రాజ్యాన్ని నిర్మించినప్పుడు, ఒక యువ కోతి భయంకరమైన ప్రయాణాన్ని ప్రారంభించింది. గతం గురించి తనకు తెలిసిన ప్రతిదాన్నీ ప్రశ్నిస్తుంది. కోతుల మరియు మానవుల కోసం భవిష్యత్తును నిర్వచించే ఎంపికలను చేస్తుంది. ఆగస్టు 2న డిస్నీ+ హాట్స్టార్లో ఇది ప్రసారం కానుంది. అద్భుతమైన ఫ్రాంచైజీలోని ఈసారి వీక్షకులను ఉత్తేజపరిచే, ఆకట్టుకునే ఎపిక్ గాథను కొనసాగిస్తుంది. ఈ సినిమా ఇంగ్లీష్, హిందీ, తమిళం, తెలుగు భాషల్లో ప్రసారం అవుతుంది.

నోవా అనే యువ కోతి పాత్రను పోషించిన ఓవెన్ టీగ్, నోవా పాత్ర, అతను నివసించే ప్రదేశం గురించి లోతుగా పరిశోధించిన కొన్ని అభిప్రాయాలను పంచుకుంటూ, ట్రైబల్ అనేది సరైన పదం అని నేను అనుకుంటున్నాను. ఇది ఖచ్చితంగా అభివృద్ధి చెందలేదు. వారు అకస్మాత్తుగా మాట్లాడటం నేర్చుకున్న కోతుల లాంటి వారు కాదు. కానీ అది అతను భాగమైన లోతైన ఆచార సంస్కృతి. సినిమాలోని పెద్ద ఇతివృత్తాలలో ఒకటి. నా పతనంలో, మతం- మనం ఆరాధించే పరంగా మరియు వివిధ సమూహాలుగా మనం దేనికి ప్రాముఖ్యతనిస్తాము? నోవా ప్రపంచానికి ఒక పవిత్రత ఉంది. ఇది కూడా ఒక రకమైన ఐసోలేషనిస్ట్. చాలా జ్ఞానం లేదు, కానీ తెలిసినది తరతరాలుగా పంపబడుతుంది మరియు చాలా దగ్గరగా ఉంచబడుతుంది అని పేర్కొన్నారు.


చిత్రంలో నోవా పెంపుడు జంతువుగా ఉన్న గోల్డెన్ ఈగల్ గురించి అతను మట్లాడుతూ, నేను బంగారు డేగతో పని చేయలేదు. ఎందుకంటే మీకు బంగారు డేగ ఎక్కడ దొరుకుతుందో నాకు తెలియదు! కానీ నేను ఒక విధమైన గద్దతో పని చేసాను; దాని ఖచ్చితమైన జాతి ఏమిటో నేను మర్చిపోయాను. కానీ మేము తోకలేని కోతి (ఏప్)తో పాఠశాల నిర్వహిస్తున్నప్పుడు, హే, బహుశా మనం దాని అనుభూతిని పొందేందుకు కొన్ని పక్షులతో కలిసి పని చేయాలి అని అనుకున్నాము. కనుక, మేము ఈ గద్ద తన పక్షిని తీసుకువచ్చిన రోజును చూశాము. మేము దానిని మా చేతిలో ఉంచుకున్నాము. టేకాఫ్ చేసి, దానిని రక్షించే పని చేశాము. ఇది అపురూపమైనది. ఒక ఫాల్కనర్ మరియు అతని పక్షి మధ్య భావోద్వేగ బంధం నిజంగా తీవ్రమైనది. దాన్ని సినిమాలో చూపించాము. ఇది చాలా బాగుంటుంది అని వివరించారు.

## మరోమారు ప్రత్యేకతను చాటిన యెజ్డీ



పూణే - యెజ్డీ అడ్వెంచర్ను విడుదల చేసినట్లు జావా యెజ్డీ మోటర్సైకిల్స్ వెల్లడించింది. మరింత సాహసోపేతమైన ప్రయోజనాల కోసం అభివృద్ధి చేసి తీర్చిదిద్దిన కొత్త యెజ్డీ అడ్వెంచర్ ధరలు రూ. 2,09,900 (ఎక్స్-షోరూమ్ ఢిల్లీ) నుండి ప్రారంభమవుతాయి. మోటర్సైకిల్ గురించి జావా యెజ్డీ మోటార్సైకిల్స్ సీఈఓ , ఆశిష్ సింగ్ జోషి మాట్లాడుతూ, యెజ్డీ అడ్వెంచర్ ఎల్లప్పుడూ సంపూర్ణ సమతుల్యతను కలిగి ఉంటుంది, ఎలాంటి భూభాగాన్ని అయినా జయించటానికి పుట్టింది. ఇప్పుడు, మేము ఆ సమతుల్యతను పునర్నిర్వచించాము. మేము కొత్త ఆల్ఫా2 లిక్విడ్-కూల్డ్ ఇంజన్ ను అమర్చి , 6 స్పీ గేర్ బాక్స్ ను ఉంచుతూనే , స్విచ్ చేయగల ఏబీఎస్ మోడ్ వంటి కీలకమైన ఫీచర్లను జోడించాము. కానీ ఇక్కడ పూర్తిగా మార్పు తీసుకురావాలనుకుంటున్నాము : మేము బోల్డ్ డిజైన్, అధునాతన ఫీచర్లు మరియు సాటిలేని పనితీరును సృష్టించాము. మేము ఇప్పుడు ధరతో కూడా ఈ విభాగం లో వైవిధ్యత సృష్టించాలనుకున్నాము . కాబట్టి ఇప్పుడు, ఇది కేవలం అప్గ్రేడ్ కాదు - ఇది ఒక విభాగపు విప్లవం. కొత్త యెజ్డీ అడ్వెంచర్ సీరియస్ అడ్వెంచర్ రైడర్లకు అత్యుత్తమ ఎంపికగా ఆధిపత్యం చెలాయిస్తుందని నేను ఖచ్చితంగా భావిస్తున్నాను. ఇది కేవలం మోటార్ సైకిల్ కాదు; ఇది దాని శ్రేణిలో కొత్త బెంచ్మార్క్ అని అన్నారు.

## ఢాకాకు సేవలను విస్తరించిన ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్




ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ ఢాకాకు తమ కార్యకలాపాల విస్తరించినట్లు వెల్లడించింది. సెప్టెంబర్ 3, 2024 నుండి, ఎయిర్లైన్ సంస్థ ఢాకాను కోల్కతా మరియు చెన్నైలతో కలపనుంది. ఇండియా మరియు బంగ్లాదేశ్ మధ్య కనెక్టివిటీని మెరుగుపరచడంతో పాటుగా ఆర్థిక వృద్ధిని సైతం పెంపొందిస్తూ ప్రతి నగరానికి ఆరు చొప్పున వీక్లీ విమానాలను నడుపనుంది. ఢాకాకు బయలుదేరే ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ విమానాలలో బుకింగ్ కోసం ఎయిర్ లైన్ యొక్క అవార్డు గెలుచుకున్న వెబ్ సైట్ ఎయిర్ఇండియాఎక్స్ప్రెస్.కామ్, మొబైల్ యాప్ మరియు ఇతర ప్రధాన బుకింగ్ ఛానెల్లలో బుకింగ్ లు తెరువబడ్డాయి. ఈ మార్గాలలో ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ లైట్ ధరలు ఎయిర్లైన్స్ వెబ్ సైట్ లో లభ్యమవుతున్నాయి. ఈ పరిచయ చార్జీలు : కోల్కతా-ఢాకా రూ. 3443, ఢాకా-కోల్కతా రూ. 4609, చెన్నై-ఢాకా రూ. 4796, మరియు ఢాకా-చెన్నై రూ. 7223.


ఈ ప్రారంభం గురించి ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ మేనేజింగ్ డైరెక్టర్ అలోక్ సింగ్ మాట్లాడుతూ, కోల్కతా మరియు చెన్నై నుండి ఢాకాకు డైరెక్ట్ విమానాలను పరిచటం చేయటంతో, ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ భారత ఉపఖండం అంతటా కనెక్టివిటీని మెరుగుపరుస్తుంది. ఈ కొత్త మార్గాలు భారతీయ ఆతిథ్యం యొక్క ఆత్మీయత తో మరింత సౌకర్యవంతమైన ప్రయాణ అనుభవాలను అందించడానికి ఒక ముఖ్యమైన ముందడుగుగా నిలవటం తో పాటుగా ప్రాంతీయ సంబంధాలను మరింతగా బలోపేతం చేయనున్నాయి మరియు ఉపఖండం లోపల మరిన్ని అవకాశాలను తెరువనున్నాయి. వాణిజ్యం మరియు పర్యాటకం మాత్రమే కాకుండా , ఈ విమానాలు బంగ్లాదేశ్ నుండి చెన్నై , కోల్కతాలో స్పెషాలిటీ హాస్పిటల్స్ లో వైద్య చికిత్సల కోసం వచ్చే వారికి కూడా సహాయపడతాయి. ఈ సర్వీస్ లు గల్ఫ్ ప్రాంతానికి , అలాగే ఎయిర్ ఇండియా సుదూర అంతర్జాతీయ విమానాలకు కూడా ఎయిర్ ఇండియా ఎక్స్ప్రెస్ విమానాలకు కనెక్షన్ను అందిస్తాయి అని అన్నారు.

## నోయిడా ఫ్యాక్టరీకి వచ్చిన శాంసంగ్ వైస్ ఛైర్మన్



గురుగ్రామ్ ... శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ వైస్ ఛైర్మన్, సీఈఓ మరియు హెడ్ - డివైస్ ఎక్స్పీరియన్స్ జోంగ్-హీ హాన్ ప్రస్తుతం భారతదేశంలో పర్యటనలో ఉన్నట్లు శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ కో. లిమిటెడ్ ప్రకటించింది. ఈ పర్యటన దక్షిణ కొరియా దిగ్గజ సంస్థ కోసం భారతదేశం యొక్క పెరుగుతున్న ప్రాముఖ్యతను సూచిస్తుంది. శాంసంగ్ స్మార్ట్ఫోన్లు, టాబ్లెట్లు మరియు రిఫ్రిజిరేటర్లను తయారు చేస్తోన్న కంపెనీ నోయిడా ఫ్యాక్టరీని సోమవారం హాన్ సందర్శించారు. ప్రపంచవ్యాప్తంగా అతిపెద్ద మరియు వేగంగా అభివృద్ధి చెందుతున్న మార్కెట్లలో భారతదేశం ఒకటి మరియు శాంసంగ్ కు భారీ అవకాశాన్ని అందిస్తుంది అని హాన్ అన్నారు. భారతదేశంలో పెట్టుబడి పెట్టిన మొదటి కంపెనీలలో మేము కూడా ఉన్నాము . నోయిడా ఫ్యాక్టరీ మా అతిపెద్ద సదుపాయాలలో ఒకటిగా ఉద్భవించినందుకు నేను సంతోషిస్తున్నాను, ఇది భారతదేశానికి మాత్రమే కాకుండా ప్రపంచానికి ఉత్పత్తి చేస్తుంది అని అన్నారు. శాంసంగ్ తమ అందరికీ ఏఐ విజన్ను ఆవిష్కరించింది - ఇది ఈ సంవత్సరం ప్రారంభంలో, బహిరంగ సహకారం ద్వారా కృత్రిమ మేధస్సు మరియు హైపర్-కనెక్టివిటీని తీసుకురావడం ద్వారా వినియోగదారుల జీవితాలను మెరుగుపరచడం లక్ష్యంగా పెట్టుకుంది. కొత్త ఉత్పత్తులు మరియు సేవల అభివృద్ధిలో భారతదేశానికి చెందిన ఆర్ డి బృందాలు అందిస్తున్న తోడ్పాటును కూడా హాన్ ప్రశంసించారు.భారతదేశంలో టెక్-అవగాహన ఉన్న యువ వినియోగదారుల సంఖ్య ఎక్కువగా ఉంది, ఇది ఆవిష్కరణలు చేయడానికి మాకు స్ఫూర్తినిస్తుంది అని హాన్ జోడించారు. ఏఐ అభివృద్ధిలో ముఖ్యమైన పాత్ర పోషిస్తున్న చాలా మంది యువ, ఔత్సాహిక ఇంజనీర్లు భారతదేశంలోని మా ఆర్ డి కేంద్రాలలో పనిచేస్తున్నందుకు నేను గర్విస్తున్నాను అని అన్నారు

## ద టీల్ క్లబ్ను విడుదల చేసిన హన్స్గ్రోహె ఇండియా




హైదరాబాదులోని విలాసవంతమైన ఐటిసి కోహినూర్ వద్ద, బాత్రూం చోటులో మినిమలిజం, వ్యక్తిగతీకరణ, వినూత్న డిజైన్ మరియు నాణ్యతను అభినందించే వాస్తుశిల్పులు, ఇంటీరియర్ డిజైనర్స్ మరియు సౌందర్య స్పృహ కలిగిన వ్యక్తుల కొరకు రూపొందించబడిన ది టీల్ క్లబ్ ను హన్స్గ్రోహె ఇండియా ప్రకటించింది.ఆవిష్కరణ, సుస్థిరత మరియు బాత్రూం అందము మరియు పనితీరు యొక్క భవిష్యత్తును అన్వేషించడాన్ని వేడుకచేసుకునే ఆలోచన ఉన్నవారిని ఒకచోట కలుపుట దీని ఉద్దేశము. ది టీల్ క్లబ్ తన థీమ్, ప్రశాంతత, శాంతము మరియు స్పష్టతలకు ప్రతీక అయిన టీల్ అనే రంగు చుట్టూ తిరిగేలా రూపొందించబడింది మరియు డిజైన్ ఔత్సాహికుల కొరకు ఒక ప్రేరణగా పనిచేస్తుంది. ఈ థీమ్ సుస్థిరత మరియు స్మార్ట్ ఇంటిగ్రేటెడ్ బాత్రూం పరిష్కారాల పట్ల హన్స్గ్రోహె యొక్క అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. టీల్ క్లబ్ ద్వారా, హన్స్గ్రోహె ఇండియా భిన్నమైన దృక్కోణములు మరియు నైపుణ్యాలపై దృష్టి కేంద్రీకరిస్తుంది, తద్వారా హాజరైన వారికి ఇటీవలి బాత్రూం డిజైన్ల గురించిన అంతర్దృష్టులను అందిస్తూ, సుస్థిరత, నీటి సామర్థ్యం మరియు పర్యావరణానుకూల ప్రీమియం వస్తువుల వినియోగము గురించి ప్రాధాన్యీకరిస్తుంది.

ఈ సందర్భంగా గౌరవ్ మల్హోత్రా, ఎండి, హన్స్గ్రోహె ఇండియా మాట్లాడుతూ,, ఏకం కావటానికి, అంతర్దృష్టులను పంచుకోవటానికి మరియు బాత్రూం పోకడలు మరియు సౌందర్యము యొక్క భవిష్యత్తును ఆవిష్కరించుట కొరకు హైదరాబాదు యొక్క డిజైన్ కమ్యూనిటీతో కనెక్ట్ కావటానికి హన్స్గ్రోహె కొరకు ది టీల్ క్లబ్ ఒక గొప్ప అవకాశం. తోడ్పాటు పెంచడం మరియు పర్యావరణానుకూల డిజైన్లపై ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా, మేము ఒక సుస్థిరమైన భవిష్యత్తు వైపు పరిశ్రమను నడిపించడం మా లక్ష్యం. ది టీల్ క్లబ్ కేవలం ఒక వేడుక మాత్రమే కాదు, అది మా వినియోగదారులకు పర్యావరణ స్పృహ అంశముతో ఆధునిక బాత్రూం డిజైన్ సంస్కృతిని అందించడము పట్ల ఒక నిబద్ధత. అని అన్నారు.

# ప్రకృతి ప్రకోపానికి వయనాడ్ విలవిల

వయనాడ్: కేరళ లోని వయనాడ్ ప్రకృ‌ుతి ప్రకోపానికి అల్లాడుతోంది. కొండచరియలు విరిగిపడడంతో వందలాది మంది ప్రాణాలు కోల్పోగా.. చాలామంది ఆచూకీ కూడా దొరకడంలేదు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయి. ఇప్పటివరకు 144 మృ‌ుతదేహాలను వెలికితీయగా.. 191 మంది ఆచూకీ గుర్తించలేదు. 5,500 మందిని రక్షించినట్లు సీఎం పినరయి విజయన్ వెల్లడించారు. 8 వేల మందికి పైగా బాధితులను 82 శిబిరాలకు తరలించినట్లు తెలిపారు. ఈ విపత్తు గురించి కొన్ని రోజుల ముందే హెచ్చరించామని కేంద్రమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలపై కేరళ ముఖ్యమంత్రి పినరయి విజయన్ స్పందించారు. తమకు ఎలాంటి అలర్టు జారీ చేయలేదంటూ షా వ్యాఖ్యలను ఖండించారు. ఒకరిపై ఒకరు నిందలు వేసుకునేందుకు ఇది సమయం కాదు. ప్రజలు కష్టాల్లో ఉన్నారు. సమస్యను పరిష్కరించడంపై దృ‌ుష్టి పెట్టమని విజయన్ పేర్కొన్నారు. కొండచరియలు విరిగిపడిన ప్రాంతాల నుంచి ప్రజలను రక్షించేందుకు సహాయక బృ‌ుందం తాత్కాలిక వంతెనలను ఉపయోగిస్తోంది. రోడ్డు మార్గాలు ధ్వంసమై రాకపోకలకు వీలులేని ప్రాంతాల నుంచి వీటిద్వారా ప్రజలను తరలిస్తున్నారు. రెండో ప్రపంచ యుద్ధం సమయంలో ఉపయోగించిన పోర్టబుల్ వంతెన నిర్మాణానికి కావాల్సిన పరికరాలను ఢిల్లీ, బెంగళూరు నుంచి తెప్పించారు. ఆర్మీ బృ‌ుందం బ్రిడ్జ నిర్మాణం చేపట్టిందని కేరళ మంత్రి కె. రాజన్ స్థానిక మీడియాకు వెల్లడించారు. సహాయక చర్యలకు ఇవి ఎంతో కీలకమన్నారు. ప్రజల్ని తరలించేందుకు పోర్టబుల్ బ్రిడ్జను వాడిన దృ‌ుశ్యాలను ఆర్మీ షేర్ చేసింది.

బెలీ బ్రిడ్జంటే..? : రెండో ప్రపంచయుద్ధం సమయంలో బ్రిటిషర్లు ఈ బెలీ బ్రిడ్జ్ ( )లను అభివృ‌ుద్ధి చేశారు. వీటిలో ఉపయోగించే పరికరాలను ఒక ప్రాంతం నుంచి మరొక ప్రాంతానికి సులభంగా సరఫరా చేయొచ్చు. వాటిని అసెంబుల్ చేయడానికి ప్రత్యేక టూల్స్ అవసరం ఉండదు. ప్రకృ‌ుతి విపత్తు సమయంలో తాత్కాలిక నడకమార్గాలుగా ఉపయోగిస్తున్నారు. బ్రిటిష్ వార్ ఆఫీస్లోని సివిల్ సర్వెంట్ డొనాల్డ్ బెలీ పేరుమీదుగా వాటిని అలా పిలుస్తున్నారు.



# రాజ్యసభలో ఖర్గే భావోద్వేగం

- తన రాజకీయ జీవితంపై చేసిన కామెంట్లను వ్యతిరేకించిన మల్లికార్జున ఖర్గే
- రికార్డుల నుంచి తొలగించాలని సభాపతికి వినతి
- కుటుంబంలో మొదటితరం నాయకుడిని
- యువకుడిగా ఉన్నప్పుడే రాజకీయ జీవితం ప్రారంభించా : ఖర్గే



ఢిల్లీ: కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బుధవారం రాజ్యసభలో భావోద్వేగానికి గురయ్యారు. బీజేపీ ఎంపీ ఘనశ్యామ్ తివారీ సభలో మంగళవారం తన రాజకీయ జీవితం గురించి చేసిన వ్యాఖ్యలను ఆయన వ్యతిరేకించారు. ఘనశ్యామ్ తివారీ మంగళవారం మాట్లాడుతూ.. ఖర్గే కుటుంబం మొత్తం రాజకీయాల్లోనే ఉందని అన్నారని, ఆ వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని సభాపతిని కోరారు. తమ కుటుంబంలో తానే మొదటితరం రాజకీయ నాయకుడినని, యువకుడిగా ఉన్నప్పుడే కాంగ్రెస్లో చేరడంతో తన రాజకీయ జీవితం ప్రారంభమయ్యిందని అన్నారు. తాను చేపట్టిన వివిధ పదవుల గురించి వివరించారు.కాగా, తివారీ చేసిన ప్రసంగంలో ఖర్గేను తప్పుపట్టేవిధంగా వ్యాఖ్యలు చేసినట్లు తనకు అనిపించలేదని ఛైర్మన్ జగదీప్ ధన్ఖడ్ అన్నారు. రికార్డులను సూక్ష్మంగా పరిశీలించి, అటువంటి వ్యాఖ్యలు ఉంటే వాటిని రికార్డుల నుంచి తొలగిస్తామని ఛైర్మన్ హామీ ఇచ్చారు.

# మోడీపై కాంగ్రెస్ ప్రివిలేజ్ మోషన్

- అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలను సమర్థించినందుకు..
- ప్రివిలేజ్ మోషన్ ప్రవేశపెట్టిన కాంగ్రెస్ ఎంపీ చరణ్జిత్ సింగ్ చన్నీ
- అనురాగ్ కామెంట్లను రికార్డుల నుంచి తొలగించిన సభాపతి
- సభాపతి తొలగిస్తే.. సోషల్ మీడియాలో పోస్ట్ చేశారంటూ ఆగ్రహం



ఢిల్లీ: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీపై భాజపా ఎంపీ అనురాగ్ ఠాకూర్ చేసిన వ్యాఖ్యలు మంగళవారం సభలో తీవ్ర దుమారం రేపాయి. కాగా అతడి మాటలను ప్రధాని నరేంద్ర మోడీ ప్రశంసించారు. దీంతో కాంగ్రెస్ ఎంపీ చరణ్జిత్ సింగ్ చన్నీ ప్రధానిపై ప్రివిలేజ్ మోషన్ను ప్రవేశపెట్టారు. మంగళవారం సభలో కులగణనపై రాహుల్ మాట్లాడుతుండగా అనురాగ్ ఠాకూర్ అభ్యంతరం వ్యక్తం చేశాడు. అనంతరం అనురాగ్ చేసిన వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లుగా సభాధ్యక్ష స్థానంలో ఉన్న జగదాంబికా పాల్ ప్రకటించారు. కాగా అనురాగ్ ఠాకూర్ ప్రసంగానికి ప్రధాని మోదీ కితాబునిచ్చారు. తప్పనిసరిగా వినాల్సిన ప్రసంగం అంటూ సామాజిక మాధ్యమం ఎక్స్లో పోస్ట్ చేశారు. ఇండియా కూటమి మురికి రాజకీయాలను బహిర్గతం చేస్తూ, వాస్తవాలను, హాస్యాన్ని కలగలిపి అనురాగ్ మాట్లాడారని ప్రధాని మోదీ పేర్కొన్నారు. చరణ్జిత్ లోక్సభ సెక్రటరీ జనరల్కు చేసిన ఫిర్యాదులో, లోక్సభలో భాజపా ఎంపీ చేసిన వ్యాఖ్యలను అభ్యంతరకరంగా గుర్తించి సభాపతి తొలగిస్తే ప్రధాని ఆ ప్రసంగాన్ని సోషల్ మీడియాలో పోస్ట్ చేశారని పేర్కొన్నారు.

# గవర్నర్గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం

- కార్యక్రమంలో పాల్గొన్న సీఎం, మంత్రులు, ఎమ్మెల్యేలు
- త్రిపుర రాజకుటుంబం నుంచి వచ్చిన జిష్ణుదేవ్ వర్మ
- 2018 నుంచి 2023 వరకు త్రిపుర మాజీ సీఎంగా ఉన్నవర్మ
- 1990లో బీజేపీలో చేరి తనదైన ముద్ర వేసిన జిష్ణుదేవ్



హైదరాబాద్: తెలంగాణ నూతన గవర్నర్గా జిష్ణుదేవ్ వర్మ ప్రమాణం చేశారు. హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ అరాధే.. ఆయనతో ప్రమాణం చేయించారు. రాజ్భవన్లో జరిగిన గవర్నర్ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో ముఖ్యమంత్రి రేవంతడ్డి, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలు, సీఎస్ శాంతి కుమారి తదితరులు హాజరయ్యారు.

1957 ఆగస్టు 15న జన్మించిన జిష్ణుదేవ్ వర్మ.. త్రివుర రెండో ఉప ముఖ్యమంత్రిగా 2018 నుంచి 2023 వరకు పని చేశారు. బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడిగానూ సేవలందించారు. ఆయన త్రివుర రాజ కుటుంబానికి చెందిన వ్యక్తి. రామ జన్మభూమి ఉద్యమ సమయంలో 1990లో బీజేపీలో చేరారు. తెలంగాణ బీజేపీ నేత ఇంద్రసేనారెడ్డి త్రివుర గవర్నర్గా నియమితులుకాగా, ఆ రాష్ట్రానికి చెందిన నాయకుడు తెలంగాణ గవర్నర్గా రావడం విశేషం.

# తెలంగాణలో రైతు రుణమాఫీ



## రాహుల్ గాంధీ హర్షం

తెలంగాణ బ్యూరోప్రతినిధి: తెలంగాణలో ప్రస్తుతం రైతు రుణాల మాఫీ పండుగ కొనసాగుతోంది. ఈ నేపథ్యంలో కాంగ్రెస్ అగ్రనాయకుడు రాహుల్ గాంధీ స్పందించారు. తెలంగాణలో రైతుల పంట రుణాలను మాఫీ చేయడంపై హర్షం వ్యక్తం చేశారు రాహుల్ గాంధీ. ఈ మేరకు ఎక్స్ వేదికగా పోస్ట్ చేశారు. తెలంగాణలో మరో ఎన్నికల హామీని నెరవేర్చామని పోస్ట్ చేశారు రాహుల్. తెలంగాణలో రైతులకు మళ్లీ శుభాకాంక్షలు. మన ఎన్నికల హామీ ప్రకారం.. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రుణ మాఫీ రెండవ విడతను విడుదల చేసింది. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం.. రాష్ట్రంలోని 6.4 లక్షల రైతు కుటుంబాలకు రూ. 1.5 లక్షల వరకు రుణాన్ని మాఫీ చేసి వారిని ఆదుకుంది. ఒక వైవు బీజేపీ దేశవ్యాప్తంగా రైతులను అప్పుల ఊబిలో కూరుకునేలా చేయడమే కాకుండా ఎంఎస్పీకి చట్టబద్ధత కూడా కల్పించడం లేదు. అందుకు భిన్నంగా కాంగ్రెస్ ప్రతి సందర్భంలోనూ రైతు కుటుంబాలకు సహాయం అందించడానికి కృ‌ుషి చేస్తుంది. ఇండియా కూటమి భారత దేశ రైతులకు ఎమ్మెస్పీ పైన చట్టపరమైన హామీ ఇచ్చి, రుణ విముక్తులను చేస్తుంది. అని ఎక్స్లో పేర్కొన్నారు రాహుల్ గాంధీ.

# ఎంసీడీ నుంచి ఎవరైనా జైలుకు వెళ్లారా?

- మున్సిపల్ అధికారులపై ఢిల్లీ హైకోర్టు ఆగ్రహం
- జూనియర్ అధికారులను అయితే తొలగించారు
- పర్యవేక్షించాల్సిన సీనియర్ అధికారుల సంగతేంటి?
- చర్యలు తీసుకోకపోవడాన్ని తప్పు పట్టిన కోర్టు






ఢిల్లీ: బేస్మెంట్లోకి వరద నీరు చేరడంతో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు మృ‌ుతి చెందిన ఘటనలో మున్సిపల్ అధికారుల తీరుపై దిల్లీ హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తంచేసింది. ఇప్పటివరకు మున్సిపల్ కార్పొరేషన్కు చెందిన అధికారులపై చర్యలు తీసుకోకపోవడాన్ని తీవ్రంగా తప్పుపట్టింది. ఉచితాలకు ప్రాధాన్యం ఇస్తే ఇలాంటి పరిణామాలే ఎదుర్కోవాల్సి ఉంటుందని అభిప్రాయపడింది.విద్యార్థుల మరణాలపై విచారణకు ఉన్నతస్థాయి కమిటీని ఏర్పాటుచేయాలంటూ దాఖలైన పిటిషన్ను న్యాయస్థానం తాజాగా విచారించింది. ఈనేపథ్యంలో అధికారుల తీరును తప్పుబట్టింది. ఉచితాలను ప్రోత్సహిస్తూ.. పన్నులు వసూలుచేయకుండా బహుళ అంతస్తుల నిర్మాణాలకు అనుమతించి డ్రైనేజీ వ్యవస్థను నిర్లక్ష్యం చేస్తే ఇలాంటి అనర్థాలకు దారితీస్తుందని తాత్కాలిక ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ మన్మోహన్ నేతృ‌ుత్వంలోని ధర్మాసనం పేర్కొంది. బాటసారులపై పోలీసుల చర్యలు ఉంటాయి. కానీ, ఎంసీడీ (మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ దిల్లీ) అధికారులపై లేవంటూ విమర్శించింది. పట్టణ నిర్వహణ ప్రణాళికపై అధికారులను ప్రశ్నించింది.మీరు ఈ కేసులో జూనియర్ అధికారులను అయితే తొలగించారు. కానీ, పర్యవేక్షించాల్సిన సీనియర్ అధికారుల సంగతేంటి? ఎంసీడీ నుంచి ఎవరైనా జైలుకు వెళ్లారా? అని కోర్టు ప్రశ్నించింది. కోచింగ్ సెంటర్లో సంభవించిన ఈ మరణాలపై విచారణను కేంద్ర ఏజెన్సీకి బదిలీ చేయాలని సూచనప్రాయంగా పేర్కొంది. దీంతోపాటు రాజేందర్నగర్ ప్రాంతంలో డ్రైనేజీలపై ఉన్న అక్రమ నిర్మాణాలను తొలగించాలని ఉత్తర్వులు జారీ చేసింది. నగర ఎంసీడీ కమిషనర్, డీసీపీ, దర్యాప్తు అధికారి కోర్టులో హాజరుకావాలని ఆదేశించింది. తదుపరి విచారణను శుక్రవారానికి వాయిదా వేసింది.

## వరద ముప్పు నుంచి

# కేరళను ముందే హెచ్చరించాం

- జులై 23నే కేరళకు హెచ్చరికలు జారీ చేశాం
- తాజా పరిస్థితులపై రాజ్యసభలో హోం మంత్రి అమిత్ షా ప్రకటన
- 7రోజుల ముందే హెచ్చరికలు చేసే వ్యవస్థ భారత్లో ఉంది
- ప్రపంచంలో ఇలాంటి టెక్నాలజీ ఉన్న 4 దేశాల్లో భారత్ ఒకటి : అమిత్ షా



ఢిల్లీ: కొండచరియలు విరిగిపడే అవకాశాలు ఉన్నాయన్న విషయంపై కేరళను ముందే హెచ్చరించామని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్షా పేర్కొన్నారు. ఈ ముప్పు గురించి జులై 23నే అప్రమత్తం చేశామన్నారు. కానీ, రాష్ట్ర ప్రభుత్వం మాత్రం పౌరులను సకాలంలో తరలించలేదని చెప్పారు. భారీ వర్షాలు కురవగానే తొమ్మిది ఎన్డీఆర్ఎఫ్ బృ‌ుందాలను ఆ రాష్ట్రానికి పంపించామన్నారు. రాష్ట్రంలో చోటుచేసుకున్న తాజా పరిణామాలపై కేంద్ర హోంశాఖ మంత్రి రాజ్యసభలో ఓ ప్రకటన చేశారు.

ప్రకృ‌ుతి వైపరీత్యాల గురించి ఏడు రోజుల ముందే హెచ్చరికలు చేసే వ్యవస్థ భారత్లో ఉంది. ప్రపంచంలో ఇటువంటి సాంకేతికత ఉన్న నాలుగు దేశాల్లో మనది ఒకటి. ఎన్డీఆర్ఎఫ్ బృ‌ుందాలు అక్కడికి చేరుకున్న వెంటనే అప్రమత్తమై ఉంటే ప్రాణ నష్టం తగ్గి ఉండేది. వయనాడ్ విషాదాన్ని ఎదుర్కొనేందుకు కేరళ ప్రభుత్వంతోపాటు అక్కడి ప్రజలకు నరేంద్ర మోదీ ప్రభుత్వం బాసటగా నిలుస్తుంది అని అమిత్ షా పేర్కొన్నారు.

# సింగరేణిని ప్రైవేటీకరించం : కేంద్రమంత్రి కిషన్ రెడ్డి



ఢిల్లీ: సింగరేణిని ప్రైవేటీకరించే ఆలోచనేదీ కేంద్రప్రభుత్వానికి లేదని పార్లమెంటు వేదికగా కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జీ.కిషన్ రెడ్డి మరోసారి స్పష్టం చేశారు. 24 జూలై నాడు పార్లమెంటు వేదికగా ఓ ప్రశ్నకు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి మౌఖికంగా సమాధానం ఇచ్చారు. సింగరేణిని ప్రైవేటీకరించే ప్రసక్తే లేదని వునరుద్ఘాటించారు. రాష్ట్ర ప్రభుత్వం వాటా 51 శాతం, కేంద్రప్రభుత్వం వాటా 49 శాతం ఉండగా.. కేంద్రం సింగరేణిని ఎలా ప్రైవేటీకరిస్తుందని అన్నారు. ఇదే ప్రశ్నను.. బుధవారం (31 జూలై, 2024) నాడు హైదరాబాద్ ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ అడగగా కేంద్రమంత్రి లిఖితపూర్వక సమాధానం ఇచ్చారు. గనుల కేటాయింపులో పారదర్శకత ఉండేందుకే వేలం ప్రక్రియను చేపడుతున్నామని, ఇందులో ప్రభుత్వాలతో పాటుగా ప్రైవేటు సంస్థలు కూడా పాల్గొంటాయని చెప్పారు.

**ప్రధాని మోదీకి ఎంపీ బాలశౌరి ధన్యవాదాలు..**

కేంద్ర బడ్జెట్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రాధాన్యత ఇచ్చి వివిధ రైల్వే ప్రాజెక్టుల కోసం రూ.9,151 కోట్లు కేటాయించినందుకు ప్రధాని మోదీకి మచిలీపట్నం ఎంపీ బాలశౌరి ధన్యవాదాలు తెలిపారు. నవ్యాంధ్రప్రదేశ్ నిర్మాణానికి కేంద్రం నుంచి నిధులు రావాలని, రాష్ట్ర రాజధాని అమరావతికి రైల్వే అభివృ‌ుద్ధి పనుల నిమిత్తం మరిన్ని నిధులు కావాల్సిన అవసరం ఉందని ఈ సందర్భంగా ఆయన పేర్కొన్నారు. మచిలీపట్నం – నర్సాపురం రైల్వే లైన్ ఏర్పాటు చేయడం అభినందనీయమని, ముఖ్యంగా మచిలీపట్నం – రేపల్లె రైల్వే లైన్ ఏర్పాటు చేయాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ లైన్ను నిర్మిస్తే దివిసీమ ప్రజానీకానికి ఉపయోగకరంగా ఉంటుందని అభిలాష వ్యక్తం చేశారు.

# తెలంగాణ సభలో డిష్యుం డిష్యుం

- చీల్చిచెండాడుతా అన్న కేసీఆర్కు స్ట్రాంగ్ ఆన్సర్ ఇచ్చిన సీఎం..
- ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి అంటూ బీఆర్ఎస్కు సూచన
- మాజీ మంత్రి కేటీఆర్పై సెటైర్లు విసిరిన సీఎం రేవంత్



తెలంగాణ బ్యూరోప్రతినిది: తెలంగాణ అసెంబ్లీలో ద్రవ్యవినిమయ బిల్లుపై వాడీ వేడీ చర్చ జరుగుతోంది. అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు తారాస్థాయికి చేరుకున్నాయి. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్పై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి )సెటైర్లు కురిపించారు. అలాగే రాష్ట్ర బడ్జెట్పై బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ చేసిన వ్యాఖ్యలపైనా సీఎం ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్ బడ్జెట్ అన్ని వర్గాలను మోసం చేసిందని... అందరినీ వెన్నుపోటు పొడిచిందని.. ఈ ప్రభుత్వాన్ని చీల్చిచెండాడుతా అంటూ కేసీఆర్ హెచ్చరించిన విషయం తెలిసిందే. దీనిపై రేవంత్ అసెంబ్లీలో ప్రస్తావించారు. ఎన్నికలైపోయాయి, ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించండి. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే.. బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకుని వచ్చా అంటూ సీఎం సెటైర్ విసిరారు. అలాగే... కేటీఆర్కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్కు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ ఎద్దేవా చేశారు. కేటీఆర్కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్కు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. సూచనల రూపంలో మోసాన్ని ప్రజల మెదళ్లలో కుక్కే ప్రయత్నం కేటీఆర్ చేస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరలు సిరిసిల్ల చేనేత కార్మికులు తయారు చేశారా? సూరత్ నుంచి తెచ్చారా? అని ప్రశ్నించారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారని తెలిపారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే తాము చెల్లించామన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమీషన్ కొట్టేశారని ఆరోపించారు. ఎయిర్ పోర్టుకు ఎంఎంటీఎస్ సౌకర్యం కల్పిస్తామని కేంద్రం చెబితే వద్దని కేసీఆర్, కేటీఆర్ తిరస్కరించారన్నారు. ఎంఎంటీఎస్ను విమానాశ్రయం వరకు వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీనివెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. తామెప్పుడు పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదని... హుస్సేన్సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని అన్నారు. యంగ్ ఇండియా స్కిల్ యునివర్సిటీ రేవు ప్రారంభిస్తామన్నారు. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని... ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామని తెలిపారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్లో అన్ని స్టేడియంలు , ఆట స్థలాలు తాగుబోతులకు అడ్డాలుగా మారుతున్నాయన్నారు. ఒలింపిక్స్లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి ఉందన్నారు. నిఖత్ జరీన్కు ఉద్యోగం ఇస్తామని చెప్పి గత బీఆర్ఎస్ సర్కార్ ఇవ్వలేదని మండిపడ్డారు. మహమ్మద్ సిరాజ్కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామని తెలిపారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. తాము ఫార్మా విలేజ్లు అంటున్నామని తెలిపారు. వేల ఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితమవుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామని చెప్పారు.

**భవిష్యత్ నగరంగా ముచ్చర్ల...**

సికింద్రాబాద్, హైదారాబాద్, సైబరాబాద్లతో పాటు నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తున్నామన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృ‌ుష్టిస్తున్నామని వెల్లడించారు. ముచ్చర్లలో నాలుగవ సిటీ ఏర్పాటు చేస్తామని తెలిపారు. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందన్నారు. మెట్రో సౌకర్యం కూడా కల్పిస్తాం పెట్టుబడులు ఎవరు పెట్టాలన్నా ముచ్చర్లకి రావాలని కోరారు. పది సంవత్సరాల్లో తెచ్చిన ఒక్క పాలసీ ఏమైనా ఉందా? అంటూ ప్రశ్నించారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని సభలో సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు.

# కోచింగ్ సెంటర్ల నియంత్రణకు కొత్త చట్టాలు

- కమిటీని ఏర్పాటుచేస్తామన్న ఢిల్లీ మంత్రి అతిశి
- కమిటీలో అధికారులతోపాటు విద్యార్థులకు భాగస్వామ్యం
- బేస్మెంట్లలో కోచింగ్ సెంటర్లపై కఠిన చర్యలు
- ఇప్పటి వరకు 30 కోచింగ్ సెంటర్లను సీజ్ చేశాం: అతిశి



ఢిల్లీ: ఇటీవల ఢిల్లీలోని ఓ కోచింగ్ సెంటర్ నిర్లక్ష్యం కారణంగా బేస్మెంట్లో వరద నీరు రావడంతో ముగ్గురు సివిల్స్ విద్యార్థులు మృ‌ుతిచెందిన విషయం తెలిసిందే. దీంతో రాష్ట్రంలోని కోచింగ్ సెంటర్ల నియంత్రణకు కొత్త చట్టాలను రూపొందించాలని దిల్లీ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులోభాగంగా ఒక కమిటీని ఏర్పాటుచేయనున్నట్లు రెవెన్యూ శాఖ మంత్రి అతిశి పేర్కొన్నారు. ఈ కమిటీలో అధికారులతో పాటు విద్యార్థులు సైతం భాగస్వాములవుతారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘిస్తూ బేస్మెంట్లను కోచింగ్ సెంటర్లుగా ఉపయోగిస్తున్న వారిపై మున్సిపల్ కార్పొరేషన్ ఆఫ్ దిల్లీ కఠినంగా వ్యవహరిస్తోందన్నారు. రాజేంద్రనగర్, ముఖర్జీనగర్, లక్ష్మీనగర్, ప్రీతి విహార్లోని 30 కోచింగ్ సెంటర్ల బేస్మెంట్లను సీజ్ చేశామన్నారు. మరో 200 కోచింగ్ సెంటర్లకు నోటీసులు జారీ చేసినట్లు ఆమె వెల్లడించారు. రాజేంద్రనగర్ ఘటనలో అధికారులు దోషులుగా తేలితే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. కోచింగ్ సెంటర్ వద్ద సివిల్స్ విద్యార్థులంతా నిరవధిక దీక్షలు ప్రారంభించారు. బాధిత కుటుంబాలకు రూ.5 కోట్లు చొప్పున పరిహారంతో పాటు తమ డిమాండ్లు నెరవేర్చాలని ఆందోళన చేస్తున్నారు. అయితే ఇప్పటివరకు ఈ ఘటనకు కారకులైన ఏడుగురిని పోలీసులు అరెస్టు చేశారు.

# పార్టీలు మారి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేశారు



## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

తెలంగాణ బ్యూరో ప్రతినిధి : పార్టీలు మారి, పరువు తీసి, మొత్తం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి ఇంకా ఆవేదన చెందుతున్నాం బాధపడుతున్నాం అంటే ఎట్లా అధ్యక్ష అని ఎమ్మెల్యే సబిత ఇంద్రారెడ్డిని ఉద్దేశించి డివ్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. ఏ మొహం పెట్టుకొని ఇంకా మాట్లాడుతున్నారు అని ఆగ్రహం వ్యక్తం చేశారు. సబితా ఇంద్రా రెడ్డి గారిని 2004 ముందు కాంగ్రెస్ పార్టీలో చేర్చుకొని ఎమ్మెల్యేగా టికెట్ ఇచ్చారు. ఆ తర్వాత పార్టీ అధికారంలోకి రాగా ఆమెకు మంత్రి పదవిని ఇచ్చారు. 2009లో మళ్లీ టికెట్ ఇచ్చి మంచి పోర్ట్ పోలియోతో మంత్రిగా గౌరవించారు. దశాబ్ద కాలం పాటు అత్యంత ముఖ్యమైన మంత్రి పదవులు వారు అనుభవించారు. 2014లో కూడా వారికి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఇచ్చింది. అదృ‌ుష్టమో దురదృ‌ుష్టమో 2014లో కాంగ్రెస్ పార్టీ అధికారాన్ని కోల్పోయింది. ఆ సమయంలో అఖిల భారత కాంగ్రెస్ కమిటీ పెద్ద హృ‌ుదయంతో నన్ను ప్రతిపక్ష నేతగా నిర్ణయించింది. ఒక దళితుడిని ప్రతిపక్ష నేతగా ఈ రాష్ట్ర చరిత్రలో ఏ పార్టీ చేయలేదు.. మొట్టమొదటిసారి కాంగ్రెస్ పార్టీ చేసి అక్కడ కూర్చోబెట్టింది. దశాబ్ద కాలం మంత్రి పదవులు అనుభవించిన సబితా ఇంద్రా రెడ్డి గారు నా వెనుక ఉండి నన్ను ఎల్ఓపిగా నిలబెట్టాల్సింది పోయి .. అధికారం కోసం పార్టీ మారారు. అప్పుడు నాతో సహా పలువురు నాయకులు వారి ఇంటికి వెళ్లి పోవద్దు అమ్మ అని అడిగాం. మీరు పోతే ఎల్ఓపి హోదా పోతుంది కాంగ్రెస్ పార్టీ పరువు పోతుంది కాంగ్రెస్ పార్టీలో అన్ని పదవులు అనుభవించారు ఇప్పుడు ఎమ్మెల్యేగా ఉన్నారు పార్టీ మీకు ఏం తక్కువ చేసింది కావాలంటే భవిష్యత్తులో ఇంకా చేస్తుంది మీ అబ్బాయికి కాంగ్రెస్ పార్టీ ఎంపీ టికెట్ ఇచ్చింది ఆలోచన చేయండి అని పదే పదే బతిమిలాడితే ఒక్కసారి అయినా ఆలోచన చేశారా.. ఏం ఆలోచన చేశారు నీ అధికారం కోసం మీ స్వార్థం కోసం నాకు ఎల్ఓపి లేకుండా చేయడం కోసం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఇవాళ మీరు ఆందోళన చెందుతున్నారు.

# అప్పులు చెప్పిన వాళ్లు.. ఆస్తులు కూడా చెప్పాల్సిందే...

- బీఆర్ఎస్ పాలనపై విమర్శలు చేసే ముందు.. గత కాంగ్రెస్ పాలనపై మాట్లాడాలి
- ప్రత్యేక తెలంగాణ చీకటితో నిండిపోతదన్న మాజీ సీఎం కిరణ్ కుమార్ రెడ్డి
- ప్రత్యేక రాష్ట్రంలోనే అభివృద్ధి
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజు కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా శాసనసభలో ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఆపై ద్రవ్య వినిమయ బిల్లుపై సభలో చర్చ ప్రారంభమైంది. బీఆర్ఎస్ సభ్యుడు కేటీఆర్ చర్చను మొదలుపెట్టారు. పదేళ్ల క్రితం కిరణ్కుమార్రెడ్డి.. తెలంగాణ చీకట్లతో నిండిపోతుందని చెప్పారని.. తెలంగాణ వారికి పాలించే సత్తా ఉందా?.. అని ఉమ్మడి రాష్ట్రంలో హేళన చేశారని గుర్తుచేశారు.

పదేళ్లలో రాష్ట్ర సంపద పెరిగిందని గతంలో భట్టి విక్రమార్క చెప్పారని.. కానీ అధికారంలోకి వచ్చాక.. మాట మారుస్తున్నారన్నారు. విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తుందన్నారని అన్నారు. ఏపీ – తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారని, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందన్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావని.. ఉన్నవి పోతాయన్నారని తెలిపారు. కానీ ఇప్పుడు టాప్–4 స్టేట్స్లో తెలంగాణ ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులోనే పరస్పర విరుద్ధ అంశాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదు అని ప్రశ్నించారు. ఓట్లకు ముందేమో అభయహస్తం.. ఓట్ల తర్వాత శూన్యహస్తమని విమరశించారు. నిర్మాణాత్మక ప్రతిపక్షంగా బీఆర్ఎస్ పనిచేస్తుందని స్పష్టం చేశారు. మంచి నిర్ణయాలకు బీఆర్ఎస్ ఎప్పుడూ మద్దతు ఇస్తుందన్నారు. స్కిల్ వర్సిటీని తప్పకుండా స్వాగతిస్తామని తెలిపారు. రాష్ట్రం క్యాన్సర్, ఎయిడ్స్ రోగిలా దివాలా తీసిందనడం కరెక్ట్ కాదన్నారు. కరోనాతో ప్రపంచ ఆర్థిక వ్యవస్థ అతలాకుతలమైందన్నారు. కరోనా ముందు తాము కూడా జీతాలు సక్రమంగానే ఇచ్చామని చెప్పారు. రైతుబంధు, పింఛన్లు, కళ్యాణలక్ష్మి ఆగవద్దని అనుకున్నామన్నారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే సాయం ఆపకూడదని నిధులు మళ్లించి ఉండవచ్చని తెలిపారు. కాంగ్రెస్ పాలనలో కాంట్రాక్టు మెడికల్ ఆఫీసర్లకు 10 నెలలుగా జీతాలు లేవని.. బీఆర్ఎస్ పాలనలో అప్పులు.. రెవెన్యూ బిల్లులకు లోబడి ఉన్నామన్నారు. మేం చేసిన నికర అప్పు రూ.3,85,340 కోట్లు మాత్రమే. మేం చేసిన అప్పులు చెప్పినవాళ్లు.. మేం ఇచ్చిన ఆస్తుల గురించి చెప్పాలి. సందప చూస్తేనే అప్పులు ఇస్తారు అని కేటీఆర్ పేర్కొన్నారు.అలాగే.. బడ్జెట్లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్లా ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని కేటీఆర్ వెల్లడించారు

సూర్య
హైదరాబాద్
గురువారం
1 ఆగస్టు 2024





# తెలంగాణకు ఐదురోజులు వర్ష సూచన

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ రాష్ట్రంలో రాగల నాలుగైదు రోజుల్లో తేలికపాటి నుంచి భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ హెచ్చరించింది. పలుచోట్ల ఉరుములు, మెరువులు, ఈదురుగాలులతో కూడిన వర్షాలు నమోదయ్యే అవకాశం ఉందని పేర్కొంది. ఈ మేరకు ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్లు జారీ చేసింది. రాగల మూడురోజుల్లో స్థిరమైన ఉపరితల గాలులు గంటకు 30 నుంచి 40 కిలోమీటర్ల వీచే అవకాశం ఉందని చెప్పింది. బుధవారం నుంచి గురువారం ఉదయం వరకు ఆదిలాబాద్, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, ములుగు, కొత్తగూడెం, ఖమ్మం, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే ఛాన్స్ ఉందని పేర్కొంది. ఇక ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, పెద్దపల్లి, భూపాలపల్లి, కొత్తగూడెం, వరంగల్, హన్మకొండ, జనగాం, వికారాబాద్, సంగారెడ్డి, మహబూబ్నగర్, వనపర్తి జిల్లాల్లో గాలులతో కూడిన వానలు పడే సూచనలున్నాయని తెలిపింది. గురువారం నుంచి శుక్రవారం వరకు పలుచోట్ల మోస్తరు వర్షాలు

### ఈ జిల్లాల్లో భారీ వానలు పడే ఛాన్స్..!

కురిసే సూచనలున్నాయని పేర్కొంది. ఆగస్టు 3న ఆదిలాబాద్, ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, సిరిసిల్ల, భూపాలపల్లి, ములుగు, కొత్తగూడెం, సిద్దిపేట, మెదక్, కామారెడ్డి జిల్లాల్లో అక్కడక్కడ గాలులతో కూడిన వర్షాలు పడే అవకాశం ఉందని చెప్పింది. అలాగే, ఆగస్టు 5న రాష్ట్రవ్యాప్తంగా పలు ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వివరించింది. ఆయా జిల్లాలకు ఎల్లో అలెర్ట్లు జారీ చేసింది.

# బీఆర్ఎస్ సభను తప్పదోవ పట్టిస్తోంది

● బతుకమ్మ చీరల పథకంలో అవినీతే ● సూచన అనే మోసం ముసుగులో ప్రణాళికలను ప్రజలకు చెప్పే ప్రయత్నం
● పదేళ్ల పాలనలో వారు చేసిందేమీ లేదు ● పది నెలలు కాని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలా ● సీఎం రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః సభను తప్పుదోవ పట్టించటానికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్కు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోవడానికి చూస్తున్నారని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. సూచన అనే ముసుగులో మోసం అనే ప్రణాళికను ప్రజల మెదళ్లలో జొప్పిస్తున్నారన్నారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయని.. ప్రజల అనుభవాలు వారికి ఉన్నాయన్నారు. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారన్నారు. పదేళ్ల పాలన చేసిన వారు పది నెలలు పూర్తి చేసుకొని ప్రభుత్వంపై విమర్శలు చేస్తున్నారన్నారు. బతుకమ్మ చీరల పథకంలో అవినీతి జరిగిందన్నారు. నేత కార్మికులకు పని కల్పించామంటూ అబద్ధాలు చెప్పారని కేటీఆర్ అన్నారు. బతుకమ్మ చీరల డబ్బులు బకాయి పెడితే మేం చెల్లించామని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. బతుకమ్మ చీరల కాంట్రాక్ట్ బినామీలకు అప్పగించారని.. సూరత్ నుంచి కిలోల చొప్పున చీరలు తెచ్చి కమీషన్ కొట్టేశారని రేవంత్ ఆరోపించారు. ఎంఎంటీఎస్ను విమానాశ్రయం వరకూ వేస్తామంటే అనుమతి ఎందుకివ్వలేదని ప్రశ్నించారు. దీని వెనుక ఆర్థిక కుట్ర ఏంటో అందరికి తెలియాలన్నారు. మేమెప్పుడు మీలాగా పాతబస్తీని ఇస్తాంబుల్ చేస్తామని చెప్పలేదన్నారు. హుస్సేన్సాగర్ నీళ్లను కొబ్బరినీళ్లలాగా మార్చుతామనలేదని రేవంత్ ఎద్దేవా చేశారు. స్కిల్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నామని.. టూరిజం హబ్ క్రియేట్ చేస్తామంటున్నామని తెలిపారు. ప్రపంచస్థాయి వైద్యం హైదరాబాద్ నగరంలో అందుబాటులోకి వచ్చేలా ప్రయత్నం చేస్తున్నామన్నారు. ఏషియన్ గేమ్స్ నిర్వహించిన హైదరాబాద్లో.. స్టేడియమ్స్ అన్నీ తాగుబోతుల అడ్డాగా మారాయని రేవంత్ పేర్కొన్నారు. ఒలింపిక్స్లో కాంస్యం వస్తేనే వందకోట్ల మంది సంబరపడే పరిస్థితి నెలకొందన్నారు. నిఖత్ జరీన్కు ఉద్యోగం ఇస్తామని చెప్పి మీరు ఇవ్వలేదని రేవంత్ అన్నారు. మహ్మద్ సిరాజ్కు గ్రూప్1 ఉద్యోగం ఇస్తున్నామన్నారు. ఫార్మాసిటీ అని వాళ్లన్నారని.. మేం ఫార్మా విలేజ్లు అంటున్నామన్నారు. వేల ఎకరాల్లో ఫార్మా కంపెనీలు పెడితే ఆ ప్రాంతమంతా కలుషితమవుతుందన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ను వ్యవసాయానికి అనుసంధానం చేసే ప్రయత్నం చేస్తున్నామన్నారు. కేటీఆర్ 100 శాతం ఆర్టిఫీషియల్, సున్నా శాతం ఇంటెలిజెన్స్ అన్నారు. ముచ్చర్లలో గొప్ప నగరం సృష్టిస్తున్నామని రేవంత్ అన్నారు. ముచ్చర్లలో నాలుగో నగరాన్ని నిర్మిస్తున్నామని.. మన భవిష్యత్ నగరంగా ముచ్చర్ల కాబోతుందని.. మెట్రో



సౌకర్యం కూడా కల్పిస్తామని పేర్కొన్నారు. ఎన్నికలైపోయాయని.. ప్రతిపక్షంగా మీ పాత్ర పోషించాలని హితవు పలికారు. కేసీఆర్ చీల్చి చెండాడుతా అంటే బుల్లెట్ ప్రూఫ్ జాకెట్ వేసుకొని వచ్చానన్నారు. అగ్రికల్చర్, ఇండస్ట్రీ, ఐటీ, ఎక్సైజ్ పాలసీలు తీసుకొస్తామని రేవంత్ పేర్కొన్నారు

# అందుకే ప్రజలు మాకు పట్టం కట్టారు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజూ వాడీ వేడీగానే ప్రారంభమయ్యాయి. దవ్య వినిమయ బిల్లుకుపై సభలో చర్చ జరిగింది. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను 2,91,159 కోట్లు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లు పై చర్చ ప్రారంభించారు. ఇక అక్కడి నుంచి కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతోంది. కేటీఆర్ చేసిన వ్యాఖ్యాలపై మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి నెరవేరుస్తున్నామని.. ప్రజలు సంతృప్తిగా ఉన్నారని.. మేము చేయకపోతే ప్రజలు బుద్ధి చెబుతారని.. ప్రతిపక్ష నేతలు కొంచం ఓపికగా ఉండండాలని ఆమె సూచించారు. ఇంటింటికీ ఉద్యోగం పేరుతో పదేళ్లపాటు బీఆర్ఎస్ మోసం చేసిందని.. దీంతో పదేళ్ల పాటు ఓయూకు వెళ్లలేని పరిస్థితి తెచ్చుకున్నారని మంత్రి సీతక్క ఎద్దేవా చేశారు. పదేళ్లు అధికారంలో ఉన్నా.. ఎందుకు ఉద్యోగాలు ఇవ్వలేదని మంత్రి ప్రశ్నించారు. అశా వర్కర్లు, అంగన్వాడీల తల్లిదండ్రుల పింఛను గత ప్రభుత్వం తొలగించిందని, చిరుద్యోగుల తల్లిదండ్రుల పింఛను తీసేసింది బీఆర్ఎస్ ప్రభుత్వమేనని ఆమె తీవ్రస్థాయిలో ఆరోపించారు. ధరణి పేరుతో పేదలకు పట్టాలు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టారని, ప్రభుత్వ వేధింపులు తట్టుకోలేకే ప్రజలు కాంగ్రెస్ పట్టం కట్టారని అన్నారామె. బీఆర్ఎస్ పాలనలో పేదలకు ఇళ్లు కూడా ఇవ్వలేదని, ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు నెలలపాటు జీతాలు ఇవ్వలేదని మంత్రి సీతక్క విమర్శించారు.

# అసెంబ్లీలో కొనసాగిన మాటల యుద్ధం

● నన్ను ఎందుకు టార్గెట్ చేశారు అంటూ అసెంబ్లీలో సబిత కంటతడి ● కాంగ్రెస్లో పదవులు అనుభవించి పార్టీ మారారని భట్టి విమర్శ ● సబితక్కా అంటూనే సీఎం రేవంత్ చురకలు ● రెచ్చగొట్టడం సరికాదని కేటీఆర్పై స్పీకర్ ఆగ్రహం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణ అసెంబ్లీ సమావేశాల్లో మాటల యుద్ధం కంటిన్యూ అవుతూనే ఉంది. సభ ప్రారంభం కాగానే.. ద్రవ్య వినిమయ బిల్లును డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ప్రవేశపెట్టగా.. అది కాస్త ఎక్కడెక్కడికో పోయింది. మొదట.. మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్ వర్సెస్ సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులుగా సుమారు గంటకుపైగానే సభ నడవగా ఆ తర్వాత ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి ప్రస్తావన వచ్చింది. సభలో పార్టీ మార్పులపై వాడి వేడిగా చర్చ నడుస్తుండగా పెద్ద రచ్చే అయ్యింది. ఒక్క మాటలో చెప్పాలంటే.. సబితా ఇంద్రారెడ్డి టార్గెట్గా ఇవాళ అరగంటపాటు శాసనసభ సమావేశాలు జరగడం గమనార్హం. ఈ క్రమంలో ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం ఇద్దరూ కౌంటర్ల వర్షం కురిపించారు. అక్కడ ఉన్న వారు (కాంగ్రెస్ ఎమ్మెల్యేలను చూపిస్తూ..) ఏ పార్టీ నుంచి ఏ పార్టీలో చేరారో చర్చిద్దాం. నన్ను ఎందుకు టార్గెట్ చేశారు..?. నేను ఏం మోసం చేశాను..? ఎవరిని ముంచాను..?. రేవంత్ రెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రమ్మని ఆహ్వానించింది నేనే. లా అండ్ ఆర్డర్ సరిగ్గా లేదని మాట్లాడితే, నన్ను టార్గెట్ చేశారు అని సబితా ఇంద్రారెడ్డి మాట్లాడారు. ఇలా ఒకట్రెండు విషయాలే చాలానే మాట్లాడారు మాజీ మంత్రి. ఈ క్రమంలోనే స్పీకర్ కలుగజేసుకుని సభా నాయకుడిని అగౌరవ పరుస్తున్నారని సబితకు తెలిపారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ కాంగ్రెస్లో సబితా అనుభవించిన పదవులు మొత్తం అన్నీ ప్రస్తావించారు. ఈ క్రమంలో ఎమోషనల్కు లోనైన సబిత.. కంటతడి పెట్టేశారు!

2004 నుంచి 2009 వరకు కాంగ్రెస్ పార్టీ సబితా ఇంద్రారెడ్డికి అనేక పదవులు ఇచ్చింది. కానీ.. సబితా ఇంద్రారెడ్డి పార్టీని వీడి బీఆర్ఎస్లో చేరి మోసం చేశారు. ఒక దశాబ్ద కాలం సబితకి మంత్రి పదవి ఇచ్చాం. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాకుంటే సబిత బీఆర్ఎస్లోకి వెళ్ళారు. కాంగ్రెస్ నన్ను సీఎల్పీ లీడర్ చేస్తే నా వెనక ఉండాల్సింది పోయి పదవి కోసం సబిత పార్టీ మారారు. ప్రతిపక్ష నేత హోదా లేకుండా చేసేందుకు సబిత పార్టీ పదవి వెళ్లారు. పార్టీలు మారి, ప్రజాస్వామ్యాన్ని కూని చేసింది గాక ఇప్పుడు ఏదో మాట్లాడుతున్నారు. అసలు సబిత ఎందుకు బాధపడుతున్నారో అర్థం కావడం లేదు అని భట్టీ ప్రశ్నలు, అంతకుమించి విమర్శల వర్షం కురిపించారు. భట్టీ మాట్లాడిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి సుదీర్ఘ ప్రసంగం చేశారు. సబితా ఇంద్రారెడ్డిని సబితక్కా అని సంబోదిస్తూనే ప్రశ్నల వర్షం కురిపించారు. ప్రజా జీవితంలో ఉన్నప్పుడు చర్చ ఉంటుంది. వ్యక్తిగతంగా జరిగిన చర్చను సబితక్క సభలో పెట్టారు. నువ్వు కాంగ్రెస్లోకి వస్తే ముఖ్యమంత్రిని అవుతానని సబితక్క నాకు చెప్పారు. మల్కాజ్గిరి పార్లమెంట్ నుంచి పోటీ చేయమని నాకు సబితక్క చెప్పి ఆమె మాత్రం టీఆర్ఎస్ పార్టీలోకి వెళ్ళారు. నన్ను మోసం చేసిన సబితక్కతో జాగ్రత్తగా ఉండాలని నేను చెప్పాను. నేను చెప్పే మాట నిజమా..? కాదా..? అని సబితక్క గుండెపై చేయి వేసుకొని చెప్పాలి అని రేవంత్ గట్టిగానే మాట్లాడారు. ప్రసంగం ముగించిన రేవంత్.. కొత్త గవర్నర్ను రిసీవ్ చేసుకొని తిరిగొచ్చి మిగిలిన విషయాలు, మిగిలిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెబుతానని బయటికెళ్లారు. ఈ క్రమంలోనే స్పీకర్ ఒకింత ఆగ్రహానికి లోనయ్యారు. కేటీఆర్ గారు రెచ్చగొట్టడమే మన పనా..? అంటూ కోపంగా స్పీకర్ మాట్లాడారు

# సీఎం రేవంత్ అన్నకు ధన్యవాదములు

### గద్దర్ కుమార్తె డాక్టర్ వెన్నెల



తెలంగాణ బ్యూరో ప్రతినిధి : డా. సి.నారాయణ రెడ్డి 39 వ జయంతి ఉత్సవం సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి గద్దర్ అవార్డుల ప్రధానం విషయంలో సినీరంగం స్పందించక పోవటం పై తన అసంతృప్తిని వ్యక్తం చేయగా, అందరు స్పందించిన ప్రఖ్యాత సినీనటుడు పద్మభూషణ్ చిరంజీవి గద్దర్ నిరంతర శ్రామికుడు, ఆయన పేరుతో గద్దర్ అవార్డు ఇవ్వటం ఎంతో సముచితమని గద్దర్ అవార్డు స్వీకరిస్తామని ఇట్టి విషయంలో ఫిల్మ్ ఛాంబర్ మరియు నిర్మాతల మండలి చొరవ తీసుకోవాలని సూచించడం చిరంజీవికి అదే విషయంగా గద్దర్ అవార్డులను స్వీకరిస్తామని స్పందించిన నిర్మాత తమ్మారెడ్డి భరద్వాజ కృతజ్ఞతలు తెలిపారు. ఈ విషయమై గద్దర్ కుమార్తె డా.జి.వి . వెన్నెల గద్దర్ మాట్లాడుతూ, ముందుగా గద్దర్ అవార్డులు ప్రకటించిన గౌరవనీయులైన ముఖ్యమంత్రి రేవంతన్నకు కృతజ్ఞతలు తెలియచేసారు. గద్దర్ సినీ పరిశ్రమకు చెందిన రచయితల సంగంలో మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ లో సభ్యులని గత 45 సం. రాలుగా సినీ పరిశ్రమతో సంబంధముందని మన భూమి చిత్రం ద్వారా నటుడిగా గాయకునిగా చిత్రసీమకు పరిచయమయ్యారని గద్దర్ కుమార్తె డా.జి.వి వెన్నెల గద్దర్ తెలిపారు. గద్దర్ అవార్డులకు సంబందించి సినీ పరిశ్రమ పెద్దలు మూవీ ఆర్టిస్ట్ అసోసియేషన్ మరియు నిర్మాతల మండలి చొరవ తీసుకోవాలని డా.జి.వి. వెన్నెల గద్దర్ విజ్ఞప్తి చేసారు.

# అసెంబ్లీలో రచ్చరచ్చ

● ద్రవ్య వినిమయ బిల్లను ప్రవేశపెట్టిన భట్టి ● సీఎం రేవంత్, కేటీఆర్ల మధ్య మాటల తూటాలు
● కేటీఆర్ వ్యాఖ్యలను ఖండించిన మంత్రులు



తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః మరోవైవు అసెంబ్లీలో అధికార, ప్రతిపక్ష నేతల మధ్య మాటలు శృతిమించాయి. ఏడవ రోజు అసెంబ్లీ సమావేశాల్లో భాగంగా ద్రవ్యవినిమయ బిల్లును డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ప్రవేశపెట్టారు. ఈ సందర్భంగా జరిగిన చర్చలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే కేటీఆర్, ముఖ్యమంత్రి మధ్య మాటల యుద్ధం నడిచింది. అలాగే కేటీఆర్ వ్యాఖ్యలకు మంత్రులు కూడా కౌంటర్లు ఇచ్చారు. ముందుగా కేటీఆర్ మాట్లాడుతూ... విభజన జరిగితే తెలంగాణ అంధకారం అవుతుందన్నారని.. తెలంగాణ వస్తే శాంతిభద్రతల సమస్యలు వస్తుందన్నారని అన్నారు. ఏపీ - తెలంగాణలో మత ఘర్షణలు వస్తాయన్నారని, అలాగే తెలంగాణలో నక్సలైట్ల రాజ్యం వస్తుందన్నారని ఆనాటి సంగతులను గుర్తుచేశారు. అంతేకాకుండా తెలంగాణ వారికి పరిపాలన సామర్థ్యం ఉందా? అని కూడా అన్నారన్నారు. రాష్ట్రానికి పెట్టుబడులు రావని.. ఉన్నవి పోతాయన్నారని గుర్తుచేశారు. కానీ ఇప్పుడు టాప్-4 స్టేట్స్లో తెలంగాణ ఉందని తెలిపారు. ప్రభుత్వం ఇచ్చిన రిపోర్టులోనే పరస్పర విరుద్ధ అంశాలు ఉన్నాయన్నారు. బీఆర్ఎస్ పాలన గురించి మీరు మాట్లాడుతున్నప్పుడు.. గత కాంగ్రెస్ పాలనపై మేమెందుకు మాట్లాడకూడదు అని ప్రశ్నించారు. బడ్జెట్లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. అయితే కేటీఆర్కు మంత్రులు సీతక్క, శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారన్నారు. కొంచెం ఓపికగా ఉండాలని అని మంత్రి సీతక్క అన్నారు. దీనికి తిరిగి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని.. తాము కాదని కేటీఆర్ పేర్కొన్నారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారని మంత్రి శ్రీధర్ బాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదన్నారు. కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని ప్రజలు నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్నారు. మొదటి బడ్జెట్కే ఇంత భయపడితే.. మరో నాలుగు బడ్జెట్లు ప్రవేశ పెడితే ఎంత భయపడతారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, కేటీఆర్ మధ్య మాటల యుద్ధం నెలకొంది. కేటీఆర్కు ఆర్టిఫీషియల్ ఇంటలిజెన్స్కు పోలిక ఉందని.. కేటీఆర్ వంద పర్సెంట్ ఆర్టిఫీషియల్, సున్నా పర్సెంట్ ఇంటిలిజెన్స్ అంటూ సీఎం రేవంత్ ఎద్దేవా చేశారు. కేటీఆర్కు ఓపిక, సహనం ఉండాలని సలహా ఇచ్చారు. కేటీఆర్కు అనుకోకుండా పదవి వచ్చిందని ముఖ్యమంత్రి అన్నారు. సభను తప్పుదోవ పట్టించటానికి కేటీఆర్కు ఇచ్చిన సమయాన్ని వినియోగించుకోవడానికి చూస్తున్నారని మండిపడ్డారు. పదేళ్ల మీ పాలనలో మీ అనుభవాలు మీకు ఉన్నాయి.. ప్రజలకు అనుభవాలు ఉన్నాయి. మీ పాలన అనుభవాలతో ప్రజలు మాకు అధికారం ఇచ్చారు అని అన్నారు. పది నెలలు నిండని ప్రభుత్వంపై వందల ఆరోపణలు చేస్తున్నారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు

### రియంబర్స్‌మెంట్ స్కాలర్‌షిప్‌లపై

# అసెంబ్లీలో ప్రస్థావించాలి

### పిడిఎస్‌యు నేతల విజ్ఞప్తి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: బి.ఆర్.ఎస్ ప్రతిపక్ష నేత మాజీ మంత్రివర్యులు తన్నీరు హరీష్ రావుకు దృష్టికి తీసుకెళ్లారు. ఫీజు రియింబర్స్మెంట్, స్కాలర్షిప్లు విద్య రంగానికి బడ్జెట్లో 30 శాతం కేటాయించాలని, విద్యాసంస్థల్లో మౌలిక వసతులు కల్పించాలని, విశ్వవిద్యాలయాల్లో శాశ్వత వైస్ ఛాన్సలర్ నియమించాలని తదితర డిమాండ్ల పరిష్కారం అసెంబ్లీలో ప్రస్తావించాలని విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా పి.డి.ఎస్.యు తెలంగాణ రాష్ట్ర అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు బోనగిరి మధు, పొడపంగి నాగరాజు లు మాట్లాడుతూ విద్యా వైద్య రంగాలు అభివృద్ధి చెందినప్పుడే మానవ సమాజం ఆరోగ్యవంతంగా ఉంటుందని ఇది దేశ అభివృద్ధి పురోగమనంలో కీలకపాత్ర వహిస్తుందని తమరుకు తెలిసిన విషయమే. అయితే గత ప్రభుత్వ హయాంలో విద్య రంగం విధ్వంసం అయింది. విద్య ప్రమాణాలు, విలువలు దిగజారాయి. ఈ ప్రాసనం కొన్ని దశాబ్దాలుగా కొనసాగుతూ వస్తుంది. ప్రధానంగా విద్యా రంగానికి తగినన్ని నిధులు కేటాయించకపోవడం, మౌలిక వసతులు కల్పించకపోవడం, అవసరమైన స్థాయిలో బోధన సిబ్బందిని నియమించకపోవడం, తదితర సమస్యలను పరిష్కరించకుండా పాలకులు నిర్లక్ష్యం చేస్తూ వస్తున్నారు. విద్య రంగానికి రాష్ట్ర బడ్జెట్లో ప్రస్తుతం కేటాయించిన నిధులు 2292 కోట్లు అంటే 7.31% మాత్రమే. ఈ నిధులు ఏమాత్రం సరిపోవు అందువలన 30 శాతం నిధులు కేటాయించ వలసిన అవసరం ఉంది. కొన్ని సంవత్సరాలుగా విద్యార్థులకు రావలసిన ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లు రాకపోవడం, ప్రతి ఏటా వాటిని సకాలంలో మంజూరు చేయకపోవడం వల్ల లక్షలాది మంది విద్యార్థులు విద్యా జీవితాన్ని కోల్పోతున్నారు. వారి విద్యా జీవితాన్ని నిలబెట్టడానికి తక్షణమే గత బకాయిలను మరియు ఈ విద్యా సంవత్సరం మంజూరు చేయవలసిన ఫీజు రియంబర్స్మెంట్ మరియు స్కాలర్షిప్లను తక్షణమే విడుదల చేయాలని వాటిని విద్యా అవసరాలకు అనుగుణంగా పెంచాలని కూడా మీప్రభుత్వాన్ని కోరుతున్నాం. విద్యా సంస్థల్లో మౌలిక వసతులను మెరుగుపరచడంలోనూ కనీస సౌకర్యాలు కల్పించడంలో తగిన శ్రద్ధ చూపాలని విశ్వవిద్యాలయాలు ప్రజాస్వామ్య వాతావరణం, విద్య ప్రమాణాలు విలువలు పెంపొందడానికి శాశ్వత వైస్ ఛాన్సలర్లను నియమించాలని కోరారు.

# అసెంబ్లీలో కేటీఆర్ వర్సెస్ మంత్రుల మాటల యుద్ధం



తెలంగాణ బ్యూరో్ప్రతినిధి: తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఏడో రోజూ వాడీవేడీగానే ప్రారంభమయ్యాయి. మంగళవారం లాగే.. ఇవాళ కూడా ప్రశ్నోత్తరాల కార్యక్రమాన్ని రద్దు చేశారు. దవ్య వినిమయ బిల్లుకుపై చర్చ జరుగుతోంది. 2024 -25 ఆర్థిక సంవత్సరానికి గాను 2,91,159 కోట్లు ప్రభుత్వం ప్రవేశపెట్టింది. డిప్యూటీ సీఎం ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క ద్రవ్య వినిమయ బిల్లు పై చర్చ ప్రారంభించారు. ఇక అక్కడి నుంచి కేటీఆర్ వర్సెస్ మంత్రుల మధ్య మాటల యుద్ధం కొనసాగుతూనే ఉంది. ద్రవ్య వినిమయ బిల్లుపై అసెంబ్లీలో బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ మాట్లాడుతూ.. బడ్జెట్లో కోతలు, ఎగవేతలతో మసిబూసి మారేడుకాయ చేశారు. రైతు భరోసాకు బడ్జెట్ ఏదని ప్రశ్నించారు. పెన్షన్ డబుల్ చేసే కేటాయింపులు ఎక్కడని ప్రశ్నించారు. కాంగ్రెస్ తీరు ఎన్నికల ముందు రజినీకాంత్, తర్వాత గజినీకాంత్లా ఉందని కేటీఆర్ ఎద్దేవా చేశారు. తెలంగాణ పోరాటాల గడ్డ.. మభ్యపెడితే ఊరుకోదని కేటీఆర్ అన్నారు. చార్జిషీట్లు, రికవరీలు కాంగ్రెస్ ప్రభుత్వంపై వేయాలన్నారు. ఈ క్రమంలోనే సీఎం రేవంత్ రెడ్డి, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్కకు కేటీఆర్ సవాల్ ఒకటి విసిరారు. అశోక్ నగర్, చిక్కడపల్లి లైబ్రరీకి వెళదామని.. ఒక్క కొత్త ఉద్యోగం ఇచ్చినట్లు యువకులు చెబితే అక్కడే రాజీనామా చేయడమే కాదు.. రాజకీయ సన్యాసం చేస్తానంటూ కేటీఆర్ ఛాలెంజ్ చేశారు. పైగా రేవంత్, భట్టికి పౌర సన్మానం కూడా చేస్తామని తెలిపారు. ఈ క్రమంలోనే మంత్రి సీతక్క మాట్లాడుతూ.. ఇచ్చిన హామీలు ఒక్కొకటి చేస్తున్నామని పేర్కొన్నారు. ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. మేము చేయకపోతే ప్రజలే మాకు బుద్ధి చెబుతారన్నారు. కొంచెం ఓపికగా ఉండాలని తెలిపారు. దీనికి తిరిగి కేటీఆర్ కౌంటర్ ఇచ్చారు. ఓపికగా ఉండాల్సింది మంత్రులు అని.. తాము కాదని కేటీఆర్ పేర్కొన్నారు. వంద రోజులలో ఇచ్చిన హామీలు అమలు చేస్తామని ఎవరు చెప్పమన్నారని ప్రశ్నించారు. పోస్టులు పెంచమంటే పోలీస్లతో దౌర్జన్యం చేస్తున్నారని పేర్కొన్నారు. సన్యాసులు గ్రూప్ 2 వాయిదా వేయమంటున్నారని సీఎం రేవంత్ అవమానిస్తున్నారని కేటీఆర్ తెలిపారు. జీవో 46సవరించి ఉద్యోగులకు న్యాయం చేయాలని కోరారు. ఇక కేటీఆర్ వ్యాఖ్యలకు శ్రీధర్ బాబు కౌంటర్ ఇచ్చారు. కేటీఆర్ సత్యదూరంగా మాట్లాడుతున్నారని.. బీఆర్ఎస్ కూడా మాకు పోటీగా హామీలు ఇచ్చిందన్నారు. కానీ ప్రజలు మిమ్మల్ని నమ్మలేదన్నారు. కాంగ్రెస్ తోనే మార్పు సాధ్యం అని ప్రజలు నమ్మారన్నారు. మమ్మల్ని గెలిపించారని.. మిమ్మల్ని ప్రతిపక్షంలో కూర్చోబెట్టారన్నారు. దళితుడిని సీఎం చేస్తామని చెప్పి ఆ హామీని తుంగలో తొక్కారన్నారు. వారికి సామాజిక న్యాయం గురించి మాట్లాడే హక్కు ఉందా? అని శ్రీధర్ బాబు ప్రశ్నించారు. మొదటి బడ్జెట్కే ఇంత భయపడితే.. మరో నాలుగు బడ్జెట్లు ప్రవేశ పెడితే ఎంత భయపడతారని శ్రీధర్ బాబు ప్రశ్నించారు.

# ఏ ప్రాతిపదికన రుణమాఫీ చేశారు : లోక్‌దళ్

తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ ప్రాతిపధికన రుణమాఫీ చేశారో ప్రజలకు వివరించాలని భారత జాతీయ లోక్దళ్ (ఓం ప్రకాష్ చౌతాలా) పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పుల్లూరి వెంకట రాజేశ్వర్ రావు ప్రశ్నించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. లొసుగులతో కూడిన రుణ మాఫీకి ఇచ్చింది తక్కువ పబ్లిసిటీ ఎక్కువ అని విమర్శించారు. రైతులను మోసగిం,చి తెలంగాణలో అధికారం చేపట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను 6నెలలో అమలు చేస్తామని మాట తప్పరని ఆరోపించారు. ఇప్పటికైనా ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉద్యోగాల భర్తీకై నిరద్యోగ యువత ఆందోళన చేస్తే వారిపై అక్రమ కేసులు బనాయించడం కాంగ్రెస్ పార్టీకే చెల్లిందన్నారు. నిరద్యోగాన్నినిర్మూలించేందుకు ప్రణాళికాబద్ధంగా ముందుకు సాగాలని ఆయన సూచించారు.

# సీఎం రేవంత్ రెడ్డికి ధన్యవాదాలు

● గ్రామీణ వైద్యులకు శిక్షణ ఇప్పించి, సర్టిఫికెట్ అందజేయాలనే నిర్ణయం హర్షణీయం
● తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు




తెలంగాణ బ్యూరో్ప్రతినిధిః రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి తెలంగాణ అనుభవ వైద్యుల సంఘాల సమాఖ్య రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చోప్పరి శంకర్ ముదిరాజ్ హృదయపూర్వక ధన్యవాదాలను తెలియజేశారు. ఈ మేరకు ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. గ్రామీణ వైద్యులైన ఆర్ఎంపీపీ ఎంపీలకు జీవో ఇచ్చి శిక్షణ తరగతులు నిర్వహించి సర్టిఫికెట్ ఇవ్వాలని మీ నిర్ణయానికి తెలంగాణ రాష్ట్రంలో ఉండబడే గ్రామీణ వైద్యులందరి తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు. దివంగత నేత, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ముఖ్యమంత్రి జీవో నెంబర్ 1273 ఇచ్చి 4 కోట్ల 32 లక్షల రూపాయలు మంజూరు చేసి 37 సెంటర్లో సంవత్సర కాలం శిక్షణ తరగతులు కొనసాగించడం జరిగిందని తెలిపారు. తరువాత శిక్షణ తరగతులు నిలిచిపోయి. తెలంగాణ రాష్ట్రం ఏర్పడడం జరిగింది. అధికారంలోకి వచ్చిన టిఆర్ఎస్ పార్టీ 428 జీవో ఇచ్చి పది సంవత్సరాలు కాలయాపన చేసి మా వృత్తిని మమ్ములను అగౌరవపరిచి మాకు నిరాశ మిగిల్చారు. 2023 శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభయ హస్తం మేనిఫెస్టోలో 2009 ప్రభుత్వ ఉత్తర్వులను అమలు చేస్తామని తమరు ప్రకటించడం పట్ల రాష్ట్రవ్యాప్తంగా గ్రామీణ వైద్యులు ఆశలు చిగురించాయి. ఆనాటి జీవో 1273 ద్వారా మంచి శిక్షణ సిలబస్ 12900 మందికి శిక్షణ పూర్తిచేసి ఉన్నందున అదే సిలబస్ను అదే జీవోను కొనసాగించడం మూలంగా శిక్షణ పూర్తిగా కాని మిగిలి ఉన్న వారికి అందరికీ ఒకే రకమైన స్ఫూర్తి శిక్షణ జ్ఞానం కలిగే అవకాశం ఉంటుంది.మీరు ఇచ్చిన మాట నిలబెట్టుకున్నట్టు అవుతుంది కనుక దయచేసి అదే జీవోను అమలు చేయడం మూలంగా గ్రామీణ పేదలకు మరింత వైద్య సేవలు అంది అవకాశం ఉంటుందని తప్పకుండా మీ నిర్ణయానికి మీ ప్రభుత్వానికి మా సంపూర్ణమైన మద్దతు ఉంటుందని తెలియజేస్తున్నామని డాక్టర్ చోప్పరి శంకర్ ముదిరాజ్ ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

# జేఎన్టీయూ రెక్టార్ పదవికి మచ్చ తెస్తున్న ప్రొ. కె. విజయ్ కుమార్ రెడ్డి

● యూనివర్సిటీ నిధుల దుర్వినియోగం ● రెక్టార్ అకాడమిక్స్ బాధ్యతలు మరిచి స్వీయప్రశంసల కోసం దిగజారడం సిగ్గుచేటు
● టెండర్ల విధానంలో నిబంధనలను కఠినతరం చేయాలి ● ఆరోపణలెదుర్కొన్న అధికారులపై న్యాయ విచారణ జరపాలి : జే.ఎన్.టి.యు. జేఏసీ చైర్మన్ బొట్ల భిక్షపతి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి:జేఎన్టీయూ రెక్టార్ అకాడమిక్స్ బాధ్యతలు మరిచి స్వీయప్రశంసల కోసం ప్రజాస్వామ్య స్వేచ్ఛకు విరుద్ధంగా నిర్ణయాలు తీసుకొని యూనివర్సిటీ నిధులను దుర్వినియోగం చేస్తున్నారు. బుధవారం రెక్టార్ డాక్టర్ కె. విజయ్ కుమార్ రెడ్డి అధ్యక్షతన ఆయన చాంబర్ లో జరిగిన సమావేశంలో పరిపాలనా భవనం, కళాశాల, అన్ని ప్రాంతాల్లో కెమెరాలు బిగించేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్న నిర్ణయం నిధుల దుర్వినియోగమని తీవ్రంగా ఖండిస్తున్నాం. ప్రస్తుతమున్న కెమెరాలు సరిపోతాయి. ప్రధానద్వారం వద్ద బయటి వ్యక్తులకు ప్రవేశం లేకుండా తీసుకోవాల్సిన చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. జేయన్టీయుహెచ్ యూనివర్సిటీ ప్రపంచ స్థాయి గుర్తింపు పొందినదున పూర్వ విద్యార్థులు, ప్రైవేట్ కళాశాలల విద్యార్థులు, తల్లిదండ్రులు, జర్నలిస్టులు, మేధావులు అవసరం మేరకు యూనివర్సిటీ గురించి తెలుసుకోవడానికి వస్తుంటారు వచ్చేవారి ప్రభుత్వం జారీ చేసిన వ్యక్తిగత గుర్తింపు కార్డులు క్షుణ్ణంగా తనిఖీ చేసి వారెళ్ళే డిపార్ట్మెంట్స్ అధికారులకు, సెక్యూరిటీ గార్డుకి సమాచారమిచ్చి సహకరించండి. నిషిద్ధ వ్యక్తులను మాత్రమే నిరోదించండి. ప్రధాన ద్వారం వద్ద తనిఖీ చేయడానికి అధనపు సెక్యూరిటీని, లేడీస్ సెక్యూరిటీ పెంచండి, ఆధునాతన మెటల్ డిటెక్టర్ పరికరాలతో క్యాంపస్ లోకి వచ్చే వాహనాలను, వారు తీసుకొచ్చిన వస్తువులను, వ్యక్తులను క్షుణ్ణంగా పరిశీలించి లోపలికి పంపండి అవసరమనుకుంటే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేయండి. యూనివర్సిటీ, యూనివర్సిటీ అనుబంధ కళాశాలల క్యాంటీన్, హౌస్కిపింగ్, సెక్యూరిటీ, గార్డెనింగ్ టెండర్లన్ని 2024 సంవత్సరానివి, సమయం దాటిన టెండర్లను తక్షణమే రద్దు చేసి టెండర్లు పిలవండి. రెన్యువల్ చేసే పద్ధతి మానుకోండి. తరచూ తనిఖీలు చేసట్టి నిబంధనలను ఉల్లంఘించిన టెండర్లను మార్చండి.యూనివర్సిటీలో బినామీల టెండర్లు ఉన్నయని ఆరోపణలొస్తున్నవి వాటిని గుర్తించి బినామీ లేదా టెండర్లకు సహకరిస్తున్న వారు ఔట్ సోర్సింగైన, ఆలుమిని డైరెక్టరైన యూనివర్సిటీ రెక్టారైన మరో ఉద్యోగైనా వారు ఏ స్థాయిలో ఉన్న ఆరోపణలు రుజువైతే, నిబంధనలను ఉల్లంఘిస్తే చట్ట రీత్యా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాము. ఈ మధ్య యూనివర్సిటీ అధికారుల పేర్లతో సహా అవినీతికి పాల్పడినట్లు ఆరోపణలు మీడియా సాక్షిగా వినిపిస్తున్నందున తక్షణమే ఆరోపణలు ఎదుర్కొంటున్న అధికారులపై న్యాయ విచారణ చేపట్టాలని జేయన్టీయుహెచ్ జేఏసీ తరఫున వినమ్రంగా విజ్ఞప్తి చేస్తున్నాము. జేయన్టీయుహెచ్ యూనివర్సిటీలో రెక్టార్ అకాడమిక్ డీన్ గా వ్యవహరిస్తూ అనుబంధ కళాశాలల బలోపేతం చేయడానికి నిధులు, మౌలిక సదుపాయాలు, శాశ్వత ఉద్యోగులు యూజిసి ప్రకారం పూర్తి స్థాయిలో తరగతుల భోధన, ప్రతి సబ్జెక్టు ప్రతి అంశం క్షుణ్ణంగా బోధన, సరిపడా సిబ్బంది, నూతన విద్యాబోధన, ఆధునిక పాఠ్యాంశాలు, ఆధునిక కోర్సులు, ఉపాధి, ఉద్యోగకల్పన, నూతన ఆవిష్కరణలు, నూతన పరిశోధనలు, మౌలిక సదుపాయాల, నూతన వసతి గృహాలు, వైఫై సౌకర్యం, మారుతున్న డిజిటల్ టెక్నాలజీ పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకోవడానికి



అధికారులతో, ప్రొఫెసర్లతో, మేధావులతో, విద్యార్థులతో చర్చలు, సమీక్షలు నిర్వహిస్తూ యూనివర్సిటీ బలోపేతానికి, యూనివర్సిటీలో విద్యార్థుల అభ్యున్నతికి కృషి చేయాలే తప్ప అవసరములేనిచోట నిధులు ఖర్చు చేసి యూనివర్సిటీని, తెలంగాణ ప్రభుత్వాన్ని ఖర్చులపాలు చేయవద్దని రెక్టారుకు సూచించాలని యూనివర్సిటీ ఇంచార్జీ వైస్ ఛాన్సలర్ బుర్ర వెంకటేశం, రిజిస్ట్రార్ ప్రొఫెసర్ కె. వెంకటేశ్వరరావుకు విజ్ఞప్తి చేశారు.

సూర్య
features@suryaa.com
కలర్స్
LIFE IS A RAINBOW
సూర్య
హైదరాబాద్
గురువారం
1 ఆగస్టు 2024




## మహారాణి కుటుంబంలోనూ

# బంగారపు చిచ్చు



- బ్రిటన్ రాజకుటుంబంలో అంతఃపుర కలహాలు
- రాణీ నగలు ధరించకుండా ప్రిన్స్ విలియం అడ్డుకున్నారనే ఆరోపణలు

**ఎక్కడైనా వివాదమే.. బ్రిటన్ రాజ కుటుంబంలోనూ బ్రిటన్ రాజ కుటుంబం అంటే అంతులేని సంపదే కాదు.. అనేక వివాదాలు కూడా. అందుకే ఆ అంతఃపుర విషయాలు ఎప్పుడూ చర్చనీయాంశమే  సాధారణంగా భారతీయ కుటుంబాలు బంగారానికి అధిక విలువ ఇస్తాయి. ఇక ఆ ఇంట్లో ఆడబిడ్డలుంటే మరీనూ.. తల్లి ధరించిన బంగారం తదనంతరం కుమార్తెలకు ఇవ్వడం ఓ ఆనవాయితీగా వస్తోంది. ఇదంతా సజావుగా సాగితే సరి.. కుటుంబాల్లో ఆర్థిక వివాదాలు ఉంటే మాత్రం నానా రభస జరుగుతుంది. అయితే, మన దేశంలోనే కాదు ఒకప్పుడు రవి అస్తమించని సామ్రాజ్యాన్ని ఏలిన బ్రిటన్ రాజ వంశంలోనూ ఇదే పరిస్థితి ఉంది. అంటే అమ్మ బంగారం ఎక్కడైనా వివాదాస్పదమే అన్నమాట.**

బ్రిటన్ రాజకుటుంబానికి సంబంధించిన అంతఃపుర విషయాలు ఆసక్తికరంగా ఉంటాయి. గతేడాది ఇంగ్లండ్ రాకుమారుడు విలియం , అతడి సోదరుడు ప్రిన్స్ హ్యారీ తో విబేధాలు తలెత్తాయనే వార్తలు సంచలనంగా మారాయి. నటి మేఘన్ మెర్కెల్ తో హ్యారీ వివాహం సమయంలోనూ ఇవి బయటపడ్డాయి. వారి తల్లి ప్రిన్సెస్ దయానా ఆభరణాలను మెర్కెల్ ధరించకుండా విలియం అడ్డుకున్నారని రచయిత రాబ్ జాబ్సన్ రాసిన కేథరీన్, ది ప్రిన్సెస్ ఆఫ్ వేల్స్ పుస్తకంలో పేర్కొన్నారు.

### అంతులేని సంపదే కాదు.. అనేక వివాదాలు కూడా

దయానా.. బ్రిటన్ రాజ కుటుంబం అంటే అంతులేని సంపదే కాదు.. అనేక వివాదాలు కూడా. అందుకే ఆ అంతఃపుర విషయాలు ఎప్పుడూ చర్చనీయాంశమే. ఇప్పుడు బయటకు వచ్చినదాని ప్రకారం.. తన తల్లి ప్రిన్సెస్ దయానా ఇద్దరు (రా)కుమారులు విలియం, హ్యారీలు తమ తల్లి బంగారం విషయంలో గొడవ పడుతున్నారట. కాగా, అమ్మ దయానా ఉంగరాన్ని గతలోం విలియం కేట్ మిడిల్టన్ కు ఇచ్చి ప్రపోజ్ చేశాడు. ఇక హ్యారీ నటి మేఘన్ మెర్కెల్ ను వివాహం చేసుకున్నాడు. ఇప్పుడు దయానా ఆభరణాలను మెర్కెల్ ధరించకుండా విలియం అడ్డుకున్నాడంటూ ఓ రచయిత చెప్పుకొచ్చాడు. అంతేకాదు.. హ్యారీ నటి మేఘన్ ను ప్రేమించడం కూడా రాజ కుటుంబానికి ఇష్టం లేదట. అక్కడే అన్నదమ్ముల మధ్య విభేదాలు మొదలైనట్లు చెప్పారు.

### అమ్మ బంగారం నా భార్యకే..

మెర్కెల్ కు రాజ కుటుంబం పద్ధతులు, జీవన విధానం, సంప్రదాయాలు తెలిసేలా చేసి.. ఆ తర్వాత మీ ఇద్దరికీ పెళ్లి చేస్తామని హ్యారీకి విలియం ప్రతిపాదించాడు. కానీ, హ్యారీ దీనిని కాదని మెర్కెల్ ను పెళ్లాడాడు. ఈ పరిణామంతో అన్నదమ్ముల మధ్య సంబంధాలు బాగా దెబ్బతిన్నాయి. అంతేగాక మెర్కెల్ ను రాజ కుటుంబం సభ్యురాలిగా విలియం అంగీకరించలేదట. తన తల్లి, వేల్స్ యువరాణి దివంగత దయానా ధరించిన ఆభరణాలను తన భార్య కేట్ మిడిల్టన్ మాత్రమే వాడాలని విలియం బలంగా భావించాడట. కాగా, అన్నదమ్ముల్లో చిన్నవాడైన హ్యారీది కాస్త భిన్న స్వభావం. రాజ కుటుంబ సభ్యుడిగా ఎదుర్కొన్న అనుభవాలతో అతడు స్పేర్ పేరిట గత ఏడాది స్వీయ చరిత్ర



రాశాడు.  రాశాడు. ఇందులో ఆయన వెల్లడించిన విషయాలు అప్పట్లో సంచలనాన్ని సృాష్టించాయి. తన కుటుంబ సభ్యులు తననెప్పుడు స్పేర్(అదనం)గానే చూసేవారని అందులో రాసుకొచ్చారు. తనకూ తన సోదరుడి మధ్య గొడవ జరిగిందని చెప్పారు. నటి మేఘన్ మెర్కెల్  తో పెళ్లి విషయంలో కుటుంబంతో అభిప్రాయ భేదాలు తలెత్తాయని, అలాగే వివాహం అనంతరం ఆమెను వారు తీవ్ర వేదనకు గురిచేశారన్నారు. .

### దయానా నగలు అమ్మకం కూడా

2 అక్టోబర్ 1987న, దయానా ఎలిజబెతన్ తరహా కేథరీన్ వాకర్ గౌను తో కూడిన పెద్ద ఆభరణాన్ని లండన్ ఛారిటీ గాలాకు ధరించింది. గ్యారార్డ్తో ఆమె జీవితకాల సంబంధం, ఆమె పెళ్లి రోజు కోసం ది స్పెన్సర్ తలపాగాను స్వీకరించింది మరియు 1981లో ఆమె నీలమణి నిశ్చితార్థపు ఉంగరాన్ని ఎంచుకుంది.  ఆస్ప్రే మరియు గారార్డ్కు చెందిన మాజీ గ్రూప్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ దివంగత నైమ్ అట్టల్లా అట్టల్లా క్రాస్ లాకెట్టును కలిగి ఉన్నాడు, అతను ఈవెంట్లలో ధరించడానికి దయానాకు తరచూ అప్పుగా ఇచ్చాడని నివేదిక పేర్కొంది. లాకెట్టు తరువాత అతని కుమారుడు రామ్సే అట్టల్లాకు ఇవ్వబడింది. అతను ఇండిపెండెంట్తో ఇలా అన్నాడు, ప్రిన్సెస్ దయానా మరియు నా తండ్రి స్నేహితులు మరియు ఆమె అతని కార్యాలయం ఉన్న రీజెంట్ స్ట్రీట్లోని చారిత్రాత్మక గారార్డ్ స్టోర్లో అతనిని చూడటానికి తరచుగా వచ్చేదని నాకు గుర్తుంది మరియు ఆమె అనేక సందర్భాలలో లాకెట్టును అరువుగా తీసుకోమని అడిగేది. ముక్క నిజంగా నచ్చింది. ప్రిన్సెస్ దయానా మరణించిన కొద్దిసేపటికే అట్టల్లా శిలువను పొందాడని మరియు అప్పటి నుండి అది ధరించకుండానే కుటుంబంతో ఉండిపోయిందని సోత్బై వెబ్సైట్ పేర్కొంది. ప్రిన్సెస్ దయానా ధరించే ఆభరణాలు చాలా అరుదుగా మార్కెట్కి వస్తాయని సోథెబీస్లోని జ్యువెలరీ హెడ్ క్రిస్టియన్ స్పోఫర్త్ ఇండిపెండెంట్తో చెప్పారు. కొంతవరకు, ఈ అసాధారణ లాకెట్టు తన జీవితంలోని నిర్దిష్ట సమయంలో ఆమె సార్టోరియల్ మరియు ఆభరణాల ఎంపికలలో యువరాణి పెరుగుతున్న ఆత్మవిశ్వాసానికి ప్రతీక అని అతను చెప్పాడు. మిస్టర్ స్పోఫోర్త్ ఇంకా ఇలా అన్నారు, 1920ల నాటి ఈ విశిష్టమైన ఆభరణాలు, అటువంటి అసాధారణమైన ఆధారంతో మరియు యువరాణి స్వయంగా ధరించే ఈ విశిష్టమైన ఆభరణం, రాయల్ మరియు నోబుల్ జ్యువెలరీ కలెక్టర్లతో సహా అనేక రకాల బిడ్డర్ల దృాష్టిని ఆకర్షిస్తుందని మేము విశ్వసిస్తున్నాము. , అలాగే యువరాణి అభిమానులు ఆమె చరిత్రలో కొంత భాగాన్ని పంచుకోవడానికి ఆసక్తిగా ఉన్నారు. ఇండిపెండెంట్లోని ఒక నివేదిక ప్రకారం, వేల్స్ యువరాణి దయానా అనేక సందర్భాల్లో ధరించిన పెద్ద క్రాస్ లాకెట్టు అమ్మకానికి ఉంచబడింది మరియు 120,000 పౌండ్ల (రూ. 1.1 కోట్లు) వరకు పొందవచ్చు. ఇది జనవరి 6న ప్రారంభమై జనవరి 18న ముగిసే సోథెబీ యొక్క వార్షిక రాయల్ మరియు నోబెల్ విక్రయంలో భాగం అవుతుంది. అట్టల్లా క్రూసిఫిక్స్ లాకెట్టును 20వ శతాబ్దంలో మాజీ కిరీట ఆభరణాల వ్యాపారి గారార్డ్ రూపొందించారు.

### మూడు వరుసల పెర్ల్ మరియు డైమండ్ బ్రాస్‌లెట్

నిగెల్ మిల్నే రూపొందించిన, ప్రిన్సెస్ దయానా యొక్క మూడు-వరుసల పెర్ల్ బ్రాస్లెట్ ఆమె పోషకులలో ఒకదానికి ప్రత్యేక సంబంధాన్ని కలిగి ఉంది: బర్త్రట్, గర్భం మరియు ప్రసవ సమయంలో మరణించే మహిళలు మరియు శిశువులను ఆపడానికి మొదట స్థాపించబడిన స్వచ్ఛంద సంస్థ. పెర్ల్ మరియు డైమండ్ స్పేసర్లను కలిగి ఉన్న బ్రాస్లెట్, 1989లో బర్త్రట్ బాల్లో దయానా ధరించడంతో, 1988లో స్వచ్ఛంద సంస్థ కోసం డబ్బును సేకరించేందుకు రూపొందించిన మూడు ముక్కల సేకరణలో భాగంగా ఉంది. కొత్త యువరాణి ఆఫ్ వేల్స్ ఆ భాగాన్ని ధరించింది. మేలో జమైకా పర్యటనతో సహా అనేక సందర్భాల్లో.

### నీలమణి మరియు డైమండ్ ఎంగేజ్‌మెంట్ రింగ్

కేట్ యొక్క ఆభరణాల సేకరణలో నిస్సందేహంగా అత్యంత ప్రసిద్ధ భాగం ఆమె నీలమణి మరియు డైమండ్ ఎంగేజ్మెంట్ రింగ్, ఇది గతంలో యువరాణి దయానాకు చెందినది. అప్పటి ప్రిన్స్ చార్లెస్ ఆమెను పెళ్లి చేసుకోమని అడిగిన తర్వాత, దయానా చేతితో రింగ్ని ఎంచుకుంది – ఇందులో 12 క్యారెట్ల సిలోన్ నీలమణి చుట్టబడి 18 క్యారెట్ల తెల్ల బంగారంతో అమర్చబడి ఉంటుంది – 1981లో రాయల్ జువెలర్స్ గారార్డ్ నుండి. సరిగ్గా, ప్రిన్స్ విలియం 2010లో తన తల్లి నిశ్చితార్థపు ఉంగరాన్ని ఉపయోగించి కేట్కి ప్రతిపాదించాడు. ఇది నాకు చాలా ప్రత్యేకమైనది మరియు ఇప్పుడు కేట్ నాకు కూడా చాలా ప్రత్యేకమైనది, అని  చెప్పాడు

### ప్రేమికుల నాట్  కిరీటం



లవర్స్ నాట్  కిరీటం  – చారిత్రాత్మకంగా విడదీయరాని ప్రేమకు చిహ్నంగా ఉన్న వజ్రాల నాట్ల  ప్రిన్సెస్ దయానాకు ఇష్టమైన వాటిలో ఒకటి. జర్మనీలోని మెక్లెన్బర్గ్-స్ట్రెలిట్జ్ గ్రాండ్ డచెస్ అగస్టా క్వీన్ మేరీ యొక్క అత్తకు చెందిన కేంబ్రిడ్జ్ లవర్స్ నాట్ తలపాగా ఆధారంగా, ఈ వజ్రం పైభాగంలో 19 వేలాడే ముత్యాలు మరియు వజ్రాల వరుస (వాస్తవానికి ముత్యాలు) ఉన్నాయి. వెండి మరియు బంగారం.

క్వీన్ ఎలిజబెత్   దీనిని 1981లో ప్రిన్సెస్ దయానాకు ఇవ్వడానికి ముందు తన తల్లి నుండి వారసత్వంగా పొందింది. వేల్స్ యొక్క కొత్త యువరాణి కింగ్ విల్లెం-అలెగ్జాండర్ మరియు రాష్ట్ర విందుతో సహా అనేక ఉన్నత-స్థాయి కార్యక్రమాలలో లవర్స్ నాట్ తలపాగాను ధరించింది.

### కాలింగ్‌వుడ్ పెర్ల్ చెవిపోగులు

కాలింగ్వుడ్ ఆభరణాల నుండి దయానాకు బహుమతిగా ఇవ్వబడిన, ఈ పెర్ల్ డ్రాప్ చెవిపోగులు – పైభాగంలో రెండు గుండ్రని వజ్రాలు మరియు మూడు వరుసల చిన్న వజ్రాల నుండి వేలాడదీయబడ్డాయి – అప్పటి వేల్స్ యువరాణి తన వివాహానికి వెళ్లిన దుస్తులలో భాగంగా ధరించారు. 1981లో ప్రిన్స్ చార్లెస్. 1989లో హాంగ్కాంగ్లో సాయంత్రం జరిగిన రిసెప్షన్లో ఆమె చెవిపోగులు ధరించింది, దానితో పాటుగా ఎల్విస్ డ్రెస్ అని పిలిచే పూసలతో కూడిన తెల్లటి కేథరీన్ వాకర్ గౌను కూడా ధరించింది. కాలింగ్వుడ్ పెర్ల్ చెవిపోగులు కేట్కి కూడా చాలా ఇష్టమైనవి, డచెస్ తన 40వ పుట్టినరోజు చిత్రాలలో నవంబర్ 2021లో పాలో రోవెర్సీ తీసిన మరియు జనవరిలో ఆవిష్కరించిన రెండు చిత్రాలలో వాటిని ధరించింది.



### డబుల్-డ్రాప్ నీలమణి, డైమండ్ చెవిపోగులు



ప్రిన్సెస్ దయానా యొక్క ఆభరణాల సేకరణలో నీలమణి ఎక్కువగా కనిపించింది, ఇందులో ఆమె ప్రిన్స్ చార్లెస్ను వివాహం చేసుకున్నప్పుడు సౌదీ అరేబియా క్రౌన్ ప్రిన్స్ ఫహద్ ఆమెకు బహుమతిగా ఇచ్చిన సూట్లో భాగమైన డబుల్-డ్రాప్ నీలమణి చెవిపోగులు ఉన్నాయి. కొత్త యువరాణి ఆఫ్ వేల్స్, దయానాకు నివాళులర్పిస్తూ, ఆమె తరచుగా ధరించే సింగిల్-డ్రాప్ చెవిపోగులుగా ఆ భాగాన్ని పునర్నిర్మించిందని చాలా కాలంగా నమ్ముతారు. ఏది ఏమైనప్పటికీ, జూన్లో క్వీన్స్ ప్లాటినం జూబ్లీ సందర్భంగా జరిగిన ట్రూపింగ్ ది కలర్ పెరేడ్లో కేట్ మొదటిసారిగా దయానా యొక్క అసలైన డబుల్-డ్రాప్ చెవిపోగులు ధరించి, వజ్రాలతో చుట్టుముట్టబడిన కాబోకాన్ నీలమణితో కనిపించింది.

### నాలుగు వరుసల పెర్ల్ మరియు డైమండ్ చోకర్



జపనీస్ ప్రభుత్వం రాణికి బహుమతిగా ఇచ్చిన ముత్యాలను ఉపయోగించి గారార్డ్ చేత తయారు చేయబడింది, ఈ నాలుగు-వరుసల పెర్ల్ చోకర్ – మధ్యలో పెద్ద డైమండ్ క్లాస్ప్ను కలిగి ఉంది – నెదర్లాండ్స్ రాణి బీట్రిక్స్ గౌరవార్థం రాష్ట్ర విందు కోసం హర్ మెజెస్టి ద్వారా ప్రిన్సెస్ దయానాకు రుణం ఇవ్వబడింది. 1982లో. 2017లో క్వీన్ మరియు ప్రిన్స్ ఫిలిప్ల 70వ వివాహ వార్షికోత్సవం సందర్భంగా జరిగిన విందులో కేట్ మొదటిసారిగా చోకర్ని ధరించారు. ఇటీవల, ఏప్రిల్ 2021లో ప్రిన్స్ ఫిలిప్ అంత్యక్రియల్లో కేంబ్రిడ్జ్ డచెస్ నెక్లెస్ను ధరించారు.



# టీటీలో ప్రీక్వార్టర్ ఫైనల్‌కు చేరిన ఆకుల శ్రీజ

పారిస్: మహిళా టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి ఆకుల శ్రీజ ప్యారిస్ ఒలింపిక్స్లో అద్భుత ప్రదర్శన చేసింది. 4-2తో జియాన్ జెంగ్పై గెలిచి ప్రిక్వార్టర్ఫైనల్కు చేరుకుంది. 51 నిమిషాల పాటు జరిగిన మ్యాచ్లో ఆకుల 9-11, 12-10, 11-4, 11-5, 10-12, 12-10 తేడాతో విజయం సాధించాది. దీంతో టేబుల్ టెన్నిస్ సింగిల్స్లో ఒలింపిక్స్లో చివరి-16 రౌండ్కు చేరిన రెండో మహిళా క్రీడాకారిణిగా శ్రీజ నిలిచింది. అయితే.. ఈ క్రీడాకారిణి కంటే ముందు నిన్న మనికా బాత్రా కూడా 16వ రౌండ్ కు అర్హత సాధించిన తొలి ప్లేయర్ గా నిలిచింది. భారత టేబుల్ టెన్నిస్ క్రీడాకారిణి ఆకుల శ్రీజది ఈరోజు పుట్టిన రోజు. బర్త్ డే రోజున ప్రిక్వార్టర్ఫైనల్కు చేరి అరుదైన రికార్డు సాధించింది. కాగా.. 1998 జూలై 31న హైదరాబాద్ లో జన్మించింది ఈ యువ సంచలనం.

## 4-2తో జియాన్ జెంగ్‌పై గెలిచిన తెలుగమ్మాయి

మరోవైపు.. భారత మహిళా బాక్సర్ లోవ్లినా మహిళల 75 కేజీల విభాగంలో బోర్గోహైన్ రౌండ్ ఆఫ్ 16 మ్యాచ్లో అద్భుత ప్రదర్శన చేసి.. క్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది. ఈ మ్యాచ్లో ఏకగ్రీవంగా గెలిచింది. అలాగే.. భారత స్టార్ షట్లర్ లక్ష్యసేన్ 21-18, 21-12తో ఇండోనేషియాకు చెందిన ప్రపంచ మూడో ర్యాంకర్ జోనాథన్ క్రిస్టీపై వరుస గేముల్లో విజయం సాధించాడు.

# పీవీ సింధుకు రెండో విజయం



## ప్రీ క్వార్టర్స్‌కు హైదరాబాదీ షట్లర్..

పారిస్ ఒలింపిక్స్ లో తెలుగు తేజం పీవీ సింధు వరుసగా రెండో విజయం సాధించింది. బుధవారం (జులై 31) మహిళల సింగిల్స్ విభాగంలో జరిగిన ఈ మ్యాచ్ లో భారత బ్యాడ్మింటన్ స్టార్ ఎస్టోనియా క్రీడాకారిణి క్రిస్టిన్ కూబా ను ఓడించి తదుపరి రౌండ్ కు దూసుకెళ్లింది. ఆరంభం నుంచి చక్కటి నియంత్రణను ప్రదర్శించిన సింధు.. తొలి సెట్ లోనే ప్రత్యర్థిని ఒత్తిడిలోకి నెట్టడంలో సఫలమైంది. తదనుగుణంగానే 21-9 పాయింట్ల భారీ తేడాతో మొదటి సెట్ను గెల్చుకుందీ హైదరాబాదీ షట్లర్. అయితే రెండో సెట్ ప్రారంభంలో క్రిస్టీన్ కూబా వైపు నుంచి కాస్త ప్రతిఘటన ఎదురైంది. కానీ పీవీ సింధు అనుభవం ముందు అవేవీ పనిచేయలేదు. దీనికి తోడు మధ్యలో లయ కోల్పోయిన క్రిస్టీన్ కూబా వరుస తప్పిదాలు చేసింది. అదే సమయంలో సింధు దూకుడుగా ఆడింది. దీంతో 21-10 పాయింట్ల తేడాతో రెండో సెట్ తో పాటు మ్యాచ్ ను కూడా వశం చేసుకుంది మన తెలుగు తేజం. కాగా ఆద్యంతం దూకుడుగా ఆడిన సింధు కేవలం 34 నిమిషాల్లోనే ఈ మ్యాచ్ను ముగించడం విశేషం. ఈ విజయంతో పీవీ సింధు ప్రిక్వార్టర్ ఫైనల్లోకి ప్రవేశించింది.

**చెలరేగిపోయిన సింధు**


రెండుసార్లు పతక విజేత పీవీ సింధు ఎస్తోనియా క్రీడాకారిణి క్రిస్టినా కుబాను వరుస గేమ్లలో ఓడించి మహిళల సింగిల్స్ బ్యాడ్మింటన్ రౌండ్-16లో బెర్తు ఖాయం చేసుకుంది. ఈ మ్యాచ్లో 10వ సీడ్గా బరిలోకి దిగిన సింధు, 73వ ర్యాంక్లో ఉన్న ఇస్తోనియాకు చెందిన క్రిస్టినా కూబాపై పూర్తి ఆధిపత్యం ప్రదర్శించింది. గ్రూప్ చివరి మ్యాచ్లో సింధు 21-5, 21-10తో కూబాను సునాయసంగా ఓడించింది. ఈ మ్యాచ్లో గెలిచేందుకు సింధుకు కేవలం 34 నిమిషాల సమయం మాత్రమే పట్టింది. గ్రూప్ స్టేజ్లో అజేయంగా నిలిచి 2 మ్యాచ్ల నుంచి 4 పాయింట్లతో సింధు గ్రూప్ ఎమ్లో టాప్గా నిలిచి ప్రీ క్వార్టర్లో అడుగుపెట్టింది. సింధు తన తొలి మ్యాచ్లో అబ్దుల్ రజాక్ ఫాతిమాపై ఘన విజయం సాధించగా... తాజాగా క్రిస్టినా పైనా ఘన విజయం సాధించింది. క్రిస్టినాతో జరిగిన మ్యాచ్ను సింధు బలంగా ప్రారంభించింది. వరుసగా మొదటి మూడు పాయింట్లను గెలుచుకుంది. ఆ తర్వాత కూడా మ్యాచ్పై పూర్తి ఆధిపత్యాన్ని ప్రదర్శించిన సింధు... క్రిస్టినాకు ఏ మాత్రం అవకాశం ఇవ్వలేదు. సింధు స్మాష్లు, క్రాస్ కోర్టు షాట్లు, డ్రాప్లతో క్రిస్టినాకు చెమటలు పట్టించింది. అసలు ఏం జరుగుతుందో అర్థం చేసుకునే లోపే సింధు తొలి మ్యాచ్ను గెలిచేసింది. క్రాస్-కోర్ట్ డ్రైవ్తో 13 పాయింట్ల ఆధిక్యంతో సింధు తొలి సెట్ను సునాయసంగా గెలిచేలా కనిపించింది. ఆ తర్వాత సింధు ఆధిపత్యాన్ని కొనసాగిస్తూ 18-3 స్కోరుకు వెళ్లింది. క్రిస్టినా మరో రెండు పాయింట్లు సాధించే సరికి సింధు తొలి సెట్ను 21-5తో సొంతం చేసుకుంది.

**రెండో సెట్లోనూ**

రెండో సెట్లోనూ సింధు దూకుడు ముందు క్రిస్టినా నిలవలేకపోయింది. రెండో మ్యాచ్ను త్వరగా ముగించి నాకౌట్ మ్యాచ్లకు శక్తిని ఆదా చేయాలని భావించిన సింధు మ్యాచ్ను వేగంగా పూర్తి చేయాలని భావించింది. అయితే ఆరంభంలో స్కోరును 2-2తో సమం కావడంతో క్రిస్టినా పోరాడుతుందని అనిపించింది. కానీ సింధు శక్తివంతమైన స్మాష్లకు క్రిస్టినా వద్ద సమాధానమే లేకుండా పోయింది. క్రిస్టినా తప్పులు కూడా సింధుకు కలిసివచ్చాయి. వేగవంతమైన స్మాష్లు, ఖచ్చితమైన డ్రాప్ షాట్లతో సింధు 15-6 ఆధిక్యంలో దూసుకెళ్లింది. ఆ తర్వాత కూడా దాన్ని కొనసాగిస్తూ 21-10తో రెండో సెట్ను సొంతం చేసుకుంది. ఆమె మ్యాచ్ను వరుస సెట్లలో 21-5, 21-10తో గెలుచుకుంది. ప్రిక్వార్టర్ ఫైనల్లో సింధు చైనా క్రీడాకారిణి హీ బింగ్జియావోతో సింధు తలపడనుంది. ఇందులో విజయం సాధిస్తే సింధుకు పతక ఆశలు మరింత పెరుగుతాయి.

# ఎకానమీ క్లాస్‌లో రాహుల్ ద్రవిడ్ నిద్ర

## 16 గంటల సుదీర్ఘ ప్రయాణం



ముంబయి: భారత్కు పొట్టి కప్పు అందించిన రాహుల్ ద్రవిడ్ తన పదవీ బాధ్యతలు ముగియడంతో జట్టుకు వీడ్కోలు పలికాడు. అయితే, టీ20 ప్రపంచ కప్ అనంతరం భారత్ స్వదేశానికి చేరుకొనేందుకు చాలా సమయం పట్టిన సంగతి తెలిసిందే. అత్యంత సాధారణంగా ఉండేందుకు ఇష్టపడే భారత మాజీ ప్రధాన కోచ్ రాహుల్ ద్రవిడ్ గురించి మరో ఆసక్తికర విషయం బయటకొచ్చింది.

విండీస్-అమెరికా వేదికగా జరిగిన టీ20 ప్రపంచ కప్పు టీమ్ఇండియా సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. అయితే, ఫైనల్ ముగిసిన తర్వాత భారత ఆటగాళ్లు అక్కడే ఉండాల్సి వచ్చింది. భారీ వర్షాల కారణంగా విమానాలను రద్దు చేయాల్సి వచ్చింది. వాతావరణం కాస్త స్థిమితపడటంతో ఎట్టకేలకు భారత బృందం దిల్లీకి వచ్చేసింది. అక్కడ ఘన స్వాగతం లభించిన సంగతి మనకు తెలిసిందే. అయితే, 16 గంటలపాటు సుదీర్ఘంగా విమాన ప్రయాణం సాగింది. అందులో ప్లేయర్లే కాకుండా కొందరు జర్నలిస్టు కూడా ఉన్నారు. ఎవరూ కూడా ఆరు గంటలకు మించి నిద్ర పోలేదు. రాహుల్ ద్రవిడ్ ఇంకాస్త నిద్ర అవసరమని భావించి ఎకానమీ క్లాస్లోకి వచ్చినట్లు ప్రయాణికుల్లో ఒకరైన స్పోర్ట్స్ ఛానల్ ప్రొడ్యూసర్ వెల్లడించారు. బార్బడోస్ నుంచి దిల్లీకి వచ్చిన విమానంలో ఎవరూ కూడా ఆరు గంటలకు మించి నిద్ర పోలేదు. అదే ఎక్కువ అనుకుంటా. ప్రతి ఒక్కరూ సంతోషంగా అరుస్తూనే ఉన్నారు. ప్లేయర్లలో కొందరు జర్నలిస్టకు ఇంటర్వ్యూలు కూడా ఇచ్చారు. స్టార్ స్పోర్ట్స్ ఇంజినీర్లు కూడా అందులోనే ఉన్నారు. వారితో రోహిత్ సంభాషించాడు. ఇదంతా ఒకపక్క జరుగుతుంటే.. రాహుల్ ద్రవిడ్ మాత్రం ఎకానమీ సెక్షన్కు వచ్చేశాడు. ఎక్కడైనా నాలుగు సీట్లు ఖాళీగా ఉంటే విశ్రమిద్దామని భావించాడు. బిజినెస్ క్లాస్ నుంచి ఎకానమీలోకి వచ్చేసి కాసేపు నిద్రపోయాడు అని సదరు ప్రొడ్యూసర్ తెలిపారు.

రోహిత్ ఎవరిపైనో అరిచాడు.. కానీ

రోహిత్ శర్మ ఎవరిపైనో అరుస్తున్నట్లు నాకు అనిపించింది. అప్పటికి నేను మగత నిద్రలో ఉన్నా. ఏంటా అని చూశా. నిల్చొని ఉన్న రోహిత్ తిడుతూ కనిపించాడు. కానీ, ఇదంతా సరదాగా అని తెలిసింది. హార్దిక్, రిషభ్ పంత్ వచ్చారు. వారిద్దరూ కాసేపు మీడియాతో మాట్లాడారు. విమానం అంతా సందడిగా మారిపోయింది అని వెల్లడించారు.

# పతకానికి అడుగు దూరంలో లవ్లీనా

## క్వార్టర్స్‌కు చేరుకున్న భారత మహిళా బాక్సర్



పారిస్: భారత మహిళా బాక్సర్ లవ్లీనా బోర్గోహెయిన్ పారిస్ ఒలింపిక్స్లో పతకానికి అడుగు దూరంలో నిలిచింది. 75 కేజీల విభాగం రౌండ్ 16 మ్యాచ్లో తిరుగులేని విజయం సాధించి క్వార్టర్స్కు చేరుకుంది. 5-0 తేడాతో సునీవా (నార్వే)పై అలవోకగా విజయం సాధించింది. ఆమె ఆగస్టు 4న మధ్యాహ్నం 3:02 గంటలకు క్వార్టర్స్లో లి కియాన్ (చైనా)తో తలపడనుంది. ఈ మ్యాచ్లో లవ్లీనా నెగ్గితే భారత్కు మరో పతకం ఖాయమవుతుంది. టోక్యో ఒలింపిక్స్లో లవ్లీనా 69 కేజీల విభాగంలో కాంస్య పతకం సాధించింది. అయితే, క్వార్టర్స్లో లి కియాన్ నుంచి లవ్లీనాకు కఠిన సవాలు ఎదురవనుంది. లి కియాన్ టోక్యో ఒలింపిక్స్లో రజతం, 2016 రియో ఒలింపిక్స్లో కాంస్యం పతకం సాధించింది.

ప్రీక్వార్టర్స్కు దీపిక

ఆర్చరీ మహిళల వ్యక్తిగత విభాగంలో దీపిక కుమారి రౌండ్ 16కు దూసుకెళ్లింది. రౌండ్ 64 మ్యాచ్లో 6-5 తేడాతో రీనా (ఎస్తోనియా)పై నెగ్గిన దీపిక.. రౌండ్ 32 మ్యాచ్లో 6-2తో తేడాతో క్వింటీ రోఫెన్ (నెదర్లాండ్స్)పై గెలుపొందింది. మరోవైపు, మహిళల ట్రాప్ క్వాలిఫికేషన్లో భారత షూటర్లు నిరాశపర్చారు.

రాజేశ్వరికుమారి 22వ స్థానంలో, శ్రేయసింగ్ 23వ స్థానంతో సరిపెట్టుకున్నారు.

ఈక్వెస్ట్రియన్లో అనూష్ అగర్వాలా కూడా ఆకట్టుకోలేకపోయాడు. వ్యక్తిగత డ్రెసెజ్ గ్రాండ్ ప్రీ విభాగంలో తొమ్మిదో స్థానంలో నిలిచి రేసు నుంచి ఎలిమినేట్ అయ్యాడు

# బ్యాటే కాదు బాల్‌తో ఇరగదీశాడు

## బెస్ట్ ఫీల్డర్ ఆఫ్ ది సిరీస్ రింకూ



ఢిల్లీ: టీ20 ప్రపంచ కప్ తర్వాత భారత్ వరుసగా రెండో సిరీస్ను కైవసం చేసుకుంది. శ్రీలంకను వారి నేలపైనే మూడు టీ20 సిరీస్లో క్లీన్స్వీప్ చేసేసింది. ప్రతి మ్యాచ్, ప్రతి సిరీస్ అనంతరం బెస్ట్ ఫీల్డర్ అవార్డును బీసీసీఐ ప్రకటిస్తోంది. ఇప్పుడు శ్రీలంకతో పొట్టి సిరీస్లో ముగ్గురు ఈ మెడల్ కోసం పోటీపడ్డారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ కొత్తగా బాధ్యతలు స్వీకరించిన తర్వాత మొదటి సిరీస్ కావడం మరింత ప్రత్యేకతను సంతరించుకుంది.

బెస్ట్ ఫీల్డర్ రేసులో రవి బిష్ణోయ్, రియాన్ పరాగ్, రింకు సింగ్ నిలిచారు. క్లిష్టమైన క్యాచ్లను అందుకొనేందుకు ప్రయత్నించిన రింకు సింగ్కు బెస్ట్ ఫీల్డర్ అవార్డు దక్కినట్లు ఫీల్డింగ్ కోచ్ దిలీప్ వెల్లడించాడు. సహాయ కోచ్ రైన్ టెన్డస్కటే చేతుల మీదుగా రింకు సింగ్ మెడల్ను అందుకొన్నాడు. ఫీల్డింగ్లోనే కాకుండా రింకు బౌలింగ్లోనూ 19వ ఓవర్ వేసి రెండు వికెట్లు పడగొట్టాడు.

గౌతమ్ గంభీర్ డ్రెస్సింగ్ రూమ్ స్పీచ్

కంగ్రాట్స్. అద్భుతమైన సిరీస్ విజయం ఇది. కెప్టెన్ సూర్య జట్టును బాగా నడిపించాడు. కేవలం నాయకుడిగానే కాకుండా బ్యాటింగ్, బౌలింగ్లో రాణించాడు. ప్రతి మ్యాచ్ ముందు నేను మీ అందరినీ అడిగేది ఒకటే. ఎప్పుడూ ఓటమిని అంగీకరించవద్దు. చివరి వరకూ పోరాడాలి. మూడో టీ20 మ్యాచ్లా వచ్చిన ప్రతి కష్టాన్ని అధిగమించాలి. ఇలాగే ముందుకు సాగండి. నైపుణ్యాలను పెంచుకుంటూ ముందుకెళ్లాలి. మొదట పరిస్థితులను అర్థం చేసుకుని అలవాటుపడాలి. ఈ మ్యాచ్ నుంచి చాలా అంశాలను నేర్చుకోవచ్చు. ఈ సిరీస్ విజయం అత్యంత ముఖ్యం. ఇందులో కొందరు 50 ఓవర్ల క్రికెట్ ఆడరు. చాలా సుదీర్ఘమైన బ్రేక్ దొరుకుతుంది. బంగ్లాతో సిరీస్కు సిద్ధంగా ఉండాలి. ఈ విరామం తీసుకోవడానికి మీరంతా అర్హులే. ఫిట్నెస్పై దృష్టి పెడతారని ఆశిస్తున్నా. ఇందులో లేరని ఏమాత్రం బాధపడక్కర్లేదు అని గంభీర్ తెలిపాడు.



# సంజూకి ఏమైంది..?

## అంతర్జాతీయ భవిష్యత్తు కష్టమేనా?

ఢిల్లీ: టాలెంట్ విషయంలో స్టార్ క్రికెటర్లకు తీసిపోని ఆటగాడు. అదేంటో అంతర్జాతీయ మ్యాచ్ బరిలోకి దిగితే మాత్రం బ్యాట్ తడబడుతోంది. ఘోరంగా విఫలమై విమర్శలు ఎదుర్కోవాల్సి వస్తోంది. అతడికి అవకాశం ఇవ్వకపోతే.. ఎందుకు తీసుకోలేదని సగటు అభిమాని నుంచి ఎదురయ్యే ప్రశ్న. అతడి కోసం ఏకంగా ఓ ఎంపీనే గళం ఎత్తారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. కానీ, అతడు మాత్రం వచ్చిన అవకాశాలను సద్వినియోగం చేసుకోలేక విఫలం కావడం వారిని మరింత బాధకు గురి చేసే అంశమే. తాజాగా శ్రీలంకతో జరిగిన టీ20 సిరీస్లోనూ పేలవ ప్రదర్శనతో విమర్శలు ఎదుర్కొంటున్న ఆటగాడు సంజూ శాంసన్. అతడు వరుసగా రెండు మ్యాచుల్లోనూ సున్నాకే పరిమితం కావడం గమనార్హం.

శ్రీలంకతో తొలి టీ20 మ్యాచ్కు రిషభ్ పంత్కు అవకాశం ఇచ్చిన భారత మేనేజ్మెంట్పై సంజూ అభిమానుల నుంచి విమర్శలు వచ్చాయి. గత పొట్టి కప్లోనూ బెంచ్కే పరిమితం చేశారని వ్యాఖ్యలు చేశారు. దీంతో అతడికి మిగిలిన రెండు టీ20ల్లోనూ ఛాన్స్ ఇచ్చింది. రెండో మ్యాచ్లో ఓపెనర్గా వచ్చిన అతడు తొలి బంతికే శ్రీలంక బౌలర్ తీక్షణ బౌలింగ్లో బౌల్డా పెవిలియన్కు చేరాడు. తాజాగా నామమాత్రమైన మూడో టీ20లో వన్డౌన్గా బరిలోకి దిగాడు. ఇక్కడా అదే ఫలితం పునరావృఎతమైంది. ఈసారి నాలుగో బంతికి డకౌటయ్యాడు. మొదట బ్యాటింగ్ చేస్తున్నప్పుడు పెద్దగా ఒత్తిడి ఉండదు. కానీ, సంజూ మాత్రం ఘోరంగా విఫలమయ్యాడు. అనవసరమైన ఒత్తిడిని మీద వేసుకుంటున్నాడని క్రికెట్ విశ్లేషకుల అభిప్రాయం. వరుసగా రెండు మ్యాచుల్లోనూ డకౌట్ కావడంతో మళ్లీ అవకాశం ఇస్తారా? అనే అనుమానాలు ప్రారంభమయ్యాయి. బ్యాటింగ్లో సరిగ్గా ఆడకపోయినా.. వికెట్ కీపింగ్లోనైనా మెప్పించాడా? అంటే అదీ లేదు.

**ఇదేం కీపింగ్ సంజూ? :** ఇప్పుడున్న జట్టులో సీనియర్ వికెట్ కీపర్ సంజూ శాంసనే. కానీ, అతడి ప్రదర్శన మాత్రం కొత్తగా వచ్చిన వారికంటే దారుణంగా ఉంది. శ్రీలంక ఎదుట కేవలం 138 పరుగులు మాత్రమే లక్ష్యం. ఇలాంటి సమయంలో ప్రతి పరుగు, వికెట్ అత్యంత కీలకం. ఇక స్టంప్స్ వెనుక చురుగ్గా ఉండాల్సిన అతడు ఘోరమైన ప్రదర్శనతో నిరాశపరిచాడు. కుశాల్ మెండిస్ (43) ఇచ్చిన సులువైన క్యాచ్ను నేలపాలు చేసి శ్రీలంకకు ఊపిరి పోశాడు. సిరాజ్ కట్టుదిట్టంగా వేసిన ఆరో ఓవర్లో ఆ క్యాచ్ పట్టుంటే లంకపై ఒత్తిడి పెరిగేదే. ఇక రవి బిష్ణోయ్ తెలివిగా లెగ్సైడ్ సంధించిన బంతులకు పాథుమ్ నిశాంక దొరికిపోయేవాడు. అక్కడా రెండు క్యాచ్లను వదిలేశాడు. వీరిద్దరూ తొలి వికెట్కు 58 పరుగులు జోడించారు.

ఆ తర్వాత కుశాల్ పెరీరాతో కలిసి కుశాల్ మెండిస్ హాఫ్ సెంచరీ భాగస్వామ్యం (52) నిర్మించాడు. ఆరంభంలోనే వికెట్లు పడి ఉంటే మ్యాచ్పై భారత్ పట్టు బిగించేదే. అసలు సూపర్ ఓవర్ వరకు వచ్చేది కాదనేది అభిమానులు చెబుతున్న మాట. ఐపీఎల్లో కెప్టెన్సీ నిర్వహిస్తూనే వికెట్ కీపర్గా అత్యుత్తమ ప్రదర్శన చేసిన సంజూ నుంచి ఇలాంటిది ఆటతీరును అస్సలు ఊహించలేం. జట్టులో స్థానం కోసం సహచరుల నుంచి తీవ్ర పోటీ నేపథ్యంలో ప్రతి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిన బాధ్యత అతడిపై ఉందనేది కాదనలేని సత్యం.

**అంతర్జాతీయ టీ20లకు కష్టమేనా? :** శ్రీలంక పర్యటనకు భారత జట్లను ప్రకటించినప్పుడు సంజూ శాంసన్కు వన్డేల్లో అవకాశం దక్కలేదు. టీ20ల్లో మాత్రమే ఎంపికైన సంగతి తెలిసిందే. వన్డేల్లో సీనియర్ల రాకతో ఖాళీ లేకపోవడంతోపాటు.. ఐపీఎల్లో సంజూ ప్రదర్శన అత్యుత్తమంగా ఉందనేది బీసీసీఐ సెలక్టర్ల అభిప్రాయమని అప్పట్లో వ్యాఖ్యలు వినిపించాయి. సంజూ తానాడిన చివరి వన్డే మ్యాచ్లో సెంచరీ చేసినా.. ఛాన్స్ ఇవ్వకపోవడం సరైంది కాదని సోషల్ మీడియా వేదికగా కామెంట్లు వచ్చాయి. నాడు టీ20 సిరీస్లోనూ విఫలం కావడంతో సంజూ అంతర్జాతీయ మ్యాచులకు సరిపోడా? అనే సందేహాలు తలెత్తుతున్నాయి. గత 10 టీ20ల్లో అతడు కేవలం ఒక్క హాఫ్ సెంచరీ మాత్రమే చేశాడు. అదీనూ జింబాబ్వేపై కావడం గమనార్హం. మూడు మ్యాచుల్లో సున్నాకే వెనుదిరిగాడు. ఈ గణాంకాలను చూశాక భవిష్యత్తులో అతడికి అవకాశం దక్కడం కష్టమేనని తెలుస్తోంది. మరి గౌతమ్ గంభీర్, జట్టు మేనేజ్మెంట్ ఎలాంటి ఆలోచన చేస్తుందో చూడాలి మరి!

# అదరగొట్టిన లక్ష్యసేన్..

## ప్రిక్వార్టర్స్‌లోకి ప్రవేశం

పారిస్ ఒలింపిక్స్ పురుషుల సింగిల్స్లో లక్ష్యసేన్ ప్రిక్వార్టర్స్లోకి (రౌండ్ 16) ప్రవేశించాడు. చివరి లీగ్ మ్యాచ్లో 21-18, 21-12 తేడాతో జొనాథన్ క్రిస్టీ (ఇండోనేసియా)పై గెలిచాడు. తొలి గేమ్లో ప్రత్యర్థి నుంచి గట్టి పోటీ ఎదుర్కొన్న లక్ష్యసేన్ చెమటోడ్చి నెగ్గాడు.

రెండో సెట్లో మాత్రం అలవోకగా విజయం సాధించాడు. మొత్తం 16 గ్రూపుల నుంచి ఒక్కో ఆటగాడు నాకౌట్ చేరుకుంటారు. పీవీ సింధు ఇలాగే ఆడితే ఒలింపిక్స్లో ఆమె నుంచి మరో పతకం ఆశించవచ్చు. గత రెండు ఒలింపిక్స్లో నూ బ్యాడ్మింటన్ విభాగంలో భారత కీర్తిని చాటిచెప్పిందీ స్టార్ షట్లర్. 2016లో రియో ఒలింపిక్స్లో రజత పతకాన్ని గెలుచుకున్న సింధు టోక్యో ఒలింపిక్స్లో కాంస్య పతకాన్ని గెలుచుకుంది. కాబట్టి ఈసారి కూడా పీవీ సింధు నుంచి బంగారు పతకం ఆశిస్తున్నారు క్రీడాభిమానులు. కాగా రౌండ్




16లో సింధు విజయం సాధిస్తే నేరుగా క్వార్టర్ ఫైనల్స్కు చేరుతుంది. మరో రెండు మ్యాచ్లు గెలిస్తే తప్పకుండా పతకం గెలిచే అవకాశాలున్నాయి. వరుసగా మూడు మ్యాచ్లు గెలిస్తే నేరుగా ఫైనల్స్కు చేరుకుంటుంది.

